సూర్య www.suryaa.com
19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ https://www.suryaepaper.com

మంగళవారం | 3 ఫిబ్రవరి 2026 | విజయవాడ

సంపుటి 19 | సంచిక 104
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుల పక్షం విదియ రా.2.15, మక రా.11.56, వర్జ్యం ఉ.12.02 నుంచి 1.38 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి రా.10.57 నుంచి 11.48 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్లు



- సెన్సెక్స్ 944, నిఫ్టీ 263 పాయింట్ల లాభం
- చివరి గంటలో హెవీవెయిట్ షేర్లలో బలమైన కొనుగోళ్లు
- ఐటీ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగింపు
- భారీగా పతనమైన వెండి ఫ్యూచర్స్ ధర

5 లో

## రాహుల్ గాంధీ మైక్ కట్

- డోక్లామ్ అంశంపై ఆర్మీ మాజీ చీఫ్ బుక్ ప్రస్తావన
- భారత్, చైనా ఘర్షణ గురించి ప్రస్తావించిన రాహుల్ గాంధీ
- ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవాణే రాసిన పుస్తకంపై వివాదం
- మ్యాగజైన్‌లో అంశాలను ప్రస్తావించడంపై అభ్యంతరం



6 లో

## 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది మనమే




- టీవీకే వార్షికోత్సవం వేళ దళపతి విజయ్ ధీమా
- ద్రావిడ రాజకీయాల్లో హీట్ పెంచిన విజయ్ వ్యాఖ్యలు
- ఎంజీఆర్ వారసత్వాన్ని విజయ్ అందిపుచ్చుకుంటారంటున్న పార్టీ వర్గాలు

6 లో

## వైసీపీ వ్యూహాలకు
# కూటమి చెక్

- ట్రాప్ హెచ్చరికలతో రాజకీయంగా అప్రమత్తమైన బాబు సర్కార్
- కార్యకర్తలకు, నాయకులకు సూచనలు చేసిన సిఎం చంద్రబాబు

రాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్న వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాజకీ యంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'రాష్ట్రంలో కుట్ర జరుగుతోంది.. ట్రాప్‌లో పడొద్దు' అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలకు చేసిన హెచ్చరికలు కేవలం పార్టీ పరమైన సూచనలు మాత్రమే కాకుండా, రాబోయే రాజకీ య పరిణామాలపై ముందస్తు సంకేతాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



2 లో

## పదేళ్ల పెట్టుబడుల ఫలితమే
# ఆపరేషన్ సిందూర్



6 లో

- దేశ రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు
- బడ్జెట్ 2026 యూత్ డైలాగ్ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్


దేశ భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీకి తావివ్వదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అయితే విరుద్ధమైన డిమాండ్లను సమతుల్యం చేయడమే ఏ ఆర్థిక మంత్రికైనా ఎదురయ్యే అతిపెద్ద సవాలు అని పేర్కొన్నారు. ఆదివారం జరిగి బడ్జెట్ 2026 యూత్ డైలాగ్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ అవసరాల కోసం డబ్బు అవసరం అయినప్పటికీ, పన్నులు పెంచడమే ఎప్పుడూ సరైన మార్గం కాదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అందరి చిట్టా
# నా దగ్గర ఉంది

- తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టలేకపోవడంపై ఆగ్రహం
- జనసేన సర్వసభ్య సమావేశం
- రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంఘటనపై తీవ్ర స్థాయిలో చర్చ
- కమిటీ ముందు హాజరుకావాలని ఆదేశాలు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



2 లో

జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సోమవారం రోజున మంగళగిరిలో జనసేన పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడిన పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టలేకపోతున్నారంటూ మండిపడినట్లు సమాచారం. అలాగే అరవ శ్రీధర్ విషయంలోనూ పవన్ కళ్యాణ్ సీరియస్ అయినట్లు తెలిసింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నేతలపై సీరియస్ అయినట్లు తెలిసింది.


## రాష్ట్రాభివృద్ధికి వైసీపీ
# వైరస్‌లా మారింది
### మంత్రి అనగాని సత్యప్రసాద్



2 లో

రాష్ట్రంలో అల్లర్లు, అశాంతి సృష్టించేలా జగన్ సైకో ముఠా కుట్రలు చేస్తోందని... రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధికి వైసీపీ, జగన్ వైరస్‌లా మారాయి. గత వైసీపీ పాలనలో గాడి తప్పిన పాలనను సీఎం చంద్రబాబు సరిచేస్తున్నారు. బూతులు తిట్టడం, అనైతిక వ్యాఖ్యలు చేయడం, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ రాజకీయ సిద్ధాంతం. అధికారంలో ఉన్న అధికారం లేకపోయినా ఇదే సిద్ధాంతాన్ని జగన్ అమలు చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి అన్నా, తెలుగు వాళ్ల అభివృద్ధి అన్న జగన్‌కు గిట్టదు. విద్వేషాలు, విధ్వంసాలతో రాజకీయం చేయడం వైసీపీ డీఎన్ఏ. మాట చాలా శక్తివంతమైనది. మంచి మాట ఐక్యతను, చెడు మాట అశాంతిని పెంచుతుందని వైసీపీ నాయకులు గ్రహించాలి. అమరావతి రైతులను దూషించడం, మండలి ఛైర్మన్‌పై దాడి చేయడం వైసీపీ రాజకీయ స్వభావానికి నిదర్శనం.


## అంతా ఇంతే!




తిట్టిన వాళ్లందరినీ రెడ్‌బుక్‌లో చేర్చుదాం సార్ !

## తెలుగు రాష్ట్రాలకు
# హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్స్

- 350 కి.మీ. వేగంతో దూసుకెళ్లనున్న రైళ్లు
- డీపీఆర్‌లు త్వరలో సిద్ధం చేస్తాం
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



2 లో

రైల్వే బడ్జెట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్ - బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, రాష్ట్రాల వారీగా అమలవుతున్న అభివృద్ధి పనులపై కీలక వివరాలు వెల్లడించారు. మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు ఈసారి రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారు.

## కాపుల గురించి మాట్లాడే
# అర్హత వైసీపీకి లేదు

- కాపుల భవిష్యత్తు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉంది
- చంద్రబాబు ఇచ్చిన కాపు రిజర్వేషన్లను అధికారంలోకి రాగానే జగన్ రద్దు చేసి కాపులకు తీరని అన్యాయం చేశారు
- నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



2 లో

కాపుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత వైఎస్‌ఆర్సీపీకి ఏమాత్రం లేదని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాపుల అభివృద్ధి, సామాజిక గౌరవం, రాజకీయ భవిష్యత్తు అన్నీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు.

## పీపుల్స్ బడ్జెట్‌కు
# ప్రభుత్వం కసరత్తు!

- 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఆర్థికశాఖలో చివరి దశ లెక్కలు...బడ్జెట్ డ్రాఫ్ట్‌కు మెరుగులు
- అన్నివర్గాలకు ఉపయోగపడేలా ఖర్చుల పునర్వ్యవస్థీకరణ
- కేంద్ర బడ్జెట్ ప్రభావంతో రాష్ట్రానికి ప్రత్యేక ప్రణాళికలు
- అభివృద్ధి,సంక్షేమానికి సమతూకం సాధించే ప్రయత్నం
- రాష్ట్ర ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో విస్తృత చర్చకు అవకాశం




2 లో


అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 11 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో, ఫిబ్రవరి 14న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ పూర్తి స్థాయి కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా ఈసారి అందరికీ, అన్నీ విధాలుగా ఉపయోగపడే బడ్జెట్ రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.




## వైసీపీ వ్యూహాలకు

# కూటమి చెక్

- ట్రాప్ హెచ్చరికలతో రాజకీయంగా అప్రమత్తమైన బాబు సర్కార్
- కార్యకర్తలకు, నాయకులకు సూచనలు చేసిన సిఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్న వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. 'రాష్ట్రంలో కుట్ర జరుగుతోంది.. ట్రాప్‌లో పడొద్దు' అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలకు చేసిన హెచ్చరికలు కేవలం పార్టీ పరమైన సూచనలు మాత్రమే కాకుండా, రాబోయే రాజకీయ పరిణామాలపై ముందస్తు సంకేతాలుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, పరస్పర ఆరోపణలు, సోషల్ మీడియా యుద్ధం నేపథ్యంలో అధికార పార్టీపై ఒత్తిడి పెంచే వ్యూహాన్ని వైఎస్సార్‌సీపీ అనుసరిస్తోందన్న అభిప్రాయం టీడీపీ వర్గాల్లో బలంగా ఉంది. అధికారంలో లేనప్పటికీ రాజకీయంగా స్పేస్ దక్కించుకోవడానికి, ప్రభుత్వంపై నైతిక దాడి చేయడానికి వైసీపీ ప్రయత్నిస్తోందన్న భావన చంద్రబాబు వ్యాఖ్యల్లో స్పష్టంగా కనిపిస్తోంది. అధికార మార్పు తర్వాత పెట్టుబడులు, అభివృద్ధి, పాలన సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి పెట్టిన సమయంలో హింస, అలజడి అంశాలను తెరపైకి తీసుకురావడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉందన్నదే టీడీపీ వాదన. గత పాలనలో ఎదురైన ఆరోపణలు, విచారణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఉద్రిక్తతలకు ప్రోత్సాహం ఇస్తున్నారని చంద్రబాబు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. ఇక్కడ కీలకంగా కనిపిస్తున్న అంశం టీడీపీ క్యాడర్ నియంత్రణ. గతంలో రాజకీయ ఘర్షణలు, ప్రతీకార ఆరోపణలు పార్టీకి ఇబ్బందులు తెచ్చిన అనుభవం ఉన్న నేపథ్యంలో, ఈసారి కార్యకర్తలు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా ముందే బ్రేక్ వేసే ప్రయత్నంగా చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్‌ను రాజకీయ విశ్లేష కులు చూస్తున్నారు. "ట్రాప్‌లో పడితే వారికీ మనకీ తేడా ఉండదు" అన్న వ్యాఖ్య, నైతిక ఆధిక్య తను కాపాడుకోవాలన్న స్పష్టమైన రాజకీయ సంకల్పంగా భావిస్తున్నారు. వైసీపీ హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై నడుస్తోందన్న వ్యాఖ్యలు కూడా రాజకీయ పోరాటాన్ని మరింత తీవ్రతరం చేసే అవకాశముంది. ఒకవైపు అభివృద్ధి, పెట్టుబడులు అనే అజెండాను ముందుకు తెస్తూనే, మరోవైపు ప్రత్యర్థి పార్టీని అలజడి రాజకీయాలకే పరిమితం చేయాలన్న వ్యూహం ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది.

# అందరి చిట్టా నా దగ్గర ఉంది

- తిరుపతి లడ్డూపై అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టలేకపోవడంపై ఆగ్రహం
- జనసేన సర్వసభ్య సమావేశం
- రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సంఘటనపై తీవ్ర స్థాయిలో చర్చ
- కమిటీ ముందు హాజరుకావాలని ఆదేశాలు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సోమవారం రోజున మంగళగిరిలో జనసేన పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడిన పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసుపై వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టలేకపోతున్నారంటూ మండిపడినట్లు సమాచారం. అలాగే అరవ శ్రీధర్ విషయంలోనూ పవన్ కళ్యాణ్ సీరియస్ అయినట్లు తెలిసింది. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ నేతలపై సీరియస్ అయినట్లు తెలిసింది. జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం మంగళగిరిలో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యవర్గంతోపాటు జనసేనకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు, సెల్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఇంత జరుగుతున్నా.. ఎవరూ ఎందుకు మాట్లాడటం లేదని పవన్ కళ్యాణ్ మండిపడినట్లు సమాచారం. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎందుకు తిప్పికొట్టలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలోనూ పవన్ కళ్యాణ్ సీరియస్ అయినట్లు తెలిసింది. అందరి చిట్టా తన వద్ద ఉందంటూ మండిపడినట్లు సమాచారం.

**తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం..**

మరోవైపు తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కేసుకు సంబంధించి సీబీఐ సిట్ నెల్లూరు కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జ్‌షీట్ ఆధారంగా చేసుకుని వైసీపీ, టీడీపీ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. ఇదే సమయంలో తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అప్పట్లో పవన్ కళ్యాణ్ ఆరోపించారని.. మెట్లు కూడా కడిగారంటూ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు ప్రస్తావిస్తున్నారు. సిట్ నివేదిక మీద ఏం సమాధానం చెప్తారంటూ సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని పోస్టులు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఆరోపణలకు దీటుగా జనసేన నేతలు కౌంటర్ ఇవ్వడం లేదని పవన్ కళ్యాణ్ మండిపడినట్లు తెలిసింది. మరోవైపు రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంపైనా పవన్ కళ్యాణ్ సీరియస్



అయినట్లు తెలిసింది. అందరి చిట్టా తన వద్ద ఉందంటూ వ్యాఖ్యానించినట్లు సమాచారం. జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌విగా చెప్తున్న వీడియోలు, చాటింగ్‌లు సోషల్ మీడియాలో వైరల్ కావటం, అలాగే అరవ శ్రీధర్ మీద.. ప్రభుత్వ ఉద్యోగిని అయిన ఓ మహిళ లైంగిక ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న జనసేన అధిష్ఠానం.. అరవ శ్రీధర్ మీద వచ్చిన ఆరోపణలపై కమిటీని కూడా ఏర్పాటు చేసింది. కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చేందుకు అరవ శ్రీధర్‌కు వారం రోజులు గడువు ఇచ్చింది.

## రాష్ట్రాభివృద్ధికి వైసీపీ వైరస్‌లా మారింది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అల్లర్లు, అశాంతి సృష్టించేలా జగన్ సైకో ముఠా కుట్రలు చేస్తోందని... రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాభివృద్ధికి వైసీపీ, జగన్ వైరస్‌లా మారాయి. గత వైసీపీ పాలనలో గాడి తప్పిన పాలనను సీఎం చంద్రబాబు సరిచేస్తున్నారు. బూతులు తిట్టడం, అనైతిక వ్యాఖ్యలు చేయడం, కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే జగన్ రాజకీయ సిద్ధాంతం. అధికారంలో ఉన్న అధికారం లేకపోయినా ఇదే సిద్ధాంతాన్ని జగన్ అమలు చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి అన్నా, తెలుగు వాళ్ల అభివృద్ధి అన్న జగన్‌కు గిట్టదు. విద్వేషాలు, విధ్వంసాలతో రాజకీయం చేయడం వైసీపీ డీఎన్ఏ. మాట చాలా శక్తివంతమైనది. మంచి మాట ఐక్యతను, చెడు మాట అశాంతిని పెంచుతుందని వైసీపీ నాయకులు గ్రహించాలి. అమరావతి రైతులను దూషించడం, మండలి ఛైర్మన్‌పై దాడి చేయడం వైసీపీ రాజకీయ స్వభావానికి నిదర్శనం. తోట చందయ్యను గొంతు కోసి చంపేశారు. అమర్ అనే 14 ఏళ్ల బాలుడి హత్య చేశారు. వాళ్ల ప్రకారం ముం ప్రతికార్య చర్యలు తీసుకోవడం లేదు. ఆ కుటుంబాలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తున్నాం. ఆ కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకున్నాం.

**పాలు లేకుండానే 60 లక్షల కేజీల కల్తీ నెయ్యి తీశారు:**

చుక్క పాలు వినియోగించకుండానే, ఆవులు లేకుండానే 60 లక్షల కేజీల కల్తీ నెయ్యిని వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో వినియోగించారు. ఇదే విషయాన్ని సెట్ తన నివేదికలో వెల్లడించింది. జంతువుల కొవ్వు కలిసింది అనేది స్పష్టంగా చెప్పారు. రిపోర్టులను తారుమారు చేసి వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోంది. కల్తీ నెయ్యి వినియోగించి దొరికిపోయిన దొంగ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఫ్లెక్సీలు పెట్టి అల్లర్లు సృష్టించేలా వ్యవహరిస్తున్నారు. గత ఐదేళ్లు బూతు రాజకీయాలు చేసిన వైసీపీ శ్రేణులు, నేటికీ అదే ధోరణి కొనసాగిస్తున్నారు. చట్ట ప్రకారమే వైసీపీ సైకో ముఠాకు తగిన బుద్ధి చెబుతాం. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా వైసీపీ నాయకుల్లో ఇంకా మార్పు రాలేదు. జగన్‌ను చూసి భూమన, అంబటి, జోగి లాంటి నేతలు యథా రాజా థతా ప్రజా అన్నట్టు వ్యవహరిస్తున్నారు. తప్పు చేసి కులం కార్డు వాడటం సిగ్గుచేటు.

**రాష్ట్రాభివృద్ధికి ఊతమిచ్చేలా కేంద్ర బడ్జెట్:**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి అనుకూల వాతావరణం ఏర్పడింది. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధులు ఇవ్వడం, డేటా సెంటర్లు, స్పీడ్ ట్రైన్‌లకు నిధులు కేటాయించారు. పెట్టుబడులను ఆకర్షించేలా కేంద్రం బడ్జెట్ ఉంది. చంద్రబాబు, పవన్, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోంది. సీఎం చంద్రబాబు రోజుకు 20 గంటలు రాష్ట్రం కోసం పనిచేస్తున్నారు. ఇలాంటి మంచి వాతావరణంలో బడ్జెట్ పై చర్చించకుండా కులాలు, మతాలు రెచ్చగొట్టే విధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు, లోకేష్ లు యజ్ఞం చేస్తుంటే... జగన్, సైకో ముఠా రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు.

**విధ్వంసం కాదు -- అభివృద్ధే టీడీపీ ఎజెండా.**

తప్పు చేస్తే పార్టీతో సంబంధం లేకుండా ఎంతవారినైనా చట్టం ప్రకారమే శిక్షిస్తాం. టీడీపీ శ్రేణులకు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదు. దాడులు చేయడం మన పార్టీ సంస్కృతి కాదని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పారు. గత 45 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ఉన్నా అభివృద్ధి సంక్షేమం కోసమే పనిచేశాం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాం. వైసీపీ బూతు రాజకీయాలపై ప్రతి వేదికపై నిలదీద్దాం. ప్రజలకు వైసీపీ కుట్రలను తెలియజేద్దాం. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని హింసను రేక్కెత్తించడం మన సంస్కృతి కాదు.

దేశంలోనే గొప్ప నాయకుడు చంద్రబాబు నాయుడు. ఆయనపై గతంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టినా కోర్టులు అవన్నీ కొట్టివేశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నిలిపేలా సీఎం చంద్రబాబు విజన్ తో పనిచేస్తున్నారు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోటీ పడుతూ పెట్టుబడులు సాధించారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి తీసుకొచ్చారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అవన్నీ తప్పుడు కేసులే అని కోర్టులు తీర్పులిచ్చాయి. దీనిని జగన్ రెడ్డి సహించలేక అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు.

# పీపుల్స్ బడ్జెట్‌కు ప్రభుత్వం కసరత్తు !

- 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఆర్థికశాఖలో చివరి దశ లెక్కలు...బడ్జెట్ డ్రాఫ్ట్‌కు మెరుగులు
- అన్నివర్గాలకు ఉపయోగపడేలా ఖర్చుల పునర్వ్యవస్థీకరణ
- కేంద్ర బడ్జెట్ ప్రభావంతో రాష్ట్రానికి ప్రత్యేక ప్రణాళికలు
- అభివృద్ధి,సంక్షేమానికి సమతూకం సాధించే ప్రయత్నం
- రాష్ట్ర ఆర్థిక స్థితిపై అసెంబ్లీలో విస్తృత చర్చకు అవకాశం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 11 నుంచి ప్రారంభం కానున్న ఈ సమావేశాల్లో, ఫిబ్రవరి 14న రాష్ట్ర బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ పూర్తి స్థాయి కసరత్తు చేస్తోంది. ముఖ్యంగా ఈసారి అందరికీ, అన్నీ విధాలుగా ఉపయోగపడే బడ్జెట్ రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ ప్రకటించబడిన నేపథ్యంలో, రాష్ట్రానికి అనుకూలంగా పథకాలు, ఖర్చుల కేటాయింపులపై ఆర్థిక శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. బడ్జెట్ రూపకల్పనలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ, పద్దుల లెక్కల్లో నిమగ్నమయ్యారు. ఆదాయ-వ్యయ సమతూకం, అప్పుల నియంత్రణ, అభివృద్ధి వ్యయాలకు ప్రాధాన్యం వంటి అంశాలపై లోతైన చర్చ జరుగుతోంది. ఈసారి బడ్జెట్‌ను కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, ప్రజల అవసరాలను ప్రతిబింబించేలా రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన పలు పథకాలు, నిధుల కేటాయింపులు రాష్ట్రానికి ఎలా ఉపయోగపడతాయన్న దానిపై ప్రత్యేక అధ్యయనం జరుగుతోంది. కేంద్ర,రాష్ట్ర సమన్వయంతో మౌలిక వసతులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి సారించే అవకాశం కనిపిస్తోంది. అలాగే వ్యవసాయం, విద్య, వైద్యం, సంక్షేమ పథకాలకు అవసరమైన నిధుల కేటాయింపుపై ఆర్థిక శాఖ స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోంది. అభివృద్ధి కార్యక్రమాలు ఒక వైపు, సంక్షేమ పథకాలు మరోవైపు సమతూకంగా కొనసాగాలన్నది ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ వనరుల పెంపు, ఖర్చుల నియంత్రణపై కూడా ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశముంది. ముఖ్యంగా ప్రజలపై అదనపు భారం పడకుండా ఆదాయ వృద్ధికి మార్గాలు అన్వేషిస్తోంది. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ విధానాలపై ప్రతిపక్షాల నుంచి గట్టి విమర్శలు ఎదురయ్యే అవకాశమున్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం ప్రజల ప్రయోజనాలే కేంద్రబిందువుగా బడ్జెట్ రూపొందిస్తున్నట్లు చెబుతోంది. ఈ సమావేశాలు రాష్ట్ర భవిష్యత్ ఆర్థిక దిశను నిర్దేశించే కీలక వేదికగా మారనున్నాయి. ఫిబ్రవరి 14న ప్రవేశపెట్టే ఈ బడ్జెట్‌తో రాష్ట్రానికి కొత్త దిశ, ప్రజలకు కొత్త ఆశలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్రానికి లభించే వనరులను సమర్థంగా వినియోగించుకోవడంతో పాటు, వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల రంగాల్లో ప్రజల అంచనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ బడ్జెట్ ద్వారా పాలనపై విశ్వాసం పెంచుకోవడం, రాజకీయంగా ప్రభుత్వ బలాన్ని మరింత పటిష్టం చేయడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది.

**ఆర్థిక లెక్కల వెనుక రాజకీయ లెక్కలు**

రాష్ట్ర బడ్జెట్ రూపకల్పన వెనుక కేవలం ఆర్థిక లెక్కలే కాకుండా రాజకీయ లెక్కలు కూడా కీలకంగా మారాయి. ఫిబ్రవరి 14న అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రజల ఆశలు, వివిధ వర్గాల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుంటూ పాలనకు రాజకీయ బలం చేకూర్చేలా బడ్జెట్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. ఆర్థికశాఖలో ఆదాయ-వ్యయ అంచనాలపై చివరి దశ కసరత్తు కొనసాగుతోంది. శాఖల వారీ నిధుల కేటాయింపులు, ప్రాధాన్య రంగాల ఎంపికలో రాజకీయ సమీకరణలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల మధ్య సమతూకం సాధిస్తూ ప్రజల్లో అనుకూలత పెంచుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. కేంద్ర బడ్జెట్ ప్రకటనల ప్రభావాన్ని కూడా రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయం, ఉపాధి, విద్య, వైద్యం వంటి కీలక రంగాల్లో కేటాయింపుల ద్వారా ప్రజలకు స్పష్టమైన




సందేశం ఇవ్వాలన్న ప్రయత్నం జరుగుతోంది. ఈ బడ్జెట్ ద్వారా ఆర్థిక స్థిరత్వంతో పాటు రాజకీయంగా ప్రభుత్వ స్థానం మరింత పటిష్టం చేయాలన్న దిశగా అడుగులు పడుతున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. రాష్ట్ర బడ్జెట్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఫిబ్రవరి 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 14న కీలకమైన బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక గమనాన్ని నిర్దేశించే లెక్కలపై ఆర్థికశాఖ పూర్తి స్థాయి కసరత్తు చేస్తోంది. ఆదాయ-వ్యయ అంచనాలు, శాఖల వారీ నిధుల కేటాయింపులపై చివరి దశ పరిశీలన కొనసాగుతోంది. ఆర్థికశాఖ మంత్రి నేతృత్వంలో అధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తూ బడ్జెట్ డ్రాఫ్ట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. అభివృద్ధి వ్యయాలు, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన నిధుల సమతూకంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో రాష్ట్రానికి లభించే వనరులు, కొత్త అవకాశాలను పరిగణనలోకి తీసుకొని ఖర్చుల ప్రణాళిక రూపొందిస్తున్నారు.

# తెలుగు రాష్ట్రాలకు హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్స్

- 350 కి.మీ. వేగంతో దూసుకెళ్లనున్న రైళ్లు
- డీపీఆర్‌లు త్వరలో సిద్ధం చేస్తాం
- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధి: రైల్వే బడ్జెట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్--బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, రాష్ట్రాల వారీగా అమలవుతున్న అభివృద్ధి పనులపై కీలక వివరాలు వెల్లడించారు. మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు ఈసారి రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారు. ఇది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌తో పోలిస్తే దాదాపు 9 రెట్లు ఎక్కువ అని ఆయన స్పష్టం చేశారు. తమిళనాడుతో పాటు దక్షిణ భారతాన్ని కలుపుతూ చెన్నై -- హైదరాబాద్, చెన్నై -- బెంగళూరు, హైదరాబాద్ -- బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ "డైమండ్ కారిడార్" ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఈ బడ్జెట్‌లో రూ. 10,134 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. ఏపీలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని అన్నారు. చెన్నై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ ఏపీకి కూడా ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్రం ఇప్పటికే 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని గుర్తుచేశారు. అలాగే కలకత్తా -- చెన్నై మధ్య నాలుగు రైల్వే లైన్లు ఏర్పాటు పూర్తయ్యాయని వెల్లడించారు. తెలంగాణకు ఈసారి రూ. 5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, రాష్ట్రంలో మొత్తం రూ. 48 వేల కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, పుణె, చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయని చెప్పారు. అలాగే ముంబై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ తమకు అనేక విలువైన అనుభవాలను అందించిందని అన్నారు.

కర్ణాటకకు రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, అక్కడ మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో బెంగళూరు నుంచి రెండు బుల్లెట్ ట్రైన్లు ప్రారంభమవుతాయని



తెలిపారు. అలాగే అమరావతి కూడా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో ఒక కీలక భాగంగా ఉండనుందని స్పష్టం చేశారు. ఇంకా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేస్తూ.. రెండో దశలో దేశవ్యాప్తంగా 7 కొత్త బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ల గరిష్ట వేగం 350 కి.మీ. ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు) త్వరలో సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు


# స్కిల్ కేసులో చంద్రబాబు ప్రమేయం లేదు

- నేరాదాయ ఏ ప్రక్రియలోనూ బాబు పాత్ర లేదు
- మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చేపట్టిన దర్యాప్తులో ఈడీ వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ 2014-19 మధ్య చేపట్టిన సీమెన్స్ ప్రాజెక్టు నిధులు దుర్వినియోగమయ్యాయనే కేసులో చంద్రబాబు ప్రమేయం లేదని ఈడీ తేల్చి చెప్పింది. ఈ కేసులో నేరాదాయానికి సంబంధించిన ఏ ప్రక్రియలోనూ, కార్యకలాపాల్లోనూ ఆయన పాత్ర లేదని కుండబద్దలు కొట్టింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద చేపట్టిన దర్యాప్తులో చంద్రబాబు పాత్ర ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని నిర్ధరించింది. అందుకే ఈ కేసులో నిందితుడిగా చేర్చలేదని స్పష్టం చేసింది. స్కిల్ కేసులో విశాఖ పీఎంఎల్ఏ కోర్టులో 2023 మే 1న వేసిన ప్రధాన అభియోగపత్రంలోనూ, తాజాగా దాఖలు చేసిన అదనపు అభియోగపత్రంలోనూ చంద్రబాబు పాత్ర లేదని ఈడీ పేర్కొంది. సీమెన్స్ ప్రాజెక్టు నిధుల దుర్వినియోగం ఆరోపణలపై 2021 డిసెంబరులో నమోదు చేసిన కేసులో చంద్రబాబును ప్రధాన నిందితుడిగా చేర్చి విజయవాడ ఏసీబీ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని ఏపీ సీఐడీ 2024 ఏప్రిల్‌లో తమకు లేఖ రాసిందని ఈడీ తెలిపింది. అయితే మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద తాము నమోదు చేసిన కేసులో చంద్రబాబు పాత్ర ఎక్కడా తేలలేదని తాజా అనుబంధ అభియోగపత్రంలో వివరించింది. సీమెన్స్ ప్రాజెక్టులో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ 2021 డిసెంబరులో సీఐడీ కేసు నమోదు చేసింది. నైపుణ్యాభివృద్ధి సంస్థలో పనిచేసిన అధికారులతో పాటు, సీమెన్స్ ప్రాజెక్టు అమలు చేసిన వివిధ సంస్థల ప్రతినిధుల్ని నిందితులుగా చేర్చింది. ఈ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారాలు ఉన్నాయంటూ ఆ ఎఫ్ఐఆర్ను ఈడీకి పంపించింది. దాని ఆధారంగా ఈడీ కూడా 2022 డిసెంబరులో ఈసీఐఆర్ఐ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది.

**'చంద్రబాబు పాత్రే లేదు':**


నాటి సీఎం జగన్ కక్ష సాధింపులో భాగంగా చంద్రబాబుపై ఏపీ సీఐడీ 'స్కిల్' కేసు నమోదు చేసింది. ఆ కేసులో 2023 సెప్టెంబరులో చంద్రబాబును నిందితుడిగా చేరుస్తూ ఏసీబీ కోర్టులో మెమో దాఖలు చేసిన సీఐడీ ఆయన్ను అరెస్టు చేసింది. దాదాపు 53 రోజుల పాటు రాజమహేంద్రవరం జైల్లో నిర్బంధించింది. 2024 ఏప్రిల్‌లో విజయవాడ ఏసీబీ కోర్టులో అభియోగపత్రం దాఖలు చేసి చంద్రబాబును ప్రధాన నిందితుడిగా పేర్కొంది. ఆయన్ను ఈడీ కేసులోనూ ఇరికించాలని ఈ విషయాలన్నీ ఈడీకి పంపారు. దర్యాప్తులో వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న ఈడీ అసలు ఈ కేసులో చంద్రబాబు పాత్రే లేదని తేల్చి చెప్పేసింది. సీమెన్స్ ప్రాజెక్టు అమలుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం నుంచి వివిధ సంస్థలకు నిధులు విడుదలైన తర్వాత.. వాటి ప్రతినిధులు డొల్ల కంపెనీల ద్వారా వాటిని దారి మళ్లించుకున్నారని ఈడీ దర్యాప్తులో తేలింది. డిజైన్‌టెక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, దాని ఎండీ వికాస్ వినాయక్ ఖన్వేల్కర్, సీమెన్స్ మాజీ ఎండీ సుమన్ బోస్, వారి సన్నిహిత అనుచరులు ముకుల్ చంద్ర అగర్వాల్, సురేష్ గోయల్ కలిసి అంతర్గతంగా నిధులు మళ్లించుకున్నట్లు తాజాగా దాఖలు చేసిన అనుబంధ అభియోగపత్రంలో ఈడీ స్పష్టం చేసింది. వారి ప్రమేయంపై అభియోగాలు మోపింది. డొల్ల కంపెనీలు ఉపయోగించి బహుళ అంచెల లావాదేవీలు, నకిలీ ఇన్‌వాయిస్‌లతో నేరానికి పాల్పడినట్లు గుర్తించి వారికి సంబంధించిన మొత్తం 54కోట్ల 74 లక్షల రూపాయల ఆస్తులనుఈడీ ఎటాచ్ చేసింది. ఈ మొత్తం దర్యాప్తులో ఆయా కంపెనీల మధ్య జరిగిన అంతర్గత లావాదేవీల్లో మనీలాండరింగ్ ఉన్నట్లు తేలింది. ఈ వ్యవహారాలు వేటితోనూ చంద్రబాబుకు సంబంధమే లేదని ఈడీ దర్యాప్తులో తేల్చేసింది.




సీమెన్స్ ప్రాజెక్టు అమలు వ్యవహారంలో జగన్ ప్రభుత్వ హయాంలో సీఐడీ బనాయించిన అక్రమ కేసులోనూ చంద్రబాబుకు ఇప్పటికే విముక్తి లభించింది. ఆయనపై వైఎస్సార్సీపీ హయాంలో నమోదు చేసిన నేరాభియోగాలు, నేరారోపణల్ని 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్'గా పేర్కొంటూ ఏపీ సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టులో తుది నివేదిక దాఖలు చేయగా న్యాయస్థానం దాన్ని అంగీకరించింది. నేరారోపణల నుంచి విముక్తి కల్పిస్తూ జనవరి 12న ఉత్తర్వులిచ్చింది. ఇప్పుడు తాజాగా ఈడీ దర్యాప్తులోనూ ఈ కేసులో చంద్రబాబు ప్రమేయం లేదని స్పష్టమైంది. చంద్రబాబుకు ఈడీ క్లీన్ చీట్ పై మంత్రులు , టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్సీపీ రాజకీయ కక్షలకు పాల్పడినా చివరకు ధర్మమే గెలిచిందన్నారు.

## కాపుల గురించి మాట్లాడే

# అర్హత వైసీపీకి లేదు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాపుల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక అర్హత వైఎస్ఆర్సీపీకి ఏమాత్రం లేదని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు ధ్వజమెత్తారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాపుల అభివృద్ధి, సామాజిక గౌరవం, రాజకీయ భవిష్యత్తు అన్నీ తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మొదటిసారిగా బలిజ బిడ్డ రత్నసభాపతి గారిని స్పీకర్‌గా కూర్చోబెట్టిన ఘనత టిడిపిది. పసుపులేటి బ్రహ్మయ్య, రామచంద్రయ్య, పాలకొండరాయుడు వంటి ఎంతో మందికి ఉన్నత రాజకీయ భవిష్యత్తు ఇచ్చింది చంద్రబాబు గారే. ఆఖరికి అత్యంత పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిని ఆదికేశవుల నాయుడు, చదలవాడ కృష్ణమూర్తి వంటి కాపు నేతలకు ఇచ్చి గౌరవించింది మా పార్టీయే. బ్రిటిష్ కాలం నుండి కాపులకు రిజర్వేషన్లు ఉంటే.. గతంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానంద రెడ్డి వాటిని రద్దు చేశారు. మళ్ళీ చంద్రబాబు నాయుడు గారు ఎంతో కష్టపడి రిజర్వేషన్లు ఇస్తే, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే వాటిని తుంగలో తొక్కారు. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వలేనని మొహం మీద చెప్పిన వ్యక్తి జగన్. కాపుల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగా గారిని 'రౌడీ' అని దూషించి, 'చంపితే తప్పేంటి' అన్న గౌతమ్ రెడ్డికి జగన్ ప్రభుత్వం పదవులు ఇచ్చి సత్కరించింది. రంగా గారి హత్యలో నిందితులుగా ఉన్నవారు నేడు వైఎస్ ఆర్సిపిలో పక్కనే కూర్చుని నీతులు చెబుతుంటే 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉంది. కాపుల కోసం పోరాడుతానన్న ముద్రగడ పద్మనాభం గారు.. తన పేరు చివర 'రెడ్డి' అని తగిలించుకున్నాక ఇంకా కాపుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జగన్ మెప్పు కోసం తన ఇమేజ్‌ను ఆయనే తగ్గించుకుం టున్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి తల్లిదండ్రులను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా బూతులు మాట్లాడారు. ఆ రోజు జగన్ గానీ, ఆయన కుటుంబ సభ్యులు గానీ అంబటిని ఎందుకు వారించలేదు? ఒక సోషల్ మీడియా కార్యకర్త పోస్ట్ పెడితేనే జైలుకు పంపిన జగన్, ఇంత దారుణంగా మాట్లాడిన అంబటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కుంభకోణం నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్ ఇప్పుడు అంబటి రాంబాబును ఒక పావులా వాడుకుం టున్నారు. కాపులను కేవలం ఓటు యంత్రాలుగా చూసే వైఎస్ఆర్సిపి నాయకుల మాటలను ప్రజలు గమనిస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం పక్కన పెట్టి కులాల మధ్య చిచ్చు పెట్టడమే జగన్ నైజం. చంద్రబాబు నాయుడు గారి దివంగత తల్లిదండ్రులను ఉద్దేశించి అంబటి రాంబాబు వాడిన భాష అత్యంత దారుణం. మీడియా కూడా ప్రసారం చేయలేక 'బీప్' సౌండ్లు వేయాల్సి వచ్చిందంటే అది ఎంతటి నీచమైన బూతు పురాణమో అర్థం చేసుకోవచ్చు. ఒక మాజీ మంత్రి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడుతుంటే, జగన్మోహన్ రెడ్డి ఎందుకు వారించలేదు? అంబ టి కుటుంబ సభ్యులైనా ఆయనను మందలించి క్షమాపణ చెప్పించాల్సింది. గతంలో ఎవరో ఒక సోషల్ మీడియా కార్యకర్త జగన్ సతీమణి గురించి మాట్లాడితేనే జైలుకు పంపారు. మరి చంద్రబాబు గారి కుటుంబాన్ని అంత దారుణంగా దూషించిన అంబటిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? దీన్నిబట్టి ఇది జగన్ డైరెక్షన్‌లోనే జరుగుతోందని స్పష్టమవుతోంది. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడ కంపై 'సిట్' విచారణలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఆవు నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడిన పాపాన్ని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టి మళ్లించడానికే అంబటిని ఒక పావుగా వాడుకుంటున్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా భువనేశ్వరి గారిని అవమానించినప్పుడు కూడా జగన్ ఎంజాయ్ చేశారే తప్ప తప్పు అని చెప్పలేదు.




# ప్రజా ఆగ్రహంతోనే అంబటిపై దాడి

● ఆ దాడి కులాన్ని రుద్దే ప్రయత్నం
● వైసీపీ కులాలు, మతాలను రెచ్చగొడుతోంది మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ఫైర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. కులానికి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ ఛీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతిని నిలపాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేశ్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. గత వైసీపీ ప్రభుత్వంలో బీసీలమైన మాపై దాడులు, అరెస్ట్‌లు జరిగినప్పుడు జోగి రమేశ్ ఏమయ్యారు.. ఏం మేం బీసీలం కాదా' అని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట

● మరిన్ని ప్రణాళికల రూపకల్పన ● కాఫీ, జీడిపప్పు, రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. భవిష్యత్‌లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మరింత విస్తృత కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. దారు నాయిక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా భవిష్యత్‌లో మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం ప్రాంతాల్లో కాఫీ, జీడిపప్పు, రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. దారు నాయిక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చినట్లు తెలిపారు. వైసీపీ పార్టీ కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల్లో విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంతోనే ఎస్టీల సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు పలు సలహాలు, సూచనలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై స్పందించిన మంత్రి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన ట్రైకర్ చైర్మన్ బురగం శ్రీనివాస్‌తో పాటు ఎం. సుబ్బయ్య, కాళీయ నాయిక్, పీ. వెంకట పతి, రావెల కొండలు, ఎస్. సోమల నాయిక్, సవర మాలయ్య, నిమ్మల కోర, మొగిళి కల్లయ్య, కళావతి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణకు తాడిచర్ల-1 బొగ్గు గనులు

రాజ్యసభలో వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




న్యూఢిల్లీః తెలంగాణకు తాడిచర్ల-1 బొగ్గు గనులకు కేటాయించడంపై.. కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో క్లారిటీ ఇచ్చింది. 2015లోనే తెలంగాణకు ఈ బొగ్గు గనులను కేటాయించినట్లు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే తాడిచర్ల-2 గనులను మాత్రం ఇంకా ఎవరికీ కేటాయించలేదని తేల్చి చెప్పారు. అయితే 2020 తర్వాత బొగ్గు గనుల కేటాయింపు ప్రక్రియ విధానం మారినట్లు వెల్లడించారు. తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల-1 బొగ్గు గనుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేసింది. తాడిచర్ల-1 బొగ్గు గనులను 2015 ఆగస్ట్ 31వ తేదీన తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో తెలిపారు. అయితే 2019 మార్చి నెలలో బొగ్గు గనుల కేటాయింపులకు సంబంధించి నియమించిన ఉన్నత స్థాయి కమిటీ ఒక రిపోర్ట్ ఇచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రిపోర్టుకు ఆమోదం తెలిపిన తర్వాత.. 2020 జూన్ నెల నుంచి దేశంలో బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ పూర్తిగా మారిపోయినట్లు వెల్లడించారు. తాడిచర్ల-1 బొగ్గు గనుల కేటాయింపులకు సంబంధించి.. కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు.. రాజ్యసభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. బిజినెస్ అవసరాలకు వినియోగించే గనులు అన్నింటినీ కేవలం వేలం ద్వారానే కేటాయించాలని ఉన్నత స్థాయి కమిటీ సూచనలు చేసినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కొన్ని ప్రత్యేక, తప్పని పరిస్థితిల్లో మాత్రమే.. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నేరుగా.. బొగ్గు గనుల కేటాయింపు చేయాలని ఆ ఉన్నత స్థాయి కమిటీ స్పష్టంగా తేల్చి చెప్పినట్లు వివరించారు. అదే సమయంలో తాడిచర్ల-2 బొగ్గు గనులను ఇప్పటివరకు ఎవరికీ కేటాయింపు చేయలేదని ఆ లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. మరోవైపు.. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు లేవని ఆరోపించారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని పేర్కొన్నారు.

# జగన్ రాక్షసపాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం...

● అనుభవం లేని పాలనతో ఐదేళ్లు వెనుకబాటు ● సీఎం చంద్రబాబు సమర్థతతో అభివృద్ధి పథంలో రాష్ట్రం
● ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు దిశగా ప్రభుత్వం ● దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలు తగ్గింపు
● వైసీపీ పాలనలో విద్యుత్ ఉత్పత్తి లేదు అంతా కొనుగోలు ● రూ. 17 కోట్ల 37 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి





మంగళగిరిః పాలనపై అవగాహన, అనుభవం లేని వ్యక్తికి అధికారాన్ని అప్పగించడం వల్ల గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోగా, పదేళ్ల పాలనలో వెనుకబాటుకు గురైందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆ పరిస్థితిని ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలే అపార అనుభవం, సమర్థత కలిగిన చంద్రబాబు నాయుడుకు మళ్లీ ముఖ్యమంత్రి పదవి అప్పగించారని తెలిపారు. సోమవారం పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి, మార్టూరు మండలాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీల తగ్గింపు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... తాను మంత్రి అయిన అనంతరం తొలిసారిగా యనమదల విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశామని, ఆ తరువాతే రాష్ట్రవ్యాప్తంగా 200కుపైగా ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ట్రూ-అప్ చార్జీల పేరిట సామాన్యులపై విద్యుత్ భారం మోపారని, ఆ భారాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మరో రూ.1.19 పైసలు తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పెన్షన్లు, ఫీజు బకాయిలు, రైతులకు భరోసా ఒకే సంతకంతో పెన్షన్లు పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని, దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాలేజీ ఫీజు బకాయిలు పెట్టగా, కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.10 వేల కోట్లు విడుదల చేసిందని గుర్తు చేశారు. దేశంలో తొలిసారిగా బార్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, దీనికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషే కారణమని తెలిపారు. ఈ క్రమంలో బార్లీ రైతులకు రూ.270 కోట్లు విడుదల చేశామని చెప్పారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యద్దనపూడి అభివృద్ధే లక్ష్యం -- ఎమ్మెల్యే ఏలూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ... ఐదేళ్ల రాక్షస పాలన అనంతరం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోందన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు, భౌతిక దాడులు తప్ప అభివృద్ధి లేదని, తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేసిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు. యద్దనపూడి మండలంలో సాగునీరు, తాగునీరు, రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయి ద్వారా నీటి సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నీటి వసతి కల్పిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం యద్దనపూడి, పూనూరు ఉపకేంద్రాలపై అధిక లోడ్ కారణంగా లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుండటంతో యనమదలలో కొత్త ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఉపకేంద్ర నిర్మాణానికి స్థలం కేటాయించిన డాక్టర్ లింగా శ్రీనివాసరావు, కేవీ రెడ్డిలను అభినందించారు. యద్దనపూడిలో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రూ.17.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గంలో రూ.17 కోట్ల 37 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.1.40 కోట్ల వ్యయంతో యనమదల నుంచి బల్లికురవ--పోలూరు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.85 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. యనమదలలో రూ.4.65 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. దర్శి నుంచి వలపర్ల సమీపంలోని ఎంఎస్ఎంఈ సేజ్ వరకు రూ.6 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్ల స్త్రీ నిధి రుణాలు,95 మందికి చెక్కులు... స్త్రీ నిధి పథకం కింద రూ.4 కోట్ల రుణాలు మంజూరు మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం 95 మందికి రూ.51,48,729 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. డీఆర్‌డీఏ సహకారంతో ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కో లబ్ధిదారునికి రూ.70 వేల సబ్సిడీతో 6 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు.

# వంగవీటితో అంబటికి పోలిక?

● రాజకీయాలకు స్కెచ్ గీస్తున్న వైసీపీ ● మరోమారు కుల ప్రయోగం చేసేందుకు జగన్ సిద్ధం
● సామాజిక వర్గ రొచ్చులోకి రంగాను లాగే ప్రయత్నం ● తాజా పరిస్థితులు తమకు అనుకూలంగా మార్చుకునే యత్నం
● తిప్పికొడుతున్న కుల సంఘాలు - నేతల నోటి తీటకు కులమేం చేస్తుందని ఆగ్రహం





అమరావతి : రాజకీయాల్లో కులం అనేది ఒక ప్రధాన ప్రయోగం. కుల భావన లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించే పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో లేదు. అయితే రెండు మూడు కులాలే ఆధిపత్యం కనబరుస్తున్నాయి. రాజకీయాలను శాసిస్తున్నాయి. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత కుల ప్రాధాన్యత ప్రథమ స్థానంలోకి వచ్చింది. కుల ప్రాతిపదికనే వైసీపీ రాజకీయాలు చేస్తూ వస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న కులాలను కాదని మొన్నటి ఎన్నికల్లో బీసీ ప్రయోగం చేశారు జగన్మోహన్ రెడ్డి. దీంతో అప్పటివరకు ఆ పార్టీని ఆదరించిన సామాజిక వర్గాలు దూరం అయ్యేసరికి దారుణ పరాజయం ఎదురైంది. అయితే ఇప్పుడు మూడు ఎన్నికల్లో కుల ప్రయోగం చేసిన ఆయన నాలుగోసారి ప్రయోగాలకు సిద్ధపడ్డారు కానీ.. గతం మాదిరిగా ఆయన వలలో చిక్కుకునే అవకాశం లేదు. అంతలా అతిగా ప్రవర్తించారు.

**అడ్డగోలు సమర్థన..**
వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఎవ్వరూ సమర్థించరు. అలా సమర్థిస్తే అంతకంటే మూర్ఖత్వం ఉండదు. సీఎం స్థాయి వ్యక్తిపై వ్యక్తిగత వ్యాఖ్యానాలు చేసి, బూతులు మాట్లాడితే ఎవరికైనా బీపీలు వస్తాయన్న జగన్ మాటలను గుర్తు చేసుకోవాలి. ఆయన ఆడిన మాట కరెక్ట్ అయితే ఇప్పుడు టిడిపి శ్రేణులు చేసింది కూడా కరెక్ట్. కానీ దాడులు అనేవి సహేతుకం కాదు. అయితే ఇంతటి పరిస్థితికి కారణం మాత్రం అంబటి రాంబాబు. ఆయన అరెస్టు జరిగిపోయింది. కోర్టు రిమాండ్ కూడా విధించింది. 14 రోజులపాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉండాల్సిందే.

**సీఎం పై హాట్ కామెంట్స్..**
తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే ఆ పదవికి గౌరవం ఇవ్వాలి అన్నట్టు ఉంది జగన్( ా ఝుస్త్రుఅ వీశీష్టుఅ =వ.ు.ు.ఎ ) పరిస్థితి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డు మీద పోలీసులు ఎదుట, మీడియా సాక్షిగా బూతులు తిడుతూ అంబటి వేసిన వీరంగాన్ని.. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేత గా జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సమర్థించారు. పార్టీ తనకు అండగా ఉంటుందంటూ.. బూతు రాజకీయాన్ని దగ్గర ఉండి ప్రోత్సహించారు. తనకు అలవాటైన కులముద్ర వేసేందుకు స్క్రిప్టు రెడీ చేశారు. అంబటి ఇంటి పై దాడిని కులముద్రవేసి.. తన పార్టీకి కులరక్ష వేసుకునే పనిలో పడ్డారు జగన్. మూలన ఉన్న ముద్రగడ పద్మనాభం లాంటి వారిని సైతం ఇప్పుడు బయటకు తీసి లేఖలు రాయిస్తున్నారు. ఎమర్జెన్సీ కంటే పరిస్థితి దారుణంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

**ఆ పోలికపై అభ్యంతరాలు..**
మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహార శైలి ఎవరికి తెలియంది కాదు. ఆయనను ఇప్పుడు వంగవీటి మోహన్ రంగాతో( ఝుఅస్త్రుజవవ్ఆ వీశీష్ఠుఅ =ఝుఅస్త్రు) పోల్చి చూడడాన్ని ఏమనుకోవాలి? ఇది వైసీపీలో ఉన్న కాపు నేతలకు సైతం నచ్చడం లేదు. వంగవీటి రంగ తో అంబటి రాంబాబును పోల్చి ప్రచారం చేస్తున్నారు. ఇది కాపు వ్యతిరేక చర్య అంటూ గోల చేస్తున్నారు. కాపులంతా ఏకం కావాలి అని పిలుపునిస్తున్నారు. టిడిపి అనచివేతను ఎదుర్కోవాలి అంటూ కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చారు. సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కమ్మ సామాజిక వర్గంపై కాపు నేతలతో దూషించే పక్కా వ్యూహం అమలు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది. సోషల్ మీడియా పోస్టులతో పాటు సాక్షి మీడియా కథనాలతో రక్తి కట్టించేందుకు ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. కానీ గత అనుభవాల దృష్ట్యా అవి వర్కౌట్ అయ్యే అవకాశం లేదు.

# ఏపీలో స్థానిక ఎన్నికలు.. ముహూర్తం ఫిక్స్!

● మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ● ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్నికల కమిషన్




అమరావతి : ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుందా? వరుసగా ఎన్నికలు రానున్నాయా? ముందుగా సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ముందుగా మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 4 తో ముగియనుంది. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసిలకు సంబంధించిన పదవీకాలం జూన్ వరకు ఉంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని సిద్ధమని ప్రకటించారు. జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశారు. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల రూపకల్పన వంటివి ఇప్పటికే దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ దూకుడు చూస్తుంటే మే నెలలో పంచాయితీ, అక్కడ కొద్ది రోజులకే మున్సిపాలిటీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను పూర్తిచేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్థమవుతోంది.

**రాజకీయ పరిస్థితుల దృష్ట్యా.. :** మరోవైపు రాజకీయ పరిస్థితులను చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి శాతం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. ఇటువంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేస్తే.. మూడు పార్టీల మధ్య పదవుల సర్దుబాటు చేస్తే.. వచ్చే మూడేళ్లలో మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయి. అందుకే వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీల నాయకత్వాలు తమ పార్టీల శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బలం ఉన్నచోట మాత్రమే అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలం ఉన్న పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం బలపడకుండా చూడాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం.

**జనగణనతో సంబంధం లేకుండా.. :** అయితే ఈనెల 20 తరువాత దేశవ్యాప్తంగా తొలి విడత జన గణన మొదలవుతుంది. సుమారు ఏడాదిన్నర ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లెక్కన 2027 లోనే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అయితే 2018లో చంద్రబాబు చేసిన తప్పిదం అదే. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చంద్రబాబు ఆసక్తి చూపలేదు. 2019 ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపించింది. ఇప్పుడు జనాభా గణ న అంటూ వాయిదా వేస్తే మాత్రం కూటమి పార్టీలకు ఇబ్బంది కరం.. పైగా స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన అనేది అడ్డంకి కాదు. ఎందుకంటే ఆర్థిక సంఘం నిధులన్నీ స్థానిక సంస్థల పాలకవర్గాల తోనే సంబంధం ఉంటుంది. పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. అయితే ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మాత్రం వేసవిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తెలుగు రాష్ట్రాలకు హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్స్


● 350 కి.మీ. వేగంతో దూసుకెళ్లనున్నరైళ్లు ● డీపీఆర్‌లు త్వరలో సిద్ధం చేస్తాం ● కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: రైల్వే బడ్జెట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్--బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, రాష్ట్రాల వారీగా అమలవుతున్న అభివృద్ధి పనులపై కీలక వివరాలు వెల్లడించారు. మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు ఈసారి రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారు. ఇది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌తో పోలిస్తే దాదాపు 9 రెట్లు ఎక్కువ అని ఆయన స్పష్టం చేశారు. తమిళనాడుతో పాటు దక్షిణ భారతాన్ని కలుపుతూ చెన్నై -- హైదరాబాద్, చెన్నై -- బెంగళూరు, హైదరాబాద్ -- బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ "డైమండ్ కారిడార్" ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఈ బడ్జెట్‌లో రూ. 10,134 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. ఏపీలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని అన్నారు. చెన్నై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ ఏపీకి కూడా ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్రం ఇప్పటికే 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని గుర్తుచేశారు. అలాగే కలకత్తా -- చెన్నై మధ్య నాలుగు రైల్వే లైన్లు ఏర్పాటు పూర్తయ్యాయని వెల్లడించారు. తెలంగాణకు ఈసారి రూ. 5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, రాష్ట్రంలో మొత్తం రూ. 48 వేల కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, పుణె, చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయని చెప్పారు. అలాగే ముంబై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ తమకు అనేక విలువైన అనుభవాలను అందించిందని అన్నారు.
కర్ణాటకకు రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, అక్కడ మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో బెంగళూరు నుంచి రెండు బుల్లెట్ ట్రైన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే అమరావతి కూడా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో ఒక కీలక భాగంగా ఉండనుందని స్పష్టం చేశారు. ఇంకా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేస్తూ.. రెండో దశలో దేశవ్యాప్తంగా 7 కొత్త బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ల గరిష్ఠ వేగం 350 కి.మీ. ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు) త్వరలో సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు.

# ప్రభుత్వానికి అండగా ఉండాలి

● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి ● అభివృద్ధి, సంక్షేమం అధికార పార్టీతోనే సాధ్యం ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి అండగా ఉండాలని హుస్నాబాద్ లో ఉన్న 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే తనకి మరింత మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటి వార్డులో ని కేవీ కాలని లోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగర్ కి మద్దతుగా డోర్ టూ డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్.. ఎన్నికల ప్రచారంలో గడపగడప కి వెళ్తూ మహిళలు, చిన్నారులను, వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజా పాలన ప్రభుత్వం లో చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. హుస్నాబాద్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉంచేలా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని.. హుస్నాబాద్ మున్సిపాలిటీ లో సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు , తాగునీటి, వ్యవస్థ ,ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి,కొత్త చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు, అర్బన్ ఫారెస్ట్ పార్క్ తను చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు ,సన్న బియ్యం,రేషన్ కార్డులు పంపిణీ,ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, సన్న వడ్లు కి 500 బోనస్ , రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు వడ్డీలేని రుణాలు, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో ప్రత్యేక పథకాల అమలు ,మహిళలకు ఇందిరమ్మ చీరలు ,ఉద్యోగాల భర్తీ తదితర పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింట ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయి..పట్టణంలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు పూర్తవుతున్నాయి..హుస్నాబాద్ లో 250 పడకల ఆసుపత్రి, ఇంజనీరింగ్ కాలేజీ ,ఎల్లమ్మ చెరువు,కొత్త చెరువు అభివృద్ధి ,జంక్షన్ ల సుందరీకరణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.
దాని ద్వారా మహిళలకు స్వీయ ఉపాధి పొందవచ్చు.ప్రజా పాలన ప్రభుత్వం చేస్తున్న పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు,శాసన సభ్యుడిగా నేను చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా ఇక్కడ కాంగ్రెస్ కౌన్సిలర్ లు ఉంటే ఇక్కడ మరింత అభివృద్ధి జరుగుతుంది. ఎల్లమ్మ చెరువు దగ్గర ఫిషరీస్ మార్కెట్ , కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేస్తాం.. ముదిరాజ్ భవన్ నిర్మిస్తున్నాం.. శాదిఖాన ఏర్పాటు చేస్తున్నాం. వీరముష్టి వాళ్ళకి జాగా ఉందని చెప్పారు.. రెండు దశల్లో 25 లక్షల చొప్పున మంజూరు చేస్తున్నాం.. మరిన్ని అభివృద్ధి పనులు విజయవంతంగా జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి పొన్నం తెలిపారు.




# ప్రజా ఆగ్రహంతోనే అంబటిపై దాడి

● ఆ దాడి కులాన్ని రుద్దే ప్రయత్నం
● వైసీపీ కులాలు, మతాలను రెచ్చగొడుతోంది మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. ప్రజాగ్రహంతోనే వైసీపీ నేత అంబటి రాంబాబుపై దాడి జరిగిందని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. భ్రష్టుపట్టిన వైసీపీపై రోజు రోజుకూ ప్రజల్లో వ్యతిరేక పెరుగుతోందన్నారు. ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక కుల, మతాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. వంగవీటి మోహన రంగాతో అంబటి రాంబాబును పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజల కోసం నిలబడిన రంగా స్థాయి ఏమిటి..? రోడ్డుపక్కన అంబోతులా మాట్లాడే అంబటి రాంబాబు స్థాయి ఏమిటి అంటూ ఫైర్ అయ్యారు. ప్రజలు ఆగ్రహంతో అంబటిపై దాడి చేస్తే దాన్ని కులానికి రుద్దే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. కులానికి అంటగట్టి రాజకీయ లబ్ధి పొందే వైసీపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు గమనించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లపై విమర్శలు చేసే అర్హత వైసీపీ నేతలకు లేదన్నారు. అంబటి రాంబాబును ప్రతి ఒక్కరూ ఛీదరించుకుంటున్నారని తెలిపారు. తాము చాలా సంయమనంతో ఉన్నామన్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అశాంతి నెలకొనాలన్నదే లక్ష్యంగా జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ కుట్రలను ప్రజలందరూ గమనించాలని మంత్రి కోరారు. పేదల బియ్యం బొక్కేసిన పేర్ని నాని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాడంటూ మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్ అయ్యారు. సొంత భార్య పేరు మీద వ్యాపారం చేసి ఆమెను కేసులో ఇరికించిన వ్యక్తి పేర్ని నాని అంటూ విమర్శించారు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వ్యక్తి జోగి రమేష్ అని అన్నారు. 'నా బీసీలు అంటూ జోగి రమేష్ మాట్లాడుతుండటం హాస్యాస్పదం. ఏపీ వైసీపీ ప్రభుత్వంలో బీసీలపైన మాపై దాడులు, అరెస్టులు జరిగినప్పుడు జోగి రమేష్ ఏమయ్యారు.. ఏం మే బీసీలం కాదా' అని ప్రశ్నించారు. ప్రభుత్వంలో శాంతిభద్రతల సమస్య రాకుండా చూస్తున్నామన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్క వైసీపీ నేతపై కేసులు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమానికి పెద్దపీట

● మరిన్ని ప్రణాళికల రూపకల్పన ● కాఫీ, జీడిపప్పు, రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు మంత్రి గుమ్మడి సంధ్యారాణి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. భవిష్యత్‌లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మరింత విస్తృత కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కమిటీ ముఖ్య నాయకుల సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. దారు నాయిక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోని గిరిజనుల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో అమలయ్యేలా భవిష్యత్‌లో మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అరకు, పాడేరు, రంపచోడవరం ప్రాంతాల్లో కాఫీ, జీడిపప్పు, రబ్బరు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. దారు నాయిక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గిరిజన గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల కల్పనకు అవసరమైన నిధులు సమకూర్చినట్లు తెలిపారు. వైసీపీ పార్టీ కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజల్లో విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంతోనే ఎస్టీల సమగ్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు పలు సలహాలు, సూచనలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై స్పందించిన మంత్రి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన ట్రైకర్ చైర్మన్ బురగం శ్రీనివాస్‌తో పాటు ఎం. సుబ్బయ్య, కాళీయ నాయిక్, పీ. వెంకట పతి, రావెల కొండలు, ఎస్. సోమల నాయిక్, సవర మాలయ్య, నిమ్మల కోర, మొగిళి కల్లయ్య, కళావతి, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణకు తాడిచర్ల-1 బొగ్గు గనులు


రాజ్యసభలో వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి




న్యూఢిల్లీః తెలంగాణకు తాడిచర్ల-1 బొగ్గు గనులకు కేటాయించడంపై.. కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో క్లారిటీ ఇచ్చింది. 2015లోనే తెలంగాణకు ఈ బొగ్గు గనులను కేటాయించినట్లు స్పష్టం చేసింది. దీనికి సంబంధించి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అయితే తాడిచర్ల-2 గనులను మాత్రం ఇంకా ఎవరికీ కేటాయించలేదని తేల్చి చెప్పారు. అయితే 2020 తర్వాత బొగ్గు గనుల కేటాయింపు ప్రక్రియ విధానం మారినట్లు వెల్లడించారు. తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచర్ల-1 బొగ్గు గనుల కేటాయింపుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేసింది. తాడిచర్ల-1 బొగ్గు గనులను 2015 ఆగస్ట్ 31వ తేదీన తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థకు కేటాయించినట్లు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభలో తెలిపారు. అయితే 2019 మార్చి నెలలో బొగ్గు గనుల కేటాయింపులకు సంబంధించి నియమించిన ఉన్నత స్థాయి కమిటీ ఒక రిపోర్ట్ ఇచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రిపోర్టుకు ఆమోదం తెలిపిన తర్వాత.. 2020 జూన్ నెల నుంచి దేశంలో బొగ్గు గనుల కేటాయింపుల ప్రక్రియ పూర్తిగా మారిపోయినట్లు వెల్లడించారు. తాడిచర్ల-1 బొగ్గు గనుల కేటాయింపులకు సంబంధించి.. కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అడిగిన ప్రశ్నకు.. రాజ్యసభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. బిజినెస్ అవసరాలకు వినియోగించే గనులు అన్నింటినీ కేవలం వేలం ద్వారానే కేటాయించాలని ఉన్నత స్థాయి కమిటీ సూచనలు చేసినట్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. కొన్ని ప్రత్యేక, తప్పని పరిస్థితిల్లో మాత్రమే.. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ నేరుగా.. బొగ్గు గనుల కేటాయింపు చేయాలని ఆ ఉన్నత స్థాయి కమిటీ స్పష్టంగా తేల్చి చెప్పినట్లు వివరించారు. అదే సమయంలో తాడిచర్ల-2 బొగ్గు గనులను ఇప్పటివరకు ఎవరికీ కేటాయింపు చేయలేదని ఆ లిఖిత పూర్వక సమాధానంలో వెల్లడించారు. మరోవైపు.. రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు లేవని ఆరోపించారు. ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశకు గురి చేసిందని పేర్కొన్నారు.

# జగన్ రాక్షసపాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం...

● అనుభవం లేని పాలనతో ఐదేళ్లు వెనుకబాటు ● సీఎం చంద్రబాబు సమర్థతతో అభివృద్ధి పథంలో రాష్ట్రం
● ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు దిశగా ప్రభుత్వం ● దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలు తగ్గింపు
● వైసీపీ పాలనలో విద్యుత్ ఉత్పత్తి లేదు అంతా కొనుగోలు ● రూ. 17 కోట్ల 37 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి





మంగళగిరిః పాలనపై అవగాహన, అనుభవం లేని వ్యక్తికి అధికారాన్ని అప్పగించడం వల్ల గత ఐదేళ్లలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోగా, పదేళ్ల పాలనలో వెనుకబాటుకు గురైందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. ఆ పరిస్థితిని ప్రత్యక్షంగా అనుభవించిన ప్రజలే అపార అనుభవం, సమర్థత కలిగిన చంద్రబాబు నాయుడుకు మళ్లీ ముఖ్యమంత్రి పదవి అప్పగించారని తెలిపారు. సోమవారం పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి, మార్టూరు మండలాల్లో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీల తగ్గింపు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ... తాను మంత్రి అయిన అనంతరం తొలిసారిగా యనమదల విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేశామని, ఆ తరువాతే రాష్ట్రవ్యాప్తంగా 200కుపైగా ఉపకేంద్రాలకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వంలో ట్రూ-అప్ చార్జీల పేరిట సామాన్యులపై విద్యుత్ భారం మోపారని, ఆ భారాన్ని కూటమి ప్రభుత్వం ప్రజలపై వేయకుండా ప్రభుత్వమే భరించిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ చార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. వచ్చే ఏడాది మరో రూ.1.19 పైసలు తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. పెన్షన్లు, ఫీజు బకాయిలు, రైతులకు భరోసా ఒకే సంతకంతో పెన్షన్లు పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని, దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థుల కాలేజీ ఫీజు బకాయిలు పెట్టగా, కూటమి ప్రభుత్వం ఒకేసారి రూ.10 వేల కోట్లు విడుదల చేసిందని గుర్తు చేశారు. దేశంలో తొలిసారిగా బార్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేసిందని, దీనికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషే కారణమని తెలిపారు. ఈ క్రమంలో బార్లీ రైతులకు రూ.270 కోట్లు విడుదల చేశామని చెప్పారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కూడా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యద్దనపూడి అభివృద్ధే లక్ష్యం -- ఎమ్మెల్యే ఏలూరి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ... ఐదేళ్ల రాక్షస పాలన అనంతరం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతోందన్నారు. గత ప్రభుత్వంలో అరాచకాలు, భౌతిక దాడులు తప్ప అభివృద్ధి లేదని, తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా అభివృద్ధి, సంక్షేమాన్ని వేగవంతం చేసిందన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు. యద్దనపూడి మండలంలో సాగునీరు, తాగునీరు, రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని, అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయి ద్వారా నీటి సరఫరా లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. నీటి వసతి కల్పిస్తే ఈ ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం యద్దనపూడి, పూనూరు ఉపకేంద్రాలపై అధిక లోడ్ కారణంగా లో వోల్టేజ్ సమస్య ఏర్పడుతుండటంతో యనమదలలో కొత్త ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఉపకేంద్ర నిర్మాణానికి స్థలం కేటాయించిన డాక్టర్ లింగా శ్రీనివాసరావు, కేవీ రెడ్డిలను అభినందించారు. యద్దనపూడిలో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రూ.17.37 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గంలో రూ.17 కోట్ల 37 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. రూ.1.40 కోట్ల వ్యయంతో యనమదల నుంచి బల్లికురవ--పోలూరు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.85 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. యనమదలలో రూ.4.65 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. దర్శి నుంచి వలపర్ల సమీపంలోని ఎంఎస్ఎంఈ సేజ్ వరకు రూ.6 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. రూ.4 కోట్ల స్త్రీ నిధి రుణాలు,95 మందికి చెక్కులు... స్త్రీ నిధి పథకం కింద రూ.4 కోట్ల రుణాలు మంజూరు మంత్రి గొట్టిపాటి ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం 95 మందికి రూ.51,48,729 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. డీఆర్‌డీఏ సహకారంతో ఆరుగురు లబ్ధిదారులకు ఒక్కో లబ్ధిదారునికి రూ.70 వేల సబ్సిడీతో 6 ఎగ్ కార్ట్స్ పంపిణీ చేశారు.

# వంగవీటితో అంబటికి పోలిక?

● రాజకీయాలకు స్కెచ్ గీస్తున్న వైసీపీ ● మరోమారు కుల ప్రయోగం చేసేందుకు జగన్ సిద్ధం
● సామాజిక వర్గ రొచ్చులోకి రంగాను లాగే ప్రయత్నం ● తాజా పరిస్థితులు తమకు అనుకూలంగా మార్చుకునే యత్నం
● తిప్పికొడుతున్న కుల సంఘాలు - నేతల నోటి తీటకు కులమేం చేస్తుందని ఆగ్రహం





అమరావతి : రాజకీయాల్లో కులం అనేది ఒక ప్రధాన ప్రయోగం. కుల భావన లేకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించే పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో లేదు. అయితే రెండు మూడు కులాలే ఆధిపత్యం కనబరుస్తున్నాయి. రాజకీయాలను శాసిస్తున్నాయి. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత కుల ప్రాధాన్యత ప్రథమ స్థానంలోకి వచ్చింది. కుల ప్రాతిపదికనే వైసీపీ రాజకీయాలు చేస్తూ వస్తోంది. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న కులాలను కాదని మొన్నటి ఎన్నికల్లో బీసీ ప్రయోగం చేశారు జగన్మోహన్ రెడ్డి. దీంతో అప్పటివరకు ఆ పార్టీని ఆదరించిన సామాజిక వర్గాలు దూరం అయ్యేసరికి దారుణ పరాజయం ఎదురైంది. అయితే ఇప్పుడు మూడు ఎన్నికల్లో కుల ప్రయోగం చేసిన ఆయన నాలుగోసారి ప్రయోగాలకు సిద్ధపడ్డారు కానీ.. గతం మాదిరిగా ఆయన వలలో చిక్కుకునే అవకాశం లేదు. అంతలా అతిగా ప్రవర్తించారు.

**అడ్డగోలు సమర్థన..**
వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలను ఎవ్వరూ సమర్థించరు. అలా సమర్థిస్తే అంతకంటే మూర్ఖత్వం ఉండదు. సీఎం స్థాయి వ్యక్తిపై వ్యక్తిగత వ్యాఖ్యానాలు చేసి, బూతులు మాట్లాడితే ఎవరికైనా బీపీలు వస్తాయన్న జగన్ మాటలను గుర్తు చేసుకోవాలి. ఆయన ఆడిన మాట కరెక్ట్ అయితే ఇప్పుడు టిడిపి శ్రేణులు చేసింది కూడా కరెక్ట్. కానీ దాడులు అనేవి సహేతుకం కాదు. అయితే ఇంతటి పరిస్థితికి కారణం మాత్రం అంబటి రాంబాబు. ఆయన అరెస్టు జరిగిపోయింది. కోర్టు రిమాండ్ కూడా విధించింది. 14 రోజులపాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉండాల్సిందే.

**సీఎం పై హాట్ కామెంట్స్..**
తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే ఆ పదవికి గౌరవం ఇవ్వాలి అన్నట్టు ఉంది జగన్(్ ా ఞుృ్వు వీశీృ్వుఅ =వ-ు-ు ) పరిస్థితి. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డు మీద పోలీసులు ఎదుట, మీడియా సాక్షిగా బూతులు తిడుతూ అంబటి వేసిన వీరంగాన్ని.. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేత గా జగన్మోహన్ రెడ్డి పూర్తిగా సమర్థించారు. పార్టీ తనకు అండగా ఉంటుందంటూ.. బూతు రాజకీయాన్ని దగ్గర ఉండి ప్రోత్సహించారు. తనకు అలవాటైన కులముద్ర వేసేందుకు స్క్రిప్ట్ రెడీ చేశారు. అంబటి ఇంటి పై దాడిని కులముద్రవేసి.. తన పార్టీకి కులరక్ష వేసుకునే పనిలో పడ్డారు జగన్. మూలన ఉన్న ముద్రగడ పద్మనాభం లాంటి వారిని సైతం ఇప్పుడు బయటకు తీసి లేఖలు రాయిస్తున్నారు. ఎమర్జెన్సీ కంటే పరిస్థితి దారుణంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

**ఆ పోలికపై అభ్యంతరాలు..**
మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యవహార శైలి ఎవరికి తెలియంది కాదు. ఆయనను ఇప్పుడు వంగవీటి మోహన్ రంగాతో( ఋుఅస్త్రుఋవవేఱ వీశీృ్వుఱ ఞుఅస్త్రు) పోల్చి చూడడాన్ని ఏమనుకోవాలి? ఇది వైసీపీలో ఉన్న కాపు నేతలకు సైతం నచ్చడం లేదు. వంగవీటి రంగ తో అంబటి రాంబాబును పోల్చి ప్రచారం చేస్తున్నారు. ఇది కాపు వ్యతిరేక చర్య అంటూ గోల చేస్తున్నారు. కాపులంతా ఏకం కావాలి అని పిలుపునిస్తున్నారు. టిడిపి అనవేతను ఎదుర్కోవాలి అంటూ కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చారు. సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కమ్మ సామాజిక వర్గంపై కాపు నేతలతో దూషించే పక్కా వ్యూహం అమలు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది. సోషల్ మీడియా పోస్టులతో పాటు సాక్షి మీడియా కథనాలతో రక్తి కట్టించేందుకు ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. కానీ గత అనుభవాల దృష్ట్యా అవి వర్కౌట్ అయ్యే అవకాశం లేదు.

# ఏపీలో స్థానిక ఎన్నికలు.. ముహూర్తం ఫిక్స్!

● మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ● ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎన్నికల కమిషన్




అమరావతి : ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగనుందా? వరుసగా ఎన్నికలు రానున్నాయా? ముందుగా సర్పంచ్ ఎన్నికలను పూర్తి చేయనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. అయితే రాష్ట్రంలో ముందుగా మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. మార్చి 17తో మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుంది. సర్పంచ్ల పదవీకాలం ఏప్రిల్ 4 తో ముగియనుంది. ఎంపీటీసీలతో పాటు జడ్పిటిసి లకు సంబంధించిన పదవీకాలం జూన్ వరకు ఉంది. ఈ తరుణంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నీలం సాహ్ని సిద్ధమని ప్రకటించారు. జిల్లాల యంత్రాంగాలను సిద్ధం చేశారు. ఓటర్ల జాబితా, రిజర్వేషన్ల రూపకల్పన వంటివి ఇప్పటికే దాదాపు ఒక కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈ దూకుడు చూస్తుంటే మే నెలలో పంచాయితీ, అక్కడ కొద్ది రోజులకే మున్సిపాలిటీ, ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలను పూర్తిచేసేందుకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అర్థమవుతోంది.

**రాజకీయ పరిస్థితుల దృష్ట్యా.. :** మరోవైపు రాజకీయ పరిస్థితులను చూస్తుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో సంతృప్తి శాతం ఉంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. ఇటువంటి సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేస్తే.. మూడు పార్టీల మధ్య పదవుల సర్దుబాటు చేస్తే.. వచ్చే మూడేళ్లలో మూడు పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేస్తాయి. అందుకే వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మూడు పార్టీల నాయకత్వాలు తమ పార్టీల శ్రేణులకు స్పష్టమైన ఆదేశాలు కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే బలం ఉన్నచోట మాత్రమే అభ్యర్థులను రంగంలోకి దించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు ప్రచారం నడుస్తోంది. ప్రజల్లో బలం ఉన్న పార్టీలకు అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం బలపడకుండా చూడాలని కూటమి భావిస్తున్నట్లు సమాచారం.

**జనగణనతో సంబంధం లేకుండా.. :** అయితే ఈనెల 20 తరువాత దేశవ్యాప్తంగా తొలి విడత జన గణన మొదలవుతుంది. సుమారు ఏడాదిన్నర ఈ ప్రక్రియ కొనసాగనుంది. ఈ లెక్కన 2027 లోనే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అయితే 2018లో చంద్రబాబు చేసిన తప్పిదం అదే. అప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు చంద్రబాబు ఆసక్తి చూపలేదు. 2019 ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపించింది. ఇప్పుడు జనాభా గణ న అంటూ వాయిదా వేస్తే మాత్రం కూటమి పార్టీలకు ఇబ్బంది కరం.. పైగా స్థానిక సంస్థల ఎన్నికలకు కులగణన అనేది అడ్డంకి కాదు. ఎందుకంటే ఆర్థిక సంఘం నిధులన్నీ స్థానిక సంస్థల పాలకవర్గాల తోనే సంబంధం ఉంటుంది. పాలకవర్గాలు ఉంటేనే ఆర్థిక సంఘం నిధులు విడుదలవుతాయి. అయితే ఈ పరిణామాలన్నీ చూస్తుంటే మాత్రం వేసవిలో స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# తెలుగు రాష్ట్రాలకు హై స్పీడ్ బుల్లెట్ ట్రైన్స్

● 350 కి.మీ. వేగంతో దూసుకెళ్లనున్నరైళ్లు ● డీపీఆర్‌లు త్వరలో సిద్ధం చేస్తాం ● కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రైల్వే బడ్జెట్‌పై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రైల్వే అధికారులు, అన్ని రాష్ట్రాల మీడియాతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాజా రైల్వే బడ్జెట్ కేటాయింపులు, హైస్పీడ్--బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు, రాష్ట్రాల వారీగా అమలవుతున్న అభివృద్ధి పనులపై కీలక వివరాలు వెల్లడించారు. మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు ఈసారి రూ.7,611 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించారు. ఇది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌తో పోలిస్తే దాదాపు 9 రెట్లు ఎక్కువ అని ఆయన స్పష్టం చేశారు. తమిళనాడుతో పాటు దక్షిణ భారతాన్ని కలుపుతూ చెన్నై -- హైదరాబాద్, చెన్నై -- బెంగళూరు, హైదరాబాద్ -- బెంగళూరు మార్గాల్లో హైస్పీడ్ "డైమండ్ కారిడార్" ప్రాజెక్టు ప్రతిపాదనలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ఈ బడ్జెట్‌లో రూ. 10,134 కోట్లు కేటాయించామని మంత్రి తెలిపారు. ఏపీలో మొత్తం రూ. 92,649 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని అన్నారు. చెన్నై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ ఏపీకి కూడా ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్రం ఇప్పటికే 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు కలిగిన రాష్ట్రంగా నిలిచిందని గుర్తుచేశారు. అలాగే కలకత్తా -- చెన్నై మధ్య నాలుగు రైల్వే లైన్లు ఏర్పాటు పూర్తయ్యాయని వెల్లడించారు. తెలంగాణకు ఈసారి రూ. 5,454 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, రాష్ట్రంలో మొత్తం రూ. 48 వేల కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు, పుణె, చెన్నై మార్గాల్లో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయని చెప్పారు. అలాగే ముంబై -- హైదరాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ తమకు అనేక విలువైన అనుభవాలను అందించిందని అన్నారు.

కర్ణాటకకు రూ. 7,748 కోట్ల రైల్వే బడ్జెట్ కేటాయించామని, అక్కడ మొత్తం రూ. 52,950 కోట్ల విలువైన ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో బెంగళూరు నుంచి రెండు బుల్లెట్ ట్రైన్లు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే అమరావతి కూడా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో ఒక కీలక భాగంగా ఉండనుందని స్పష్టం చేశారు. ఇంకా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులపై కీలక ప్రకటనలు చేస్తూ.. రెండో దశలో దేశవ్యాప్తంగా 7 కొత్త బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు చేపట్టనున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ హైస్పీడ్ బుల్లెట్ ట్రైన్ల గరిష్ట వేగం 350 కి.మీ. ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు) త్వరలో సిద్ధం చేస్తామని స్పష్టం చేశారు.


**MUTHOOT FINCORP LTD. | బంగారం వేలం ప్రకటన**

**Regd. Office:** Muthoot Centre, TC No 27/3022, Punnen Road, Thiruvananthapuram, Kerala, India - 695001. CIN : U65929KL1997PLC011518, Ph: +91 471 4911400, 2331427.

దిగువ శాఖల నుండి up to 31-03-2025 & All other 6 months tenure gold loans up to 30-06-2025 and EMI gold loans due up to 31.12.2025.Also those gold loans where interest is due and not paid up to 31.12.2025 are also included in this auction. వరకు బంగారు నగలపై ఋణం తీసుకున్నవారందరికి ఈ నోటీసు మూలంగా తెలియజేయునది ఏమనగా తాకట్టు పెట్టిన నగలు విడిపించుకునే గడువు ముగిసినందువలన మరియు పలుసార్లు నోటీసులు పంపబడినా విడిపించుకోనందువలన తాకట్టు పెట్టబడిన ఆభరణాలు 19.02.2026 ఉ . 10. 00 గంటల నుండి వేలం వెయ్యబడతాయి.

**PRAKASAM DISTRICT - ADDANKI:** 2418000504, 2418000703, 2418000735, 2418000744, 2418000782, 2418001112, 2418001244, 2418001493, 2418001557, 2418001617, 2418001639, 2418001651, 2418001682, 2418001696, 2418001713, 2418001734, 2418001751, 2418001753, 2418001767, 2418001782, 2418001785, 2418001794, 2418001798, 2418001803, 2418001821, 2418001826, 2418001839, 2418001859, 2418001880, 2418001883, 2418001900, 2418001901, 2418001903, 2418001910, 2418001952, 2418001999, 2418002009, 2418002021, 2418002025, 2418002030, 2418002032, 2418002042, 2418002054, 2418002059, 2418002157, 2418002293, 2418002477, 241804745, 241805170. **CHIMAKURTHI:** 4092000645, 4092000646, 4092000654, 4092000655, 4092000665, 4092000669, 4092000695, 4092000745, 4092000796, 4092000870, 409202136. **CHIRALA:** 0441001240, 0441001468, 0441001501, 0441001582, 0441001671, 0441001733, 0441001786, 0441001835, 0441001860, 0441001873, 0441001878, 0441001889, 0441001948, 0441002035, 0441002184, 0441002204, 0441002253, 0441002987. **CHIRALA-ANDHRA RATNA ROAD:** 3746000713, 3746000953, 3746000994, 3746001036, 3746001107, 3746001125, 3746001126, 3746001175, 3746001193, 3746001205. **CHIRALA-HIGH SCHOOL ROAD:** 3747000461, 3747001047, 3747001171, 3747001204, 3747001208, 3747001362. **CUMBUM-GIDDALUR ROAD:** 3761000291, 3761000356, 3761000536, 3761000710, 3761000800, 3761001049, 3761001070, 3761001096, 3761001122, 3761001154, 3761001156, 3761001157, 3761001165, 3761001181, 3761001182, 3761001186, 3761001188, 3761001212, 3761001225, 3761001238, 3761001270, 3761001299, 3761001438, 376100295, 376100594, 376100611, 376102455. **DARSI-ANDHRAPRADESH:** 1982000427, 1982000433, 1982000988, 1982001004, 1982001005, 1982001050, 1982001058, 1982001144, 1982001197, 1982001202, 1982001203, 1982001247. **GIDDALUR:** 2136000803, 2136000925, 2136001083, 2136001227, 2136001238, 2136001257, 2136001301, 2136001332, 2136001341, 2136001374, 2136001379, 2136001416, 2136001426, 2136001430, 2136001444, 2136001689, 213600328, 213600640. **KANDUKUR:** 2001000151, 2001000219, 2001000295, 2001000319, 2001000650, 2001000667, 2001000688, 2001000698, 2001000755, 2001000781, 2001000826, 2001000935. **KANIGIRI:** 2222000552, 2222000879, 2222000889, 2222000898, 2222000899, 2222000969, 2222000989, 2222000995, 2222001011, 2222001016, 2222001020, 2222001025, 2222001026, 2222001028, 2222001039, 2222001052, 2222001054, 2222001073, 2222001094, 2222001105, 2222001151, 2222001192. **MARKAPUR-PRAKASAM:** 3844000792, 3844000845, 3844000884, 3844001259, 3844001560, 3844001561, 3844001588, 3844001589, 3844001593, 3844001603, 3844001619, 3844001644, 3844001654, 3844001655, 3844001668, 3844001669, 3844001687, 3844001699, 3844001702, 3844001721, 3844001762, 3844001764, 3844001767, 3844001769, 3844001788, 3844001791, 3844001806, 3844001809, 3844001818, 3844001819, 3844001834, 3844001836, 3844001846, 3844001852, 3844001853, 3844001862, 3844001928, 3844001941, 3844001947, 3844001975, 3844001987, 3844001993. **ONGOLE:** 0439000369, 0439000441, 0439000923, 0439001418, 0439001437, 0439001439, 0439001481, 0439001502, 0439001506, 0439001513, 0439001541, 0439001544, 0439001561, 0439001567, 0439001575, 0439001630, 0439001650, 0439001663, 0439001665, 0439001684, 0439001690, 0439001746, 0439001756, 0439001767, 0439001770, 0439001772, 0439001776, 0439001796, 0439001920, 0439002025. **PAMURU-ANDHRA PRADESH:** 1986000317, 1986000744, 1986000771, 1986000787, 1986000874, 1986001010, 1986001100. **PARCHUR:** 3357000107, 3357000438, 3357000543, 3357000665, 3357000667, 3357000672, 3357000700, 3357000716, 3357000720, 3357000734, 3357000751, 3357000783, 3357000800, 3357000806, 3357000814, 3357000836, 3357000871, 3357000873, 3357000889, 3357000890, 3357000895. **PODILI:** 2123000019, 2123000111, 2123000522, 2123000539, 2123000608, 2123000612, 2123000731, 2123000749, 2123000836, 2123000858, 2123000872, 2123000907, 2123000919, 2123000951, 2123000992, 2123001017, 2123001088, 2123001113, 2123001414. **SANTHAPETA-ONGOLE:** 3753000224, 3753000573, 3753000764, 3753000776, 3753000800, 3753000826, 3753000827, 3753000844, 3753000846, 3753000854, 3753000866, 3753000867, 3753000868, 3753000881, 3753000882, 3753000884, 3753000888, 3753000929, 3753000942, 3753000943, 3753001133, 3753001199. **SINGARAYAKONDA:** 4057000599, 4057001102, 4057001243, 405700146, 405700680, 405700685, 405700761, 405700772, 405700942, 405700946, 405700956, 405700957, 405701295, 405701345, 405701492, 405701568, 405701615, 405701683, 405701984. **TANGUTURU:** 3749000317, 3749000368, 3749000514, 3749000874, 3749000902, 3749000912, 3749000947, 3749000948, 3749000968, 3749000970, 3749000983, 3749001121, 3749001359, 374900462, 374902281. **ULAVAPADU:** 4188000100, 4188000161, 4188000338, 4188000406, 4188000589, 4188000613, 4188000618, 4188000638, 4188000700, 4188000897, 4188000917, 418801462. **VETAPALEM-PRAKASAM:** 3826001221, 3826001277, 3826001289, 3826001331, 3826001332, 3826001334, 3826001349, 3826001388, 3826001430, 3826001505, 3826001507, 3826001509, 3826001730, 3826001736, 3826002059.

**వేలం సంబంధిత శాఖలలో నిర్వహించబడుతుంది. ఒకవేళ ఏదైనా కారణాల వలన ఆరోజు వేలం ముగియనట్లయితే, 02.03.2026 ఉ. 10.00 గం.లకు PRAKASAM DISTRICT - ONGOLE: FIRST FLOOR, ONGOLE , 37/1/175/2 , KURNOOL ROAD ADDANKI BUSSTSND CENTER, OPPOSITECHUNDURI PETROL BUNK , ONGOLE, ANDHRA PRADESH , 523001 .. లో వేలం వెయ్యబడతాయి. వేలంలో పాల్గొనే వేలందారులు తమ ఫోటో ఐడి కార్డ్ ,పాన్ కార్డుని చూపించాలి. వేలం పాడినవారు నగదు మొత్తాన్ని RTGS ద్వారా కంపెనీ ఖాతాకు బదిలీ చెయ్యాలి**

**MUTHOOT FINCORP LTD**

# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## స్వల్ప వృద్ధి.. భారీ లక్ష్యాలు!

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026–27 ఆర్థిక సంవత్సరపు వార్షిక బడ్జెట్ మొత్తం పరిమాణం 53,47,315 కోట్ల రూపాయలుగా ఉంది. గత ఏడాది అంటే 2025–26 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ అంచనా వ్యయం 50,65,345 కోట్ల రూపాయలుగా ఉండగా, ప్రస్తుత బడ్జెట్ అంతకంటే 7.7 శాతం మేర పెరిగింది. ఈ పెరుగుదల గత కొన్ని ఏళ్లతో పోలిస్తే స్వల్పంగా ఉన్నప్పటికీ, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచేందుకు మరియు ద్రవ్యలోటును అదుపులో పెట్టేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చింది. గతేడాది 4.4 శాతంగా ఉన్న ద్రవ్యలోటును ఈ ఏడాది 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకోవడం ద్వారా ఆర్థిక క్రమశిక్షణపై దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం అంటే మౌలిక సదుపాయాల కల్పన కోసం కేటాయించిన నిధులు గత ఏడాది 11.21 లక్షల కోట్ల రూపాయల నుండి ఈ ఏడాది 12.22 లక్షల కోట్ల రూపాయలకు పెరిగాయి, ఇది సుమారు 9 శాతం వృద్ధిని సూచిస్తోంది. రంగాల వారీగా కేటాయింపులను పరిశీలిస్తే, మౌలిక సదు–పాయాల బలోపేతానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తూ రవాణా రంగానికి 5,98,520 కోట్ల రూపాయలను కేటాయించింది. దీని తరువాత దేశ రక్షణ రంగం కోసం 5,94,585 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 2,73,108 కోట్ల రూపాయలను, హోం శాఖ కార్యకలాపాల కోసం 2,55,234 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించింది. వ్యవసాయం మరియు దానికి అనుబంధ రంగాల అభివృద్ధి కోసం ఈసారి 1,62,671 కోట్ల రూపాయల నిధులను వెచ్చించనున్నారు. విద్యా రంగానికి 1,39,289 కోట్ల రూపాయలు, ఇంధన రంగానికి 1,09,029 కోట్ల రూపాయలు మరియు ప్రజారోగ్యం కోసం 1,04,599 కోట్ల రూపాయలను కేటాయిస్తూ ప్రభుత్వం తన ప్రాధాన్యతలను చాటిచెప్పింది. మరికొన్ని కీలక రంగాల నిధుల వివరాలను చూస్తే, పట్టణాభివృద్ధి కోసం 85,522 కోట్ల రూపాయలు, ఐటీ మరియు టెలికాం రంగాల కోసం 74,560 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. వాణిజ్యం మరియు పరిశ్రమల అభివృద్ధికి 70,296 కోట్ల రూపాయలు, సామాజిక సంక్షేమం కోసం 62,362 కోట్ల రూపాయలు మరియు శాస్త్రీయ విభాగాల పరిశోధనల కోసం 55,756 కోట్ల రూపాయలను కేటాయించారు. పన్ను పరిపాలన కోసం 45,500 కోట్ల రూపాయలు, విదేశీ వ్యవహారాల శాఖకు 22,119 కోట్ల రూపాయలు మరియు ఆర్థిక శాఖకు 20,649 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో ప్రతిపాదించారు. మొత్తంగా చూస్తే, గతేడాది కంటే బడ్జెట్ పరిమాణం పెరిగినప్పటికీ, వృద్ధి రేటు మాత్రం గతంతో పోలిస్తే తక్కువగానే ఉందని చెప్పవచ్చు.

కేంద్ర బడ్జెట్ రెండో భాగంలో ప్రభుత్వం ప్రకటించిన సంస్కరణలు– కొత్త పథకాలు దేశ అభివృద్ధి పథంలో కీలక పాత్ర పోషించనున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక వృద్ధిని వేగవంతం చేసే లక్ష్యంతో ప్రభుత్వం రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ అనే కొత్త విధానాన్ని ప్రకటించింది. ఇందులో భాగంగా బయోఫార్మా రంగం కోసం 10,000 కోట్ల రూపాయల భారీ నిధితో బయోఫార్మా శక్తి అనే సరికొత్త పథకాన్ని ప్రారంభించారు. ఇది ముఖ్యంగా మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణకు అవసరమైన ఔషధాల పరిశోధనలకు ఊతమిస్తుంది. అలాగే దేశంలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడానికి ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద భారీ కేటాయింపులు జరిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగానికి 40,000 కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా స్థానిక పరిశ్రమల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. యువతకు ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధిలో భాగంగా విద్యా రంగానికి సంబంధించి అనేక వినూత్న నిర్ణయాలు తీసుకున్నారు. యానిమేషన్ , విజువల్ ఎఫెక్ట్స్ రంగాల్లో శిక్షణ కోసం దేశవ్యాప్తంగా 15,000 పాఠశాలలు మరియు 500 కళాశాలల్లో ప్రత్యేక కంటెంట్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆడపిల్లల ఉన్నత చదువులకు ఆటంకం కలగకుండా ప్రతి జిల్లాలోనూ ఒక అత్యాధునిక బాలికల వసతి గృహాన్ని నిర్మించేందుకు నిధులు కేటాయించారు. అలాగే వచ్చే ఐదేళ్లలో ఒక లక్ష మంది అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేసేలా విద్యా సంస్థలను ఆధునీకరించనున్నారు. ఎంఎస్ఎంఈ రంగం అభివృద్ధి కోసం 10,000 కోట్ల రూపాయల వృద్ధి నిధిని మరియు ఆత్మనిర్భర్ భారత్ పథకం కింద మరో 2,000 కోట్ల రూపాయలను ప్రభుత్వం ప్రతిపాదించింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరియు మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం కొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు వెలువరించింది. గ్రామీణ ఉపాధిని మెరుగుపరిచేందుకు ప్రస్తుతం ఉన్న ఉపాధి హామీ పథకాన్ని మరింత పటిష్టం చేస్తూ సుమారు 95,000 కోట్ల రూపాయలను కేటాయించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద రాబోయే ఐదేళ్లలో 2 కోట్ల కొత్త ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రవాణా రంగంలో భాగంగా 300కు పైగా కొత్త వందే భారత్ మరియు అమృత్ భారత్ రైళ్లను ప్రకటించారు. అలాగే పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోని తీర ప్రాంతాల్లో గనుల కారిడార్లు మరియు కొత్త టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ప్రాధాన్యతనిచ్చారు. 200 పాత పారిశ్రామిక క్లస్టర్ల ఆధునీకరణకు కూడా ఈ బడ్జెట్‌లో నిధులను కేటాయించడం జరిగింది. బడ్జెట్‌లోని ప్రతికూల అంశాలను మరియు సవాళ్లను విశ్లేషిస్తే ప్రధానంగా మధ్యతరగతి ప్రజలు ఆశించిన స్థాయిలో ఆదాయపు పన్ను మినహాయింపులు లభించకపోవడం నిరాశ కలిగించే పరిణామం. పన్ను స్లాబులలో భారీ మార్పులు ఉంటాయని కోరుకున్న వేతన జీవులకు కేవలం ప్రామాణిక తగ్గింపు పెంపుతోనే సరిపెట్టడం వారిపై ద్రవ్యోల్బణ భారానికి తగిన ఉపశమనాన్ని ఇవ్వడం లేదని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. అలాగే బడ్జెట్ పరిమాణంలో వృద్ధి రేటు గత ఏడాదితో పోలిస్తే కేవలం ఏడు శాతానికి అటు ఇటుగా ఉండటం అనేది ఆర్థిక వ్యవస్థ విస్తరణ నెమ్మదించిందా అన్న అనుమానాలను రేకెత్తిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెంచేందుకు తగినంత ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలు లేదా తక్షణ ఉత్సాహక ప్యాకేజీలు లేకపోవడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడం సవాలుగా మారే అవకాశం ఉంది. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి సంబంధించి కేటాయింపులు ఉన్నప్పటికీ ఉపాధి కల్పనలో కీలకమైన ఉత్పాదక రంగంలో తక్షణ మార్పులు తీసుకువచ్చే గట్టి హామీలు లోపించాయని విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యా మరియు ఆరోగ్య రంగాలకు చేసిన కేటాయింపులు మొత్తం బడ్జెట్‌లో చాలా స్వల్ప శాతంగానే మిగిలిపోయాయి మరియు జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఈ నిధులు సరిపోవనే వాదన ఉంది. ద్రవ్యలోటును తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సామాజిక సంక్షేమ పథకాలపై వ్యయాన్ని నియంత్రించడం వల్ల అణగారిన వర్గాలకు అందే ప్రయోజనాలపై ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఆహార మరియు ఎరువుల రాయితీలలో కోత విధించడం వల్ల భవిష్యత్తులో సామాన్యులపై నిత్యావసర వస్తువుల ధరల భారం పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయించినప్పటికీ ఆయా ప్రాజెక్టులు పూర్తి కావడానికి పట్టే సమయం వల్ల తక్షణ ప్రయోజనాలు ప్రజలకు అందడం లేదు. ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంలో ఇంకా ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్న తరుణంలో ప్రభుత్వం కేవలం ప్రభుత్వ వ్యయంపైనే ఆధారపడటం దీర్ఘకాలంలో ఆర్థిక భారాన్ని పెంచవచ్చు. దేశ రక్షణ రంగానికి మరియు వడ్డీ చెల్లింపులకే బడ్జెట్‌లో సింహభాగం ఖర్చవుతుండటంతో ఇతర అభివృద్ధి రంగాలకు నిధుల కొరత ఏర్పడుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు మరియు ప్రపంచ ఆర్థిక మందగమనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ బడ్జెట్ అంచనాలు వాస్తవ రూపం దాల్చడంపై ఆర్థిక వేత్తలు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే బడ్జెట్ పరిమాణంలో వృద్ధి స్వల్పంగా ఉన్నప్పటికీ, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూనే ద్రవ్యలోటును అదుపులో ఉంచాలనే ప్రభుత్వ నిర్ణయం దేశ ఆర్థిక క్రమశిక్షణను ప్రతిబింబిస్తోంది. అయితే, సామాన్యులపై ద్రవ్యోల్బణ భారం, నిరుద్యోగ సమస్యకు తక్షణ పరిష్కారాలు మరియు సామాజిక రంగ కేటాయింపుల్లో ఉన్న లోపాలు ఈ బడ్జెట్‌లోని ప్రధాన సవాళ్లుగా మిగిలిపోయాయి.

# ఆదాయ వనరుల వేట మొదలెట్టాలి

■ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా భారత్ ఎదగాలనే బలమైన ఆకాంక్ష ■ కేవలం సంప్రదాయ పన్ను వసూళ్లు వ్యయాలపై ఆధారపడటం వల్లే వృద్ధి మందగమనం ■ విదేశీ పెట్టుబడుల ఆకర్షణ నుండి డిజిటల్ అసెట్స్ క్రమబద్ధీకరణ నిత్యకృత్యం ■ దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే ఎగుమతులకు ప్రోత్సాహం ■ రూపాయి విలువ క్షీణించడం వల్లే అదుపు తప్పుతున్న ద్రవ్యోల్బణం



తేజస్విని
హైదరాబాద్

భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలనే బలమైన ఆకాంక్షతో ముందుకు సాగుతోంది. అయితే, 2026 కేంద్ర బడ్జెట్ గణాంకాలను పరిశీలిస్తే, జాతీయ ఆదాయ వృద్ధి రేటు గత ఏడాదితో పోలిస్తే 10 శాతం కంటే తక్కువగా (సుమారు 7.7 శాతం) నమోదవ్వడం గమనార్హం. కేవలం సంప్రదాయ పన్ను వసూళ్లు మరియు ప్రభుత్వ వ్యయాలపైనే ఆధారపడటం వల్ల ఈ వృద్ధి మందగిస్తోందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న ప్రపంచ ఆర్థిక ముఖచిత్రంలో, ఇతర అగ్రదేశాలతో పోటీ పడాలంటే మనం పాత పద్ధతులను వీడి, విప్లవాత్మకమైన ఆదాయ వనరులను సృష్టించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. విదేశీ పెట్టుబడుల ఆకర్షణ నుండి డిజిటల్ అసెట్స్ క్రమబద్ధీకరణ వరకు, దేశీయ పొదుపును పెట్టుబడిగా మార్చడం నుండి ఎగుమతులను ప్రోత్సహించడం వరకు ప్రతి అంశం ఇప్పుడు దేశ ఆర్థిక భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపుగా మారింది.

**ఆదాయపుష్టి లేకపోతే అధో:గతే:** ప్రస్తుత తరుణంలో జాతీయ ఆదాయాన్ని పెంచుకోవడం అనేది కేవలం ఒక ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదు, అది దేశ సార్వభౌమత్వానికి మరియు సామాజిక స్థిరత్వానికి అత్యంత అవసరమైన రక్షణ కవచం. పెరుగుతున్న జనాభా అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పన మరియు మారుతున్న అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వం వద్ద తగినంత నిధుల లభ్యత ఉండటం అనివార్యం. ఆదాయ వృద్ధి 10 శాతం కంటే తక్కువగా ఉంటే, అది దేశాన్ని మధ్య ఆదాయ ఉచ్చు లోకి నెట్టే ప్రమాదం ఉంది, దీనివల్ల నిరుద్యోగం పెరగడమే కాకుండా రూపాయి విలువ క్షీణించి ద్రవ్యోల్బణం అదుపు తప్పుతుంది. అందుకే, అప్పుల భారాన్ని తగ్గించుకుంటూనే సొంతంగా ఆదాయ వనరులను సృష్టించుకోవడం ఇప్పుడు అత్యవసరమైంది. మన ఆదాయ మార్గాలను వైవిధ్యీకరించడంలో మనం చూపే వేగమే, రాబోయే దశాబ్దంలో భారతదేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు నాయకత్వం వహిస్తుందా లేదా అనేది నిర్ణయిస్తుంది.

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు :** ఐబీఈఎఫ్ గణాంకాల ప్రకారం, భారతదేశం 2024–25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 81.04 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించగా, ఇది చైనా సాధించిన 114 నుండి 160 బిలియన్ డాలర్ల ప్రవాహం కంటే తక్కువగానే ఉంది. సేవలు మరియు కంప్యూటర్ రంగాల్లో 16 శాతం వృద్ధి కనిపిస్తున్నప్పటికీ, తయారీ రంగం మరియు గ్రామీణ ఉపాధి ఆశించిన స్థాయిలో పుంజుకోలేదు. గృహస్థులపై పన్ను భారం జీడీపీలో 3.89 శాతానికి పెరగడం మరియు కార్పొరేట్ పన్ను వాటా 3.02 శాతానికి తగ్గడం వల్ల వినియోగం నెమ్మదించి, జాతీయ ఆదాయ వృద్ధి కుంటుపడింది. జాతీయ ఆదాయాన్ని మరియు విదేశీ పెట్టుబడులను పెంచడానికి విప్లవాత్మక సంస్కరణలు చేపట్టాలి. ముందుగా, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహాన్ని ఏడాదికి 150 బిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడానికి పన్ను స్థిరత్వంపై కనీసం పది ఏళ్ల పాటు స్పష్టమైన గ్యారెంటీ ఇవ్వాలి.

పెట్టుబడులను పెంచడానికి దేశంలో పాలసీ స్టెబిలిటీ లేదా విధానపరమైన స్థిరత్వం రావాలి. విదేశీ కంపెనీలు పెట్టుబడి పెట్టిన తర్వాత పన్ను నిబంధనలు మార్చబోమని కనీసం 10–15 ఏళ్ల గ్యారెంటీ ఇవ్వాలి. భూసేకరణ ప్రక్రియను సులభతరం చేస్తూ, పారిశ్రామిక క్లస్టర్లను 99 ఏళ్ల దీర్ఘకాలిక లీజుకు అందించడం ద్వారా కంపెనీల ప్రాథమిక వ్యయాన్ని తగ్గించవచ్చు. వివాద పరిష్కారానికి అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రాలను బలోపేతం చేసి, ఆరు నెలల కాల పరిమితిలో వాణిజ్య సమస్యలను పరిష్కరించాలి. సింగపూర్ లాంటి దేశాలు తమ జీడీపీలో సింహభాగాన్ని ఎఫ్‌డీఐల ద్వారానే సాధిస్తున్నాయి; అదే బాటలో భారత్ కూడా రక్షణ మరియు భీమా వంటి రంగాల్లో 100 శాతం పెట్టుబడులను ప్రోత్సహిస్తూ, ఎగుమతి లాభాలను తిరిగి దేశంలోనే పెట్టుబడిగా పెట్టేలా ప్రోత్సాహకాలు అందించాలి.

**క్రిప్టో కరెన్సీ సంస్కరణలు :** డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో క్రిప్టో కరెన్సీ ఒక అనివార్య భాగం అవుతోంది. సింగపూర్ మరియు థాయిలాండ్ వంటి దేశాలు క్రిప్టోను నిషేధించకుండా, వాటిపై పారదర్శకమైన నియంత్రణలను తెచ్చి గ్లోబల్ డిజిటల్ హబ్‌లుగా మారాయి. థాయిలాండ్ ఇటీవల క్రిప్టో లాభాలపై పన్ను మినహాయింపులను ప్రకటించగా, సింగపూర్ తన పటిష్టమైన చట్టాల ద్వారా ప్రపంచ క్రిప్టో ఎక్స్ఛేంజీలను ఆకర్షించింది. అమెరికాలో క్రిప్టోను ఒక ఆస్తిగా పరిగణిస్తూ పన్నులు విధిస్తున్నారు, ఇది అక్కడ బిలియన్ డాలర్ల మార్కెట్ సృష్టించింది. పాకిస్థాన్ వంటి దేశాలు కూడా ప్రస్తుతం క్రిప్టో క్రమబద్ధీకరణపై చర్చిస్తున్నాయి. భారతదేశం ప్రస్తుతం విధిస్తున్న 30 శాతం అధిక పన్ను మరియు ప్రతి లావాదేవీపై 1 శాతం టీడీఎస్ వల్ల ప్రతిభావంతులైన యువత మరియు పెట్టుబడులు దుబాయ్ వంటి దేశాలకు తరలిపోతున్నాయి. జాతీయ ఆదాయాన్ని పెంచడానికి భారతదేశం క్రిప్టో పన్నులను హేతుబద్ధీ
భారతదేశం--యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక దౌత్యంలో ఒక చారిత్రాత్మక మైలురాయి.
కరించాలి. 30 శాతం పన్నును తగ్గించి, సాధారణ ఆదాయపు పన్ను స్లాబుల పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఎక్కువ మంది స్వచ్ఛందంగా పన్ను చెల్లించేలా ప్రోత్సహించవచ్చు. క్రిప్టో లావాదేవీల ద్వారా వచ్చే ఆదాయంపై పారదర్శకత పెంచడానికి బ్లాక్‌చైన్ నిపుణులతో కూడిన నియంత్రణ మండలిని ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఫిన్‌టెక్ రంగంలో విదేశీ పెట్టుబడులు పెరగడమే కాకుండా, వెబ్ 3.0 వంటి అధునాతన సాంకేతికతల్లో భారత్ ప్రపంచ నాయకుడిగా ఎదిగే అవకాశం ఉంటుంది. డిజిటల్ ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు మళ్లించడం ద్వారా దేశ ఆర్థిక వృద్ధిని 10 శాతం కంటే పైకి తీసుకెళ్లవచ్చు.

**ప్రవాస భారతీయుల హోదా –పెట్టుబడి సంస్కరణలు :** ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తి ప్రవాస భారతీయుడి హోదా పొందాలంటే ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 182 రోజులు విదేశాలలో నివసించాలి. అయితే, మారుతున్న ప్రపంచీకరణ మరియు ఉద్యోగ పరిస్థితుల దృష్ట్యా, ఈ పరిమితిని 90 రోజులకు తగ్గించాలనే ప్రతిపాదన చాలా కీలకమైనది. దీనివల్ల విదేశాల్లో తక్కువ కాలం పనిచేసే నిపుణులు, వ్యాపారవేత్తలు సులభంగా ప్రవాస హోదాను పొందే అవకాశం ఉంటుంది. ఈ మార్పు వల్ల వారు భారతదేశంలో సంపాదించే విదేశీ ఆదాయంపై పన్ను మినహాయింపులు లభిస్తాయి, తద్వారా వారు తమ సంపాదనను భారత్‌లోకి తరలించడానికి మరింత ఆసక్తి చూపుతారు. ఇది దేశ విదేశీ మారక నిల్వలను పెంచడమే కాకుండా, రూపాయి విలువను స్థిరీకరించడానికి తోడ్పడుతుంది. ప్రవాస భారతీయులను కేవలం డబ్బు పంపే వారిగా కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములుగా మార్చేలా పెట్టుబడి విధానాలను రూపొందించాలి. సింగపూర్ మరియు దుబాయ్ వంటి దేశాలు తమ ప్రవాస పౌరుల కోసం ప్రత్యేక ఇన్వెస్ట్‌మెంట్ ఛానల్స్‌ను ఏర్పాటు చేశాయి. భారతదేశం కూడా ప్రవాస భారతీయుల కోసం ప్రత్యేక బాండ్లను ప్రవేశపెట్టి, వాటిపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో పాటు పూర్తి పన్ను మినహాయింపు ఇవ్వాలి. వారు భారతదేశంలో స్టార్టప్‌లు లేదా చిన్న తరహా పరిశ్రమలు స్థాపించినప్పుడు, స్థానిక నిబంధనల నుండి వారికి కొంత వెసులుబాటు కల్పించాలి. దీనివల్ల కేవలం నిధులు రావడమే కాకుండా, విదేశాలలో వారు నేర్చుకున్న ఆధునిక సాంకేతికత మరియు పని సంస్కృతి కూడా దేశీయ పరిశ్రమలకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే అత్యధికంగా రెమిటెన్స్ (విదేశాల నుండి వచ్చే సొమ్ము) పొందుతున్న దేశం. ఏటా సుమారు 100 నుండి 110 బిలియన్ డాలర్ల నిధులు ప్రవాసుల ద్వారా దేశంలోకి వస్తున్నాయి. చైనా సుమారు 50 బిలియన్ డాలర్లు, మెక్సికో 60 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను పొందుతున్నాయి. ప్రవాస హోదా కాలపరిమితిని 90 రోజులకు తగ్గించడం ద్వారా ఈ నిధుల ప్రవాహాన్ని మరింత పెంచవచ్చు. అలాగే, ప్రవాస భారతీయులు భారతదేశంలో కొనుగోలు చేసే ఆస్తులపై లేదా చేసే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును హేతుబద్ధీకరించాలి. వారు తమ కుటుంబాల కోసం చేసే ఖర్చులను కూడా పన్ను మినహాయింపుల పరిధిలోకి తెస్తే, అది దేశీయ వినియోగాన్ని పెంచి జాతీయ ఆదాయ వృద్ధిని 10 శాతం వైపు నడిపిస్తుంది.

**ఆర్‌బీఐ బాండ్ల ఆధునీకరణ –దేశీయ మూలధనం :** ప్రభుత్వం కేవలం విదేశీ అప్పులపై లేదా కార్పొరేట్ పన్నులపై ఆధారపడకుండా, దేశీయ పొదుపును పెట్టుబడిగా మార్చుకోవాలి. ఆర్‌బీఐ బాండ్ల నిబంధనలలో మార్పులు చేసి, సామా న్యులకు కూడా ఇవి సులభంగా అందుబాటులో ఉండేలా చేయాలి. ప్రస్తుత బ్యాంక్ వడ్డీ రేట్ల కంటే మెరుగైన వడ్డీని మరియు ఆదాయపు పన్ను మినహాయింపులను ఈ బాండ్లకు కల్పించాలి.దీనివల్ల ప్రజల దగ్గర ఉన్న నిరుపయోగమైన నగదు ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లోకి వస్తుంది. విదేశీ రుణాలపై వడ్డీ భారం తగ్గడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ఊరట లభిస్తుంది. అంతేకాకుండా, ఈ బాండ్ల ద్వారా సేకరించిన నిధులను కేవలం ఖర్చుల కోసం కాకుండా, రాబడిని ఇచ్చే రైల్వే లేదా ఇంధన ప్రాజెక్టుల్లో పెట్టడం ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరుతుంది.

**ఎగుమతి ఆదాయం సంస్కరణలు :** ఎగుమతులపై పన్నులను పూర్తిగా తొలగించడం ద్వారా భారతీయ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లో పోటీపడగలవు. ప్రస్తుతం విదేశీ కంపెనీలు మన దేశంలో ఉత్పత్తి చేసి విదేశాలకు పంపేటప్పుడు ఎదుర్కొంటున్న అధిక పన్ను భారం వారిని వెనక్కి నెడుతోంది. ఎగుమతుల ద్వారా వచ్చే లాభాలలో కనీసం 25 నుండి 30 శాతాన్ని తిరిగి దేశంలోనే ఎఫ్‌డీఐలుగా పెట్టుబడి పెట్టేలా ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పన్ను వసూలు చేయడం కంటే, ఆ డబ్బును తిరిగి పరిశ్రమల విస్తరణలో పెట్టడం వల్ల ఎక్కువ ఉపాధి మరియు ఆదాయం లభిస్తుంది. నాణ్యత ప్రమాణాలను పెంచి, మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు ప్రపంచ బ్రాండింగ్ కల్పించాలి. ఎగుమతి దారులకు లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించడానికి ప్రత్యేక కారిడార్లు నిర్మించడం ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని భారీగా ఆర్జించవచ్చు.

**ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తుల నగదీకరణ –వ్యూహాత్మక విక్రయం:** ప్రభుత్వ [illegible]
శాతం వరకు ఉన్న టారిఫ్‌లను తొలగిస్తుంది. ఈ ఒప్పందం కార్మికులు,
వచ్చు. రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, మరియు భారీ గిడ్డంగులను ప్రైవేట్ సంస్థలకు దీర్ఘకాలిక లీజుకు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ముందస్తు ఆదాయాన్ని పొందవచ్చు. దీనివల్ల ప్రభుత్వానికి నిర్వహణ ఖర్చులు తగ్గడమే కాకుండా, ఆ ఆస్తుల నుండి వచ్చే అద్దె లేదా లాభాల వాటా నేరుగా ఖజానాకు చేరుతుంది. కేవలం విక్రయించడమే కాకుండా, లాభదాయకమైన పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో ప్రభుత్వ వాటాను వ్యూహాత్మకంగా ఉపసంహరించుకోవడం ద్వారా వచ్చే నిధులను కొత్త ఆదాయ వనరులను సృష్టించే ప్రాజెక్టుల లో తిరిగి పెట్టుబడి పెట్టవచ్చు.

**కార్పొరేట్ పన్ను ఎగవేత నియంత్రణ :** కృత్రిమ మేధస్సు మరియు బ్లాక్‌చైన్ ఆధారిత ఫోరెన్సిక్ ఆడిటింగ్ వ్యవస్థను పన్ను విభాగంలో ప్రవేశపెట్టడం ద్వారా, పెద్ద కంపెనీలు చేసే పన్ను ఎగవేతను అరికట్టవచ్చు. కంపెనీలు తమ లాభాలను తక్కువ పన్ను ఉన్న దేశాలకు మళ్లించే ప్రక్రియను గుర్తించి, అక్కడ పన్ను వసూలు చేయడం ద్వారా జాతీయ ఆదాయాన్ని 20 నుండి 30 శాతం వరకు వృద్ధి చేయవచ్చు. ఎటువంటి కొత్త పన్నులు విధించకుండానే, ప్రస్తుతం ఉన్న లీకేజీలను అరికట్టడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు సమకూరుతాయి. పన్ను వసూలు ప్రక్రియను మరింత డిజిటలైజ్ చేయడం వల్ల పారదర్శకత పెరిగి ఆదాయం పెరుగుతుంది.

**గ్రీన్ క్రెడిట్– కార్బన్ ట్యాక్స్ :** కాలుష్యాన్ని ఎక్కువగా విడుదల చేసే పరిశ్రమలపై కార్బన్ ట్యాక్స్ విధించడం ద్వారా ప్రభుత్వం కొత్త ఆదాయ మార్గాన్ని సృష్టించుకోవచ్చు. అదే సమయంలో, గ్రీన్ క్రెడిట్ ట్రేడింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా అంతర్జాతీయ మార్కెట్లో వీటిని విక్రయించి విదేశీ నిధులను ఆకర్షించవచ్చు. ఐరోపా దేశాలు ఇప్పటికే ఈ విధానం ద్వారా బిలియన్ల కొద్దీ ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి, భారత్ కూడా ఆ దిశగా అడుగులు వేయాలి. ఇది కేవలం పర్యావరణానికే కాకుండా, దేశ ఆదాయాన్ని పెంచే ఒక ఆధునిక ఆర్థిక సాధనంగా మారుతుంది. పర్యావరణ హితమైన ఉత్పత్తులపై రాయితీలు ఇస్తూనే, కాలుష్య కారక పరిశ్రమల నుండి వచ్చే పన్ను దేశ ఆదాయానికి ప్రధాన వనరు గా మారుతుంది.

**సహజ వనరుల పారదర్శక వేలం :** బొగ్గు, ఖనిజాలు మరియు స్పెక్ట్రమ్ వంటి సహజ వనరుల వేలం ప్రక్రియను మరింత పారదర్శకంగా మార్చడం ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాయల్టీ ఆదాయాన్ని పెంచవచ్చు. గనుల కేటాయింపులో అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా రాయల్టీ రేట్లను సవరించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల అదనపు ఆదాయం లభిస్తుంది. గనుల తవ్వకంలో ఆధునిక సాంకేతికతను వాడటం ద్వారా ఉత్పత్తిని పెంచి, తద్వారా వచ్చే ఎగుమతి ఆదాయాన్ని వృద్ధి చేయవచ్చు. సహజ వనరుల నిర్వహణలో లీకేజీలను అరికట్టడం వల్ల జాతీయ ఆదాయం సుస్థిరంగా పెరుగుతుంది.

**డిజిటల్ సేవలపై లెవీ –డేటా ఎకానమీ:** భారతదేశం నుండి డేటాను సేకరించి విదేశాల్లో లాభాలు ఆర్జిస్తున్న అంతర్జాతీయ టెక్ దిగ్గజాలపై డిజిటల్ సర్వీసెస్ టాక్స్ లేదా ఈక్వలైజేషన్ లెవీని శాస్త్రీయంగా అమలు చేయాలి. మన దేశం అందిస్తున్న భారీ డేటా వనరులను వాడుకుంటున్నందుకు ఆయా సంస్థల నుండి పన్ను వసూలు చేయడం ద్వారా కొత్త ఆదాయ మార్గం ఏర్పడుతుంది. అలాగే, ప్రభుత్వం వద్ద ఉన్న వ్యక్తిగత డేటా కాని గణాంకాలను పరిశోధన సంస్థలకు రుసుముతో అందుబాటులోకి తేవడం ద్వారా కూడా ప్రభుత్వం నిరంతర ఆదాయాన్ని పొందవచ్చు. ఇది డిజిటల్ యుగంలో దేశ ఆదాయాన్ని పెంచే అత్యంత శక్తివంతమైన మార్గంగా మారుతుంది.చైనా ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చిన డెంగ్ జియావోపింగ్ ఒకప్పుడు చెప్పినట్లు, పిల్లి నలుపా లేక తెలుపా అన్నది ముఖ్యం కాదు, అది ఎలుకను పట్టుకుంటోందా లేదా అన్నదే ముఖ్యం. అంటే, ఒక దేశ ఆర్థిక విధానం ప్రభుత్వానిదా లేక ప్రైవేటుదా అన్న సిద్ధాంతాల కంటే, అది ప్రజలకు ఉద్యోగాలను ఇస్తోందా, పెట్టుబడులను ఆకర్షిస్తోందా మరియు సంపదను సృష్టిస్తోందా అనేదే అసలైన కొలమానం. మనం ఇంకా త్రేతాయుగం లేదా ద్వాపరయుగం నాటి పాతకాలపు ఆలోచనలకు, సంప్రదాయ పద్ధతులకు కట్టుబడి ఉండకూడదు. నేటి ఆధునిక కాలంలో ఆర్థిక వృద్ధే దేశానికి అసలైన బలం.ప్రస్తుత 2026 బడ్జెట్ సామాన్య మానవుడి ఆశలను పూర్తిగా అందుకోలేకపోయిందనే అభిప్రాయం మెజారిటీ ప్రజల్లో వ్యక్తమవుతోంది. జాతీయ ఆదాయం 10 శాతం కంటే తక్కువగా ఉండటం ఒక హెచ్చరిక లాంటిది. పైన చర్చించిన ఎఫ్‌డీఐ , క్రిప్టో సంస్కరణలు, ఆర్‌బీఐ బాండ్లు మరియు ఎగుమతి రాయితీలు వంటి చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టకపోతే, ఆదాయం పెరగక దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఆదాయ వనరులు పెరగకపోతే, అభివృద్ధి కుంటుపడి అది భారతదేశ భవిష్యత్తుకే ప్రమాదకరంగా మారుతుంది. కాబట్టి, కాలం చెల్లిన విధానాలను పక్కన పెట్టి, దేశ హితమే పరమావధిగా విప్లవాత్మకమైన ఆర్థిక మార్పులకు శ్రీకారం చుట్టాల్సిన సమయం ఆసన్నమైంది.ఇలా కాకుండా మనం ఇంకా త్రేతాయుగం,ద్వాపరయుగం నాటి సిద్ధాంతాలకే పరిమితం అయితే,దేశ [illegible] అభివృద్ధి చెందిన దేశాలతో మాత్రమే వాణిజ్య ఒప్పం దాలను కుదుర్చుకుంది. భారతదేశ ప్రయోజనాల కంటే ఎక్కువగా ఆశించి, మనతో పోటీపడే ఆర్థిక వ్యవస్థలతో

# భారత్-ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం: నవ భారత ఆర్థిక ప్రగతికి దిక్సూచి



పీయూష్ గోయల్
కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి

■ ప్రధానమంత్రి ఆర్థిక దౌత్యంలో ఒక చారిత్రాత్మక మైలురాయి ■ భారతదేశ యువతకు, రైతులకు విస్తృత అవకాశాలకు ఛాన్స్ ■ ప్రపంచ వాణిజ్యంలో కీలక సరఫరాదారుగా భారత్ మరింత బలోపేతం ■ కృత్రిమ మేధ, రక్షణ, సెమీకండక్టర్ల వంటి కీలక రంగాలలో సహకారం ■ ప్రతి ప్రాంతానికి, ప్రతి పౌరుడికి, పేద వర్గాలకు ప్రయోజనం

ఇది లక్షలాది ఉద్యోగాలను సృష్టిస్తుంది, భారతదేశ యువతకు, రైతులకు విస్తృత అవకాశాలను కల్పిస్తుంది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాలుగో వంతు వాటా కలిగిన దాదాపు 200 కోట్ల మంది ప్రజలకు సంపదను సృష్టిస్తుంది.

ప్రపంచంలోని రెండో, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య జరిగిన ఈ ఒప్పందం, ఇప్పటివరకు కుదిరిన అతిపెద్ద వాణిజ్య ఒప్పందాలలో ఒకటి. నిజానికి, ఇది ఒక వాణిజ్య ఒప్పందం కంటే చాలా ఎక్కువ. ఇది కృత్రిమ మేధ, రక్షణ, సెమీకండక్టర్ల వంటి కీలక రంగాలలో సహకారాన్ని పెంపొందించే సమగ్ర భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతదేశంలోని ప్రతి ప్రాంతానికి, ప్రతి పౌరుడికి, ముఖ్యంగా పేద వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నిబంధనల ఆధారిత వాణిజ్యం, ఆర్థిక విధానాలలో స్థిరత్వాన్ని అందిస్తుంది. దీనివల్ల స్వదేశీ, విదేశీ పెట్టుబడులకు భారత్ మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఇది చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లు, కార్మికులకు అనేక అవకాశాలను సృష్టిస్తుంది.ప్రధాని మోదీ చేసిన ఈ ప్రకటనను ప్రపంచం ప్రశంసిస్తూ, దీనిని "అన్ని ఒప్పందాలకూ తల్లి" అని పిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి నెలకొన్న సమయంలో ఇది స్థిరత్వాన్ని బలోపేతం చేస్తుంది. ఈ ఒప్పందం భారతదేశం, యూరోపియన్ యూనియన్‌లను బహిరంగ మార్కెట్లు, అంచనా వేయదగిన విధానాలు, సమగ్ర వృద్ధికి కట్టుబడిన విశ్వసనీయ భాగస్వాములుగా నిలబెడుతుంది. భారతదేశం తన ఎగుమతులలో వాణిజ్య విలువ పరంగా 99 శాతానికిపైగా యూరోపియన్ యూనియన్‌కు అపూర్వమైన మార్కెట్ అవకాశాలను పొందింది. ఇది మేక్ ఇన్ ఇండియా చొరవను బలంగా ప్రోత్సహిస్తుంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం వస్త్రాలు, దుస్తులు, తోలు, పాదరక్షలు, సముద్ర ఉత్పత్తులు, రత్నాలు, ఆభరణాలు, హస్తకళలు, ఇంజనీరింగ్ వస్తువు

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

చేతివృ త్తుల వారు, మహిళలు, యువత, ఎంఎస్ఎంఈలకు సాధికారతను కల్పిస్తుంది. అదే సమయంలో భారతీయ వ్యాపారాలను ప్రపంచ విలువ గొలుసులలో మరింత లోతుగా అనుసంధానిస్తుంది. ప్రపంచ వాణిజ్యంలో కీలక సరఫరాదారుగా భారత్ పాత్రను బలోపేతం చేస్తుంది.

ఈ ఒప్పందం వ్యాపారవేత్తలు, నిపుణుల రాకపోకలను సులభతరం చేస్తుంది. విద్య, సమాచార సాంకేతికత, ఆర్థిక సేవలు, కంప్యూటర్ల వంటి సేవా రంగాలలో కొత్త అవకాశాలను తెరుస్తుంది. ఈ కట్టుబాట్లు అధిక–విలువైన ఉపాధి అవకాశాలకున్న అడ్డంకులను తొలగిస్తుంది. ప్రతిభ, ఆవిష్కరణలు, స్థిరమైన ఆర్థిక వృద్ధికి ప్రపంచ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయి. వాణిజ్య ఒప్పందాలు పేదల జీవితాలను మెరుగుపరచేందుకు మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విస్తృత వ్యూహంలో భాగం. మొదట వినూత్న సంస్కరణలు, ఆలోచ నాత్మక ఆర్థిక నిర్వహణ ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, ఆపై అభివృద్ధి చెందినఆర్థిక వ్యవస్థలతో పరస్పర ప్రయోజనకర ఒప్పందం లక్ష్యంతో చర్చలు జరపడం. ఈ విధానం భారత్ తన సాపేక్ష ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి, శ్రమతో కూడిన రంగాల వృద్ధికి కీలకమైన మార్కెట్లను పొందడానికి సహాయపడుతుంది, అదే సమయంలో వ్యవసాయం, పాడి వంటి సున్నితమైన రంగాలను కాపాడుతుంది.

అభివృద్ధి చెందిన దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా భారతదేశ పరిశ్రమలకు ఆరోగ్యకరమైన పోటీతత్వం, వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఉత్పత్తులు అందుతాయి. యూపీఏ ప్రభుత్వం నిర్లక్ష్యంగా తెరచి ఉంచిన భారత మార్కెట్‌లా కాకుండా, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కుదు–ర్చుకున్న ఒప్పందాలతో సుంకాలు క్రమంగా తగ్గుతున్నాయి. అలాగే నాణ్యతను, పోటీతత్వాన్ని మెరుగుపరచుకునేందుకు పరిశ్రమలకు విధానపరమైన మద్దతుతో పాటు తగిన సమయాన్ని కూడా ఈ ప్రభుత్వం కల్పిస్తుంది.

అధిక నాణ్యతగల ఉత్పత్తులను పోటీ ధరలకు సరఫరా చేయడమే ప్రధానమంత్రి 'వికసిత్ భారత్ 2047' దార్శనికతకు అత్యంత ముఖ్యం. ఈ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ.. "రండి, ఈ సంవత్సరం మన శక్తి మేరకు నాణ్యతకు ప్రాధాన్యతనిద్దాం. నాణ్యత, నాణ్యత, నాణ్యత మాత్రమే మన ఏకైక మంత్రం కావాలి. నిన్నటి కంటే నేడు ఇంకా మెరుగైన నాణ్యత ఉండాలి. మనం తయారు చేసే ప్రతి వస్తువులోనూ నాణ్యతను పెంపొందించుకోవాలని సంకల్పించుకుందాం" అని ప్రధానమంత్రి గత వారం పిలుపునిచ్చారు.

భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధాని మోదీ దార్శనికతకు అనుగుణంగా ఉంది. ఇది ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక చైతన్యవంతమైన, విశ్వసనీయమైన భాగస్వామిగా నిలబెట్టడమే కాకుండా, ఇరు పక్షాల సమ్మిళిత, స్థితిస్థాపక, భవిష్యత్తు అవసరాలకు తగ్గ వృద్ధికి పునాది వేసింది. మోదీ ప్రభుత్వం భారతదేశంలోని ప్రధాన ఉపాధి సృష్టి రంగాలైన వస్త్రాలు,



ఒప్పందాలు కుదుర్చుకున్న యూపీఏ పాలనకు ఇది పూర్తి విరుద్ధం.

అంతేకాకుండా, వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసే ముందు యూపీఏ ప్రభుత్వం వాటాదారులతో అర్థవంతమైన సంప్రదింపులు జరిపినట్లు ఎటువంటి ఆధారాలు లేవు. దీనికి భిన్నంగా, మోదీ ప్రభుత్వం ఆర్థికవేత్తలు, పరిశ్రమ సంస్థలు, నిపుణులు మరియు వివిధ ప్రభుత్వ విభాగాలతో విస్తృతంగా చర్చించిన తర్వాతే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. ఫలితంగా, ఈ ఒప్పందాలు పరిశ్రమ వర్గాల నుంచి విస్తృత ప్రశంసలు అందుకున్నాయి. ఇవి ఇరువైపులా నూతన అవకాశాలను సృష్టిస్తూ, భారతదేశంలోని శ్రమ–ఆధారిత రంగాలకు అంతర్జాతీయ అవకాశాలను విస్తరించాయి. ఈ ఒప్పందాలు 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే ప్రయాణాన్ని వేగవంతం చేశాయి.

యూపీఏ హయాంలో మందగించిన ఆర్థిక వృద్ధి, అధిక ద్రవ్యోల్బణం, నిరాశాజనక వ్యాపార దృక్పథం కారణంగా యూరోపియన్ యూనియన్ సహా అనేక అభివృద్ధి చెందిన దేశాలు భారత్‌పై ఆసక్తిని ప్రదర్శించలేదు. దీనివల్ల అభివృద్ధిని పెంచి, ఉపాధిని సృష్టించగలిగే పరస్పర ప్రయోజనకర ఒప్పందాలను భారతదేశం అప్పట్లో కోల్పోయింది.

భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంతో పాటు మోదీ ప్రభుత్వం కుదు–ర్చుకున్న ఇతర ఒప్పందాలు, పాత పాలకుల జాప్యానికి, ప్రస్తుత నిర్ణయాత్మక నాయకత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చాటుతున్నాయి. మునుపటి పాలనలోని సంకోచాలు, రాజీ ధోరణిలా కాకుండా, మోదీ ప్రభుత్వం భారతదేశ కీలక ప్రయోజనాలకు అనుగుణంగా మార్కెట్లను విస్తరించే పరివర్తనాత్మక ఒప్పందాలను కుదుర్చుకుంది. దేశాన్ని ప్రయోజనకర, అభివృద్ధికర మార్గంలో నడిపించేందుకు దృఢమైన నాయకత్వం, స్పష్టమైన వ్యూహం ఎంత ఆవశ్యకమో చెప్పడానికి ఈ ఒప్పందమే నిదర్శనం.

# బిజినెస్

## ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ అద్భుత వృద్ధి పనితీరు


భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థ ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ 2025 డిసెంబర్ 31తో ముగిసిన వ్యవధిలో బలమైన ఆర్థిక పనితీరును నమోదు చేసింది. న్యూ బిజినెస్ ప్రీమియం, ఇండివిడ్యువల్ ప్రీమియం, ప్రొటెక్షన్ విభాగం, లాభాలు మరియు నిర్వహణలోని ఆస్తుల పరిమాణంలో గణనీయమైన వృద్ధిని సాధించింది. ప్రైవేట్ మార్కెట్లో ఆధిపత్య మార్కెట్ వాటాతో పాటు, మెరుగైన పర్సిస్టెన్సీ, బలమైన సాల్వెన్సీ నిష్పత్తి మరియు నాణ్యమైన పెట్టుబడుల మిశ్రమం సంస్థ స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయి. విస్తృతమైన డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మరియు ప్రొటెక్షన్‌పై దృష్టి పెట్టిన వ్యూహం ద్వారా ఎస్‌బీఐ లైఫ్ దీర్ఘకాలిక వృద్ధి దిశగా ముందుకుసాగుతోంది.

## ఎస్‌బీఐ సన్‌రైజ్ రంగాలకు చక్ర ఆవిష్కరణ




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశ భవిష్యత్ వృద్ధికి కీలకమైన కొత్త తరం సన్‌రైజ్ రంగాలకు బాధ్యతాయుతమైన ఫైనాన్సింగ్ అందించాలనే నిబద్ధతతో 'చక్ర' కేంద్రాన్ని ప్రారంభించింది. ఈ కేంద్రం ద్వారా సుస్థిరత, నవకల్పనలు మరియు ఆధునిక తయారీ రంగాల్లో పెట్టుబడుల ప్రవాహాన్ని ప్రోత్సహించడంతో పాటు, రిస్క్ అంచనా, విధాన పరమైన చర్చలు మరియు జ్ఞాన పంచకానికి వేదికగా పనిచేయనుంది. 2030 నాటికి భారీ మూలధన పెట్టుబడులు అవసరమయ్యే పునరుత్పాదక శక్తి, విద్యుత్ వాహనాలు, హరిత హైడ్రోజన్ వంటి రంగాలపై దృష్టి సారిస్తూ, వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా దేశ ఆర్థిక పరివర్తనకు ఎస్‌బీఐ ఈ కార్యక్రమం ద్వారా తోడ్పడనుంది.

## గ్రేట్ లెర్నింగ్ విద్యా రంగంపై బడ్జెట్ దృష్టి



కేంద్ర బడ్జెట్ 2026-27 విద్యను దేశ ఆర్థిక వృద్ధి మరియు ఉపాధి సృష్టికి కేంద్రబిందువుగా మలిచే దిశగా కీలక అడుగుగా నిలుస్తుందని గ్రేట్ లెర్నింగ్ సహవ్యవస్థాపకుడు అర్జున్ నాయర్ అభిప్రాయపడ్డారు. ఉపాధి సాధ్యత, కృత్రిమ మేధ సమీకరణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధిపై బడ్జెట్ స్పష్టమైన దృష్టి సారించడం కాలానుగుణంగా ఉందన్నారు. విద్యను ఉద్యోగాలు, వ్యాపారోత్సాహం మరియు సేవల ఆధారిత వృద్ధితో అనుసంధానించడం సరైన దిశగా ముందడుగని పేర్కొన్నారు. కృత్రిమ మేధ ఆధారిత అభ్యాసం, పరిశ్రమల కారిడార్‌లకు అనుసంధానమైన ఉన్నత విద్య విస్తరణ, పరిశ్రమలు రూపొందించే లవచిక కోర్సులు దేశ ప్రతిభా వనరులను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. విద్యా సాంకేతిక రంగానికి ఇది కంటెంట్‌ను మించి ఫలితాల ఆధారిత అభ్యాసంలో కీలక పాత్ర పోషించే అవకాశమని ఆయన అన్నారు.

## విజిట్ దుబాయ్ శీతాకాల ఆకర్షణీయ ప్రచార చిత్రం



దుబాయ్ కార్పొరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ ఆధ్వర్యంలోని విజిట్ దుబాయ్, అనుష్క శర్మ మరియు విరాట్ కోహ్లీలతో రూపొందించిన తాజా ప్రచార చిత్రాన్ని విడుదల చేసింది. శీతాకాలాన్ని కేంద్రంగా చేసుకున్న ఈ చిత్రం దుబాయ్ నగరం మొదటిసారి వచ్చే వారినీ, మళ్లీ వచ్చే సందర్శకులనూ ఎలా ఆశ్చర్యపరుస్తుందో చూపిస్తుంది. ఎడారి అందాలు, విశాలమైన బహిరంగ ప్రదేశాలు, లగ్జరీ అనుభవాలు, ఫ్యాషన్, వంటకాలు మరియు వినోదం సమన్వయంగా మేళవించిన దుబాయ్ స్వరూపాన్ని ఈ కథనం ఆవిష్కరిస్తుంది. అన్ని కాలాలకు అనువైన నగరంగా దుబాయ్ ఎల్లప్పుడూ కొత్త అనుభూతులను అందించడానికి సిద్ధంగా ఉంటుందన్న సందేశాన్ని ఈ ప్రచారం బలంగా ప్రతిపాదిస్తుంది.

## మ్యారియట్ హోటల్స్ ఆరావళి రిసార్ట్ ఘన ప్రారంభం



మ్యారియట్ హోటల్స్ ఢిల్లీ ఎన్‌సీఆర్ సమీపంలోని ఆరావళి పర్వత శ్రేణుల్లో ఆరావళి మ్యారియట్ రిసార్ట్ అండ్ స్పాను ప్రారంభించి తన అతిథి సత్కార విస్తరణకు మరొక మైలురాయిని జోడించింది. ప్రకృతి సోయగాలతో నిండిన వాతావరణంలో నగరానికి సమీపంగా విశ్రాంతి అనుభూతిని అందించే ఈ రిసార్ట్‌లో విశాలమైన గదులు, విల్లాలు, సౌఖ్యవంతమైన భోజన అనుభవాలు, ఆరోగ్య పరిరక్షణ సేవలు మరియు కుటుంబాలకూ వినోద సదుపాయాలు ఉన్నాయి. వివాహాలు, వేడుకలు, వ్యాపార సమావేశాలకు అనువైన విస్తృత కార్యక్రమ వేదికలతో ఈ రిసార్ట్ ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతంలో ప్రముఖ గమ్యంగా నిలవనుంది. ప్రకృతి, ఆధునిక రూపకల్పన మరియు ప్రపంచస్థాయి సేవల సమ్మేళనంగా అతిథులకు మరపురాని అనుభూతిని అందించడమే ఈ ప్రారంభ లక్ష్యంగా మ్యారియట్ హోటల్స్ పేర్కొంది.

## జనత సహకారి బ్యాంక్ ఆధునిక బ్యాంకింగ్ పరివర్తన

TATA CONSULTANCY SERVICES

జనతా సహకారి బ్యాంక్ పూణే తన సేవలను ఆధునీకరించి వినియోగదారులకు మెరుగైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అందించే టీసీఎస్ బాన్స్ వేదికను ఎంచుకుంది. ఈ భాగస్వామ్యంతో బ్యాంక్ తన కేంద్ర బ్యాంకింగ్ వ్యవస్థ, చెల్లింపులు, వాణిజ్య ఆర్థిక వ్యవహారాలు మరియు నియంత్రణ అనుసరణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోనుంది. వెబ్, మొబైల్ మరియు ఇతర సేవా మార్గాల్లో సజావుగా పనిచేసే సమగ్ర అనుభవాన్ని అందిస్తూ, వేగవంతమైన సేవలు, మెరుగైన నియంత్రణ మరియు వినియోగదారుల అవసరాలకు అనుగుణమైన ఆర్థిక పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా ఈ పరివర్తన సాగనుంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఈ సాంకేతిక మార్పుతో సహకార బ్యాంకింగ్ రంగంలో జనతా సహకారి బ్యాంక్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేయనుంది.

## చిన్మయ మిషన్ కి రెట్రోఫిటెడ్ ఎంజి హెక్టర్ అంబులెన్స్



జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, తన కమ్యూనిటీ చొరవ 'ఎంజి సేవ' కింద, కమ్యూనిటీ కార్యక్రమాలు మరియు పెద్ద బహిరంగ సామాజిక సేవా సమయంలో వైద్య సంసిద్ధతను మరింత బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా రెట్రోఫిట్ చేసిన ఎంజి హెక్టర్ అంబులెన్స్‌ను చిన్మయ మిషన్ ఢిల్లీకి అందజేసింది. ఈ అంబులెన్స్‌ను న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న చిన్మయ సెంటర్ ఆఫ్ వరల్డ్ అండర్‌స్టాండింగ్ వద్ద లాంఛనంగా అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గణేష్ కుమార్ మణి, గౌరవ అతిథిగా డాక్టర్ మంజూ మణి హాజరయ్యారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ మరియు సాకేత్‌లోని మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో కార్డియో థొరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ చైర్మన్ డాక్టర్ గణేష్ మణి, వాపింగ్, డిజిటల్ ఐదవ మరియు జీవనశైలి ఆధారిత వ్యాధుల యుగంలో ఆరోగ్యకరమైన జీవనంపై సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.

# చివర్లో మద్దతుతో సూచీలు భారీ లాభాలతో ముగింపు



దేశీయ స్టాక్ మార్కెట్‌లో ముంబయి సూచీలు భారీ లాభాలతో ముగిసాయి. బడ్జెట్‌లో పన్నుల పెంపుతో ముందుగానే కొంత ఒత్తిడి ఉన్నప్పటికీ, మదుపర్లు ఇతర కీలక అంశాలను పరిగణనలోకి తీసుకొని మార్కెట్లో కొనుగోళ్లను కొనసాగించారు. ముఖ్యంగా, పెద్ద కంపెనీల షేర్లు సూచీలపై దృఢమైన ప్రభావం చూపాయి. ఉదయం సూచీలు కొంతమంది నష్టాల్లో ప్రారంభమయ్యినా, మదుపర్ల ఆకర్షణ కారణంగా మధ్యాహ్నంలో పాజిటివ్ ట్రెండ్ ఏర్పడింది.

రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ వంటి ప్రధాన కంపెనీల షేర్లలో సక్రమమైన లాభపాటు సూచీలను మరింతగా ముందుకు నెట్టింది. పవర్ గ్రిడ్, బీఈఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లలో కూడా పాజిటివ్ ప్రవర్తన కనిపించింది. అయితే, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, టీసీఎస్, ట్రెంట్, టైటాన్ షేర్లలో నష్టాలు నెలకొన్నాయి. వీటితో సెన్సెక్స్ సూచీ చివరికి 943 పాయింట్ల లాభంతో స్థిరపడింది.

మదుపర్ల సంపదలో ఒక్క రోజులోనే భారీ పెరుగుదల చోటుచేసుకుంది. మొత్తం మార్కెట్ విలువ సుమారు ఐదు లక్షల కోట్ల రూపాయలతో పెరిగి 455 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ సూచీ 25,000 మార్కును మళ్లీ దాటింది, ఇది మార్కెట్ మద్దతుకు, మదుపర్ల ఆత్మవిశ్వాసానికి సంకేతంగా ఉంది. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు చివరికి పాజిటివ్ ట్రెండ్‌లో ముగియడం, మార్కెట్ పరిస్థితులను స్థిరపరుస్తుందని సూచిస్తోంది.

అంతర్జాతీయ స్థాయిలో, క్రూడ్, బంగారం ధరలు సగటు స్థాయిలలో కొనసాగుతున్నాయి. బ్రెంట్ క్రూడ్ బారెల్ ధర సుమారు 66 డాలర్ల వద్ద ఉంది. బంగారం విలువ 4,680 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రూపాయి విలువ కూడా డాలరుతో 91.50 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ మార్కెట్ ప్రభావం మరియు దేశీయ ఆర్థిక పరిస్థితులు కలిసి సూచీలను ప్రభావితం చేస్తాయి, కానీ ప్రధానంగా పెద్ద కంపెనీల ప్రదర్శన కారణంగా సూచీలు మద్దతు పొందుతున్నాయి.

మదుపర్లు సున్నితంగా మార్కెట్‌లో స్థిరత్వాన్ని కోరుతున్నారు. బడ్జెట్ ప్రకటనల తర్వాత వచ్చే నూతన విధానాలు, కంపెనీల ఆదాయ అంచనాలు, పెట్టుబడుల పై ప్రభావం వంటి అంశాలను గమనిస్తూ, కొంతమంది మదుపర్లు భారీ లావాదేవీలను ముందుగానే చేపట్టుతున్నారు. దీని వల్ల సూచీలు ఊహించని మార్గంలో గరిష్ట స్థాయిలను తాకుతూ, రోజువారీ లాభాలను సాధించాయి.

చిన్న మరియు మధ్య స్థాయి కంపెనీల షేర్లలో కూడా ఆకర్షణ కొనసాగింది. పెట్టుబడిదారులు ప్రధాన కంపెనీల ఫలితాలను గమనించాక, సానుకూలమైన ఫలితాలు సాధించిన చిన్న కంపెనీల షేర్లలోనూ క్రయవిక్రయాన్ని పెంచారు. దీని వల్ల సూచీలలో సానుకూలత మరింత బలపడింది, మొత్తం మార్కెట్ దృశ్యం మద్దతుతో నిలిచింది.

మార్కెట్‌లోని అంచనాలు భవిష్యత్తులో కూడా కొనుగోళ్లను సూచిస్తున్నాయి. పెద్ద కంపెనీల వార్షిక లాభాలు, ప్రభుత్వ విధానాలు, అంతర్జాతీయ ధరలు మరియు పెట్టుబడి వాతావరణం ఇలా కలిపి, సూచీల స్థిరత్వానికి తోడ్పడుతున్నాయి. పెట్టుబడిదారుల ఆత్మవిశ్వాసం, వ్యూహాత్మక లావాదేవీలు కొనసాగితే, మార్కెట్ మరిన్ని గరిష్టాలను తాకే అవకాశం ఉంది. అన్ని దశలలో, దేశీయ మార్కెట్ పరిస్థితులు, మదుపర్ల ప్రవర్తన, అంతర్జాతీయ ధోరణులు మరియు ప్రభుత్వ విధానాల ప్రభావం కలిపి సూచీలపై ప్రభావం చూపుతూనే ఉన్నాయి.

# టాటా మోటార్స్ జనవరి 2026లో భారీ అమ్మకాలు




టాటా మోటార్స్ పాసింజర్ వాహనాల లిమిటెడ్ జనవరి 2026లో మొత్తం 71,066 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, ఇది 2025 జనవరిలోని 48,316 యూనిట్లతో పోలిస్తే 47.1% వృద్ధి. ఈ వృద్ధి దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతిఫలించింది. దేశీయ అమ్మకాలు 70,222 యూనిట్లకు చేరగా, 46.1% వృద్ధి సాధించింది, ఇందులో ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి.

అంతర్జాతీయ మార్కెట్లో వాహనాల అమ్మకాలు 844 యూనిట్లకు పెరిగి, 251.7% వృద్ధిని సాధించాయి. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో సమగ్రమైన వ్యూహాత్మక ప్రదర్శన టాటా మోటార్స్ పాసింజర్ వాహనాల విక్రయాన్ని మరింత ప్రబలంగా నిలిపింది.

ఎలక్ట్రిక్ వాహనాల విభాగం కూడా దృఢంగా అభివృద్ధి చెందింది. దేశీయ మరియు అంతర్జాతీయ ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు కలిపి 9,052 యూనిట్లకు చేరగా, 72.7% వృద్ధి సాధించింది. టాటా పాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్, టాటా మోటార్స్ పాసింజర్ వాహనాల సబ్సిడియరీ, ఈ విభాగంలో ప్రధాన పాత్ర పోషించింది.

ఈ వృద్ధి ప్రధానంగా టాటా మోటార్స్ వాహనాల నాణ్యత, విస్తృత డీలర్ నెట్‌వర్క్ మరియు వినియోగదారుల అభిరుచులకు అనుగుణమైన ఉత్పత్తులకే కారణం. కంపెనీ భవిష్యత్తులో కూడా వాహన విభాగంలో మరిన్ని నూతన ఉత్పత్తులు, ఎలక్ట్రిక్ వాహనాల వృద్ధిని కొనసాగిస్తుందని అంచనా ఉంది.

# బడ్జెట్ 2026: ఏఐ ఆధారిత భారత అభివృద్ధి



బడ్జెట్ 2026 భారతదేశాన్ని సాంకేతిక వినియోగం నుండి ఏఐ ఆధారిత ఆవిష్కరణలకు మారుస్తూ, సాత్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు దారితీస్తుంది. ఈ బడ్జెట్ ఒక దీర్ఘకాలిక, సమతుల్యమైన ప్రణాళికతో రూపొందించబడింది, దాంతో దేశంలోని టెక్నాలజీ, వ్యాపార మరియు వ్యక్తిగత విభాగాలు సమైక్యంగా అభివృద్ధికి దారితీస్తాయి.

ముఖ్యంగా, క్లౌడ్ సేవలపై 2047 వరకు పన్ను విముక్తి విధానం, దేశీయ డేటా హక్కులను భద్రపరిచే విధంగా, 2030 నాటికి డేటా సెంటర్ పెట్టుబడులను 50 బిలియన్ల డాలర్ల వరకు ఆకర్షిస్తుంది.

ప్రాధాన్యత ఎంఎస్ఎంఈ విభాగానికి కూడా ఇచ్చబడింది. 10,000 కోట్లు ఎస్ఎంఈ వృద్ధి నిధి, టిఆర్ఇడిఎస్ ప్లాట్‌ఫారమ్ అమలు మరియు సేఫ్ హార్బర్ పరిమాణాల విస్తరణ వంటి సంస్కరణలు, 63 మిలియన్ల ఎంఎస్ఎంఈలను స్థానిక నుండి ప్రపంచ స్థాయి విజయులుగా మారేందుకు సక్రమ మార్గాన్ని అందిస్తాయి. ఈ విధానం చిన్న మరియు మధ్యస్థాయి వ్యాపారాల సామర్థ్యాన్ని బలపరిచి, దేశీయ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది.

విద్య మరియు ఉపాధి రంగాల్లో కొత్త మార్గదర్శక విధానం రూపొందించబడింది. హై-పవర్ కమిటీ, 2047 వరకు ప్రపంచ సేవల వ్యాపారంలో 10% భాగందోచుకునే లక్ష్యాన్ని నిర్దేశించింది. యువ జనాభా ఎక్కువగా ఉన్న భారతదేశం, డిజిటల్ మౌలిక సౌకర్యాలైన యూపీఐ, ఆధార్ వంటి వ్యవస్థలతో, ఈ లక్ష్యాన్ని సాధించగలదు. విద్యలో ఎ ఐ ఇంటిగ్రేషన్, భవిష్యత్తుకు సన్నద్ధమైన వృత్తిపరమైన సాంకేతికతను యువతకు అందిస్తుంది.

ఎ ఐ మరియు సాంకేతికతను రైతు, విద్యార్థి మరియు ఎంఎస్ఎంఈలలో ప్రాయోగికంగా అమలు చేసే ప్రయత్నాలు, దేశీయ సమర్థతను పెంచుతాయి. భవిష్యత్తులో, ఆర్‌డిడి పెట్టుబడులు లేకపోతే, భారతదేశం కేవలం ఎ ఐ వినియోగదారుగా మాత్రమే మిగులుతుందని హెచ్చరిక ఉంది. అందుకే, బడ్జెట్ దేశీయ ఆవిష్కరణ, క్లౌడ్ సార్వభౌమత్వం, డిజిటల్ వేదికల ద్వారా భవిష్యత్తు వృద్ధికి పునాది వేసే విధంగా రూపుదిద్దబడింది.

# టయోటా కిర్లోస్కర్ జనవరి 2026లో అమ్మకాలు




టయోటా కిర్లోస్కర్ మోటార్ జనవరి 2026లో మొత్తం 33,880 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది, ఇది 2025 జనవరిలో 29,371 యూనిట్లతో పోలిస్తే 15% వృద్ధి. దేశీయ మార్కెట్లో 30,630 యూనిట్లు విక్రయమై 17% వృద్ధి సాధించింది, మరియు ఎగుమతులు 3,250 యూనిట్లకు చేరి 2% వృద్ధి చూపాయి. ఈ సంఖ్యలు టయోటా ప్రధాన మోడళ్లలో స్థిరమైన వినియోగదారుల ఆకర్షణను సూచిస్తున్నాయి.

జనవరిలో ప్రధాన ఘట్టం ఆల్-ఎలక్ట్రిక్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా లాంచ్. ఇది భవిష్యత్తుకు సిద్ధమైన, పర్యావరణ హితమైన, వినియోగదారుల అభిరుచులకు అనుగుణమైన వాహన పరిష్కారాలను అందించడంలో కంపెనీ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. ఈ లాంచ్ భారతదేశంలోని కారు పరిశ్రమలో కార్బన్ న్యూట్రాలిటీ, పచ్చదనానికి దోహదపడే ప్రయత్నంలో ముఖ్యమైన అడుగు.

టయోటా కిర్లోస్కర్ మోటార్ మొత్తం 6,466 ఉద్యోగులను కలిగి ఉంది. కంపెనీ జపాన్‌లోని టయోటా మోటర్ కార్పొరేషన్ 89% వాటాదారుగా, భారత్‌లో కిర్లోస్కర్ సిస్టమ్స్ 11% వాటాదారుగా ఉంది. రెండు ప్లాంట్లు బిడాడి ప్రాంతంలో ఉన్నాయి, మొదటి ప్లాంట్ ఇన్నోవా, ఫార్చ్యూనర్ వంటి మోడళ్లను ఉత్పత్తి చేస్తుంది, రెండవ ప్లాంట్ హైబ్రిడ్, ఎలక్ట్రిక్ మరియు ఇతర ఎస్‌యూవీ మోడళ్లను ఉత్పత్తి చేస్తుంది.

అమ్మకాలలో సాధించిన వృద్ధి, టయోటా స్థిరమైన నాణ్యత, భద్రత మరియు వినియోగదారుల నమ్మకానికి ధన్యవాదంగా ఉంది. కంపెనీ భవిష్యత్తులో పచ్చదన, స్థిరమైన మొబిలిటీ మరియు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వాహన పరిష్కారాలను మరింతగా విస్తరించే అవకాశం ఉంది.

# హ్యుందాయ్-ఐసిసి భాగస్వామ్యం: క్రికెట్ ఉత్సాహంతో కొత్త ప్రచారం




హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్.ఐసిసి మెన్స్ టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందుగా "దీవానే ఇండియా కా దీవానా హంసఫర్" అనే విస్తృత బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ప్రముఖ నటుడు షారూఖ్ ఖాన్ ప్రధానంగా ఉన్న ఈ ప్రచారం, భారతదేశంలోని క్రికెట్ ప్యాషన్‌ను సెలబ్రేట్ చేస్తూ, హ్యుందాయ్ బ్రాండ్ మరియు వినియోగదారుల మధ్య భావోద్వేగ సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తుంది. ఈ ప్రచారం, భౌతిక కార్యక్రమాలు, డీలర్‌షిప్ యాక్టివేషన్స్,ఐసిసి థీమ్ వాహన ప్రదర్శనలు, టెస్ట్ డ్రైవ్ కాంటెస్టులు మరియు ప్యాన్-ఇండియా అద్భుతమైన వినియోగదారుల అనుభవాలను కలిపి రూపొందించబడింది.

ప్రధాన బ్రాండ్ ఫిల్మ్ భారతీయుల క్రికెట్ ప్యాషన్‌ను ప్రతిబింబిస్తుంది. ఆట లో ఒక్క క్షణం మొత్తం దేశాన్ని ఒకచోటికే నిలిపివేసినట్లు, ఒక్కసారిగా లక్షల హృదయాలను ఏకీకృతం చేసే విధంగా భావోద్వేగాలను చూపుతుంది. ఫిల్మ్‌లో హ్యుందాయ్‌ను ఈ భావోద్వేగ ప్రయాణాలలో నిత్య సహచరుడుగా ప్రతిష్ఠింపజేసారు. క్రికెట్ దేశాన్ని ఏకీకృతం చేస్తే, హ్యుందాయ్ కూడా ప్రతి ఫ్యాన్‌లోని ఉత్సాహాన్ని పంచుకునే బ్రాండ్‌గా నిలుస్తుందని సందేశం ఇచ్చింది.

ప్రచారం భాగంగా "క్రికెట్ కా సబ్సే బడా దీవానా" యూజర్-జనరేటెడ్ కాంటెస్ట్ ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా క్రికెట్ ప్రేమను చూపించే వీడియోలు, ఫోటోలు పోస్ట్ చేయడం ద్వారా పాల్గొనవచ్చు. విజేతలు ఐసిసి టీ20 వరల్డ్ కప్ 2026 మ్యాచ్‌కి అన్ని ఖర్చులు చెల్లించిన యాత్రను గెలుచుకునే అవకాశం పొందుతారు. తద్వారా, హ్యుందాయ్ క్రికెట్ అభిమానులతో నేరుగా, ఇమర్సివ్ విధానంలో అనుసంధానం చేయబడుతుంది.

హ్యుందాయ్ ట్రోఫీ కనెక్ట్, టెస్ట్ డ్రైవ్ క్యాంపెయిన్ మరియు స్టేడియం అనుభవాలు వంటి విభిన్న కార్యక్రమాల ద్వారా, వినియోగదారులు మరియు అభిమానులు బ్రాండ్‌తో సానుభూతిగా అనుసంధానమవుతారు.

ఈ భాగస్వామ్యం హ్యుందాయ్‌కు ఐసిసి ద్వారా ప్రత్యేక హక్కులు, స్టేడియం లో బ్రాండ్ ప్రదర్శనలు మరియు ఫ్యాన్ అనుభవాలను అందిస్తుంది.

మొత్తం ప్రచారం హ్యుందాయ్ బ్రాండ్, క్రికెట్, భారతీయ ఉత్సాహం మరియు వినియోగదారుల అనుభవాలను ఒక సారూప్యంగా కట్టిచెబుతోంది. బహుళ ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ క్రికెట్ ఔత్సాహికులతో తన సంబంధాన్ని బలోపేతం చేసుకోవడమే కాకుండా శాశ్వత ప్రభావాన్ని చూపే అనుభవాలను రూపొందించడంలో తన నిబద్ధతను బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# బంగారం వెండి ధరల్లో దిగుబడి వాతావరణం




మంగళవారం దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్లలో స్పాట్ బంగారం ఔన్సు మరీ 4,538 డాలర్లకు, వెండి 74 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇది దేశీయ ధరల మీద కూడా ప్రభావం చూపిస్తూ 10 గ్రాముల బంగారం రూ. 1.48 లక్షల వద్ద, వెండి రూ. 2.48 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇటీవల గరిష్ఠాల వద్ద ఉండే ఇవి లోహాల ధరలు ఇప్పుడు కొంతమేర క్షీణించాయి, ఇది కొనుగోలు చేసేందుకు ఆసక్తి ఉన్నవారికి సహాయంగా మారుతుంది. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజ్‌లో బంగారం ఏప్రిల్ కాంట్రాక్ట్ ధర రూ. 1,39,446 వద్ద కొనసాగుతూ 6 శాతం తగ్గింది. వెండి మార్చి కాంట్రాక్ట్ ధర రూ. 2.27 లక్షల వద్ద చేరి 14.55 శాతం క్షీణించింది. ఈ క్షీణన ప్రధానంగా మదుపర్ల లాభాల స్వీకరణ, అంతర్జాతీయ లోహాల ధరల్లో పరిణామాల వల్లనో, దేశీయ మార్కెట్ ఉత్సాహం తగ్గినదో కారణంగా ఉద్భవించింది.

అమెరికా ఫెడరల్ రిజర్వ్ అధ్యక్షుడిగా జెరోమ్ పావెల్ స్థానంలో కొత్త అభ్యర్థి ప్రతిపాదన నేపథ్యంలో మదుపర్లు ప్రతికూలంగా స్పందించటం వల్ల కూడా లోహాల ధరలు తగ్గాయి. ఇతర కరెన్సీలతో పోలిస్తే డాలర్ బలోపేతం కావడంతో బంగారం, వెండి ధరలు మరింత పతనం చెందాయి. అంతేకాకుండా, భౌగోళిక అనిశ్చితులు తగ్గే సంకేతాల వల్ల కూడా అంతర్జాతీయ లోహాల మార్కెట్ స్థిరమైనదిగా మారింది. హైదరాబాద్ మరియు ముంబయి బులియన్ మార్కెట్లలో రికార్డు గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ కొనసాగింది. ఒక్కరోజే బంగారం ధర రూ. 13,711 తగ్గి రూ. 1,38,634కు, వెండి ధర రూ. 26,273 తగ్గి రూ. 2,65,652కు చేరింది. గత కొన్ని వారాల్లో గరిష్ఠాలకు చేరిన ధరలతో పోలిస్తే ఈ తగ్గుదల గణనీయంగా ఉంది. ఇది మదుపర్లకు కొంత ఊరట కలిగించే అంశంగా మారింది.

అంతిమంగా, బంగారం, వెండి ధరలు సుస్థిర స్థితికి చేరడానికి ఇంకా కొంత సమయం పడవచ్చు. బడ్జెట్, అంతర్జాతీయ పరిస్థితులు, డాలర్ బలోపేతం వంటి అంశాలు ధరలపై ప్రభావం చూపుతూనే ఉన్నాయి. మదుపర్లు ఇప్పుడు తక్షణ లాభాలు స్వీకరించడం, కొంతపాటు వేచిచూడటం వంటి వ్యూహాలను పాటిస్తూ ఉండడం వలన ధరల్లో వలయాలూ కొనసాగుతున్నాయి.

తాజా పరిణామాల ప్రకారం, బంగారం మరియు వెండి ధరల్లో ఇటీవల అనిశ్చితి కారణంగా తీవ్ర తారుమారులు చోటు చేసుకున్నాయి. బంగారం గరిష్ఠ స్థాయిలలో 1.93 లక్షల వరకు చేరిన తర్వాత ఈ రోజుల్లో 1.48-1.52 లక్షల మధ్యనే కొనసాగుతోంది. వెండి కూడా 4 లక్షల నుంచి క్షీణించి 2.48 లక్షల వద్ద ట్రేడవుతోంది.

## మహీంద్రా ట్రక్కులు బస్సులు గణనీయ వృద్ధి నమోదు



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్‌కు చెందిన మహీంద్రా ట్రక్కులు మరియు బస్సుల వ్యాపారం జనవరి 2026లో మొత్తం మూడు వేల అరవై ఐదు వాహనాలను విక్రయించి గత సంవత్సరంతో పోలిస్తే నలభై శాతం వృద్ధిని సాధించింది. మౌలిక సదుపాయాలపై పెరుగుతున్న వ్యయం, పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాల కొనుగోళ్లు, గ్రామీణ ఆర్థిక కార్యకలాపాల బలపాటు వంటి అంశాలు ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. సరుకు రవాణా వాహనాలు మరియు ప్రయాణీకుల వాహనాల రెండింటిలోనూ బలమైన పెరుగుదల కనిపించగా, మహీంద్రా ట్రక్కులు బస్సుల విభాగం మరియు ఎస్ఎంఎల్ మహీంద్రా లిమిటెడ్ రెండూ సానుకూల పనితీరును చూపాయి. ప్రభుత్వ పెట్టుబడుల కొనసాగింపు మరియు వాహన సముదాయాల ఆధునీకరణతో ఆర్థిక సంవత్సరం అంతటా వృద్ధి పథం పటిష్టంగా కొనసాగుతుందని కంపెనీ విశ్వాసం వ్యక్తం చేసింది.

## మొంట్రా ఎలక్ట్రిక్ ప్రధాన్ ఈ డ్రైవ్ ధృవీకరణ చరిత్ర




భారత ప్రభుత్వ ప్రధాన్ ఈ డ్రైవ్ పథకం కింద భారీ విద్యుత్ ట్రక్కుకు తొలి ధృవీకరణ పొందిన సంస్థగా మొంట్రా ఎలక్ట్రిక్ భారత స్వచ్ఛ వాహన రంగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. మురుగప్ప గ్రూప్‌కు చెందిన ఈ సంస్థ తయారు చేసిన రైనో ఐదు ఐదు మూడు ఎనిమిది విద్యుత్ ట్రాక్టర్ ట్రైలర్‌ను అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థకు అందించడం ద్వారా పరిశ్రమల రవాణాలో ఇంధన రహిత మార్పుకు బలమైన ప్రోత్సాహం లభించింది. ఈ ధృవీకరణతో వినియోగదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు లభించి రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు కాలుష్య ఉద్గారాలు తగ్గే అవకాశం ఏర్పడింది. భారత పరిస్థితులకు అనుగుణంగా రూపొందించిన ఈ విద్యుత్ ట్రక్కు గనులు గనులు, సిమెంట్, ఉక్కు, పోర్టులు వంటి రంగాలలో దీర్ఘదూర రవాణాకు అనుకూలంగా ఉండి, దేశం శూన్య ఉద్గార లక్ష్యాల దిశగా ముందడుగు వేయడంలో కీలక పాత్ర పోషించనుంది.

## ఈమోటోరాడ్ కుప్పంలో గిన్నిస్ రికార్డు సృష్టి




కుప్పంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈమోటోరాడ్ సంస్థ ఇరవై నాలుగు గంటల వ్యవధిలో అత్యధిక విద్యుత్ సైకిళ్లను పంపిణీ చేసి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర సృష్టించింది. జిల్లా పరిపాలన, ప్రాంత అభివృద్ధి సంస్థల సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సూపర్ సైకిల్ కార్యక్రమం ద్వారా పది వేలకుపైగా కుటుంబాలకు ఈ విద్యుత్ సైకిళ్లు అందించబడ్డాయి. చిన్న వ్యాపారులు, కార్మికులు, పశుపాలకులు వంటి వారికి ఇది తొలి వ్యక్తిగత వాహనంగా మారి జీవన వ్యయాలను తగ్గిస్తూ స్వావలంబనను పెంచింది. తక్కువ నిర్వహణ ఖర్చులు, పునర్వినియోగించగల బ్యాటరీతో రూపొందిన ఈ సైకిళ్లు గ్రామీణ ప్రజల రోజువారీ ప్రయాణ అవసరాలకు అనుకూలంగా ఉండి ప్రజా ప్రైవేటు భాగస్వామ్యానికి ఆదర్శంగా నిలిచాయి.

## కియా ఇండియా 2026 శక్తివంతమైన ప్రారంభం



కియా ఇండియా 2026 సంవత్సరం ప్రారంభంలోనే జనవరి నెలలో 27,603 యూనిట్ల విక్రయాలను సాధించి 10.3% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. కొత్త తరం కియా సెల్టోస్‌కి వినియోగదారుల మంచి స్పందన, కాంపాక్ట్ ఎస్‌యూవీ విభాగంలో కియా సోనెట్ నిరంతర డిమాండ్, మరియు కియా కేరెన్స్ క్లావిస్ మరియు క్లావిస్ ఈవీ కు వృద్ధి చెందుతున్న ఆకర్షణ ఈ విజయానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. డిజైన్, సాంకేతికత, భద్రతా లక్షణాలపై కేంద్రంగా రూపొందించిన కియా వాహనాలు వినియోగదారులలో విశ్వాసాన్ని పెంచుతూ, ఎలక్ట్రిక్ వాహనాలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చాయి. 841 టచ్‌పాయింట్లు మరియు 122 సర్టిఫైడ్ ప్రీ-ఓండ్ అవుట్‌లెట్ల సహాయంతో కియా ఇండియా దేశవ్యాప్తంగా వినియోగదారులకు సులభమైన సేవా మరియు మలికీ అనుభవాన్ని అందిస్తోంది.

## ఫార్మెక్సిల్: బయోఫార్మా శక్తి బడ్జెట్ మార్గదర్శనం



సంఘ బడ్జెట్ 2026-27 భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తిదారుల సాధనను మరింత బలపరుస్తుందని ఫార్మెక్సిల్ అధ్యక్షుడు నమిత్ జోషి అన్నారు. బడ్జెట్‌లో ప్రకటించబడిన బయో ఫార్మా శక్తి ప్రాజెక్ట్ ద్వారా ఎంఎస్ఎంఈ లకు బయోలోజిక్స్, బయోసిమిలర్ ఔషధాల తయారీ, పరిశోధన మరియు ఉత్పత్తి కోసం సమగ్ర పర్యావరణాన్ని ఏర్పాటు చేస్తుంది. ఎస్ఈజెడ్ మరియు జీఎస్టీ రేట్లలో మార్పులు, సిడిఎస్‌సిఓ శాస్త్రీయ సమీక్ష విభాగం పునర్మార్పులు, నిపర్ నెట్‌వర్క్ విస్తరణ వంటి చర్యలు ఎంఎస్ఎంఈకంపెనీల సామర్థ్యాన్ని పెంచి, గ్లోబల్ మార్కెట్లలో భారత ఫార్మా ఉత్పత్తులను మరింత పోటీతీరం చేయగలవని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ భారతాన్ని 'ప్రపంచ ఫార్మసీ'గా నిలిపి, తక్కువ ఖర్చుతో నాణ్యతగల ఔషధాలను ప్రపంచానికి అందించడంలో కీలకమైన దశగా నిలుస్తుందని ఫార్మెక్సిల్ విశ్వసిస్తోంది.

## గోద్రేజ్ ప్రాపర్టీస్ బడ్జెట్ మౌలిక సౌకర్య ప్రోత్సాహం



గోద్రేజ్ ప్రాపర్టీస్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ పాండే ప్రకారం, 2026-27 సంఘ బడ్జెట్ మౌలిక సౌకర్యాల ఆధారిత వృద్ధిని మరింత బలపరుస్తోంది. 12.2 లక్షల కోట్లు పెట్టుబడి, రవాణా మార్గాల విస్తరణ, నగర ఆర్థిక ప్రాంతాల మద్దతు వంటి చర్యలు మధ్యకాలంలో రియల్ ఎస్టేట్ డిమాండ్‌కు ప్రోత్సాహం కల్పిస్తాయి. ఫైస్కల్ నియమాల పాటింపు మరియు దీర్ఘకాలిక వృద్ధి మీద ప్రభుత్వం చూపిస్తున్న కట్టుబాటు స్థిరమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించి, అన్ని రంగాల విశ్వాసాన్ని పెంచుతూ ఆర్థిక విస్తరణను సమర్థవంతంగా మద్దతు ఇస్తుంది.


## ఏంజెల్ వన్ లిమిటెడ్ బడ్జెట్ ప్రభావాలు



రీసెంట్ యూనియన్ బడ్జెట్ 2026-27 ప్రకారం ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్ పై ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ) పెరగడం, ట్రేడింగ్ వ్యయాన్ని కొంచెం పెంచినప్పటికీ, భారతీయ రిటైల్ పెట్టుబడిదారుల ప్రవర్తనలో పెద్ద మార్పు వచ్చే అవకాశం తక్కువని ఏంజెల్ వన్ లిమిటెడ్ పేర్కొంది. కంపెనీ తమ వ్యాపార మోడల్‌ను వెర్షన్ చేసి, వాల్యూ, క్రెడిట్, ఆస్తి నిర్వహణ, భవిష్యత్తులో ఇన్సూరెన్స్ వంటి విభాగాల్లో స్థిరమైన ఆదాయాన్ని సాధించిందని చెప్పారు.

ఎఫ్వై26 మూడవ త్రైమాసికంలో ఎఫ్‌డఓ బ్రోకరేజ్ మొత్తం ఆదాయం 44% కు చేరింది, కస్టమర్ ఫండింగ్ ద్వారా వడ్డీ 33%, మిగతా ఆదాయం కాష్, కమోడిటీ, డిపాజిటరీ, డిస్ట్రిబ్యూషన్ తదితర ద్వారా వచ్చింది. బడ్జెట్ మార్పులు, ప్రత్యేకంగా ఎస్టీటీ పెంపు కారణంగా షేర్లలో తాత్కాలిక పతనం చోటు చేసుకున్నప్పటికీ, మౌలిక వనరులు, పునరుత్పత్తి విద్యుత్, ఎక్స్‌పోర్ట్ ఆధారిత రంగాలలో దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలు ఉండే అవకాశాన్ని విశ్లేషకులు గుర్తించారు.

## గెలాక్సీ హెల్త్ ఇన్సూరెన్స్ ఏహెచ్‌పి విస్తరణ ప్రభావం



యూనియన్ బడ్జెట్ 2026లో ప్రతిపాదించిన అలైడ్ హెల్త్ ప్రొఫెషనల్స్ (ఏహెచ్‌పి) విస్తరణ, అల్-తషాది, పునరావాస, మానసిక మరియు సర్జరీ ముందస్తు కేర్ రంగాల్లో నిపుణుల సంఖ్యను పెంచడం ద్వారా ఆస్పత్రులపై ఒత్తిడి తగ్గిస్తుంది. పేదలైన రోగనిర్ధారణ, చురుకైన చికిత్స మరియు తగ్గిన ఆసుపత్రి వసతి కాలం, ఆరోగ్య బీమా కంపెనీలకు క్లెయిమ్ తీవ్రతను తగ్గించడానికి, ఖర్చు నియంత్రణలో సహాయపడతాయి. దీని ద్వారా హాస్పిటలైజేషన్ మాత్రమే కాకుండా, ఓపిడి, అలైడ్ కేర్ మరియు మానసిక ఆరోగ్యాన్ని కలిగిన బీమా ఉత్పత్తులకు మార్పు వేగవంతమవుతుంది.

## ఈక్విరస్ సెక్యూరిటీలు: ఉత్పన్నాల పన్ను ప్రభావం

2026 బడ్జెట్‌లో ఫ్యూచర్స్‌పై ఎస్టీటీ 0.02% నుంచి 0.05%, ఆప్షన్ ప్రీమియంపై 0.01% నుంచి 0.015% పెంచడం, ఆప్షన్ వినియోగం ఎస్టీటీని 0.125% నుంచి 0.15%కి పెంచడం ఎక్స్ఛేంజ్‌లు, బ్రోకర్లు, మరియు ఆస్తి సేవల రంగానికి ప్రతికూల ప్రభావం చూపవచ్చునిఈక్విరస్ సెక్యూరిటీలు పేర్కొంది. షేర్ బైబ్యాక్‌లను అన్ని షేరుదారులకు క్యాపిటల్ గైన్‌గా పరిగణించడం, ప్రమోటర్లకు 30% పన్ను, కంపెనీలకు 22% పన్ను విధించడం కూడా ప్రధాన పన్ను మార్పులు.



# పదేళ్ల పెట్టుబడుల ఫలితమే ఆపరేషన్ సిందూర్

**● దేశ రక్షణ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు**
**● బడ్జెట్ 2026 యూత్ డైలాగ్ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్**

న్యూఢిల్లీ : దేశ భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీకి తావివ్వదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అయితే విరుద్ధమైన డిమాండ్లను సమతుల్యం చేయడమే ఏ ఆర్థిక మంత్రికైనా ఎదురయ్యే అతిపెద్ద సవాలు అని పేర్కొన్నారు. ఆదివారం జరిగి బడ్జెట్ 2026 యూత్ డైలాగ్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ అవసరాల కోసం డబ్బు అవసరం అయినప్పటికీ, పన్నులు పెంచడమే ఎప్పుడూ సరైన మార్గం కాదని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

దేశ రక్షణ సంసిద్ధత విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. గత పదేళ్లుగా రక్షణ రంగంలో చేసిన నిరంతర పెట్టుబడుల ఫలితమే ఆపరేషన్ సిందూర్ అని ఆమె ఉదహరించారు. ఒకప్పుడు సైనికులకు కనీస పరికరాలు కూడా అందుబాటులో లేవని అన్నారు. మన సైనికులకు బుల్లెట్ప్రూఫ్ జాకెట్లు ఉండేది కాదని తెలిపారు. ఇక చేతిలో తుపాకీ ఉండేది కానీ అందులో పెట్టే బుల్లెట్ కూడా ఉండేది కాదని వ్యాఖ్యనించారు.

రైతుల సంక్షేమం- జాతీయ భద్రత మధ్య సమతుల్యం అవసరం

దేశ భద్రతను కాపాడుతూనే రైతుల సంక్షేమాన్ని కూడా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. 'రైతులు తగిన ఉత్పత్తి చేయాలి. అలాగే వారి ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. అది కూడా సరసమైన ధరలకు కొనుగోలు చేయాలి. అదే సమయంలో వినియోగదారులకు భారం కాకూడదు. ఈ నేపథ్యంలో సబ్సిడీలు ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. ఇవి పరస్పర విరుద్ధమైన డిమాండ్లు. వాటిని సమన్వయం చేయడమే ప్రతి ఆర్థిక మంత్రికి పెద్ద సవాలు' అని ఆమె వ్యాఖ్యానించారు.

కరోనా సంక్షోభం: శతాబ్దానికి ఒక్కసారి వచ్చే విపత్తు

కొవిడ్-19 కాలాన్ని 'ప్రత్యేకమైన, అరుదైన, శతాబ్దానికి ఒక్కసారి వచ్చే సంక్షోభం'గా ఆర్థికమంత్రి అభివర్ణించారు. వ్యాక్సిన్ కొనుగోలు అవసరం ఉన్నప్పటికీ, ప్రజలపై ఒక్క రూపాయి అదనపు పన్ను వేయొద్దని ప్రధాని మోదీ స్పష్టంగా చెప్పినట్టు ఆమె గుర్తు చేశారు. వ్యాక్సిన్ దేశంలో తయారైనా, విదేశాల నుంచి తెచ్చుకున్నా ప్రజల ప్రాణాలు కాపాడాల్సిందే అని అన్నారు. ఒక్క ఇంజెక్షన్కు ప్రజలు రూ.500 చెల్లించాలనడం సరైంది కాదని తెలిపారు. ఇక కరోనా సమయంలో అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం భారీగా రుణం తీసుకోవాల్సి వచ్చిందని ఆమె అంగీకరించారు. గత 5--6 సంవత్సరాల్లో భయం లేకుండా రుణం తీసుకుని పనిచేయాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. ప్రజలపై భారం పడకూడదనే ఉద్దేశంతో ఆర్థిక వ్యవస్థ కోలుకున్న తర్వాత రుణ భారాన్ని తగ్గించడంపైనే దృష్టి పెట్టినట్లు చెప్పారు.

ఈసారి విద్యార్థులతో

ఇక బడ్జెట్ అనంతరం సాధారణంగా మీడియాకు వరుస ఇంటర్వ్యూలు ఇచ్చే సంప్రదాయానికి భిన్నంగా, ఈసారి విద్యార్థులతో నేరుగా మాట్లాడాలనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. అందుకే వివిధ విశ్వవిద్యాలయాల నుంచి విద్యార్థులను పార్లమెంట్కు ఆహ్వానించి, వారితో నేరుగా సంభాషణ జరపాలని నిర్ణయించామని చెప్పారు. తాను పెరిగిన కాలంలో ఉన్న దేశానికి, నేటి భారత్కు ఉన్న తేడాను ప్రస్తావిస్తూ, విద్యార్థుల కోసం 'మెరుగైన భారత్'ను నిర్మించడమే లక్ష్యమని ఆమె చెప్పారు. గతం మొత్తం ప్రతికూలం కాదని స్పష్టం చేస్తూ, వలస పాలన తర్వాత ఆర్థిక వ్యవస్థ నెమ్మదిగా కోలుకోవడం వల్ల అభివృద్ధి ఆలస్యం అయిందని వివరించారు.వరసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్టును ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ఆదివారం రికార్డు సృష్టించారు. వేర్వేరు పదవీకాలాల్లో పదిసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ రికార్డుకు ఆమె చేరువవుతున్నారు. ఇక స్వాతంత్ర్యం వచ్చాక ఆదివారం బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రిగా చరిత్ర సృష్టించారు.

# 2026 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది మనమే

**● టీవీకే వార్షికోత్సవం వేళ దళపతి విజయ్ ధీమా**
**● ద్రావిడ రాజకీయాల్లో హీట్ పెంచిన విజయ్ వ్యాఖ్యలు ● ఎంజీఆర్ వారసత్వాన్ని విజయ్ అందిపుచ్చుకుంటారంటున్న పార్టీ వర్గాలు ● అదే జరిగితే డీఎంకే, ఏఐఏడీఎంకే కోటలు బద్ధలు ఖాయమని వ్యాఖ్యలు**



చెన్నై : తమిళ సినీ రంగంలో అగ్ర నటుడిగా వెలుగొందుతున్న దళపతి విజయ్.. ఇప్పుడు రాజకీయ క్షేత్రంలోనూ తన సత్తా చాటేందుకు సిద్ధం అయ్యారు. ముఖ్యంగా ఆయన స్థాపించిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) పార్టీ మూడవ వార్షికోత్సవం సందర్భంగా విజయ్ పార్టీ శ్రేణులకు పంపిన లేఖ ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం మనదే అంటూ చేసిన వ్యాఖ్యలు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

2026 ఎన్నికల్లో సరికొత్త అధ్యాయం..

రాబోయే 2026 అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడు చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ఉండబోతున్నాయని విజయ్ జోస్యం చెప్పారు. దీనికి ప్రధాన కారణం తమ పార్టీ రాజకీయ ప్రవేశమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "స్పష్టత, వ్యూహం, అంకిత భావంతో మనం అధికార పీఠం వైపు అడుగులు వేయాలి. ప్రజల అండదండలతో మన ప్రజాస్వామ్య లక్ష్యాన్ని కచ్చితంగా చేరుకుంటాం" అని విజయ్ తన లేఖలో పేర్కొన్నారు. టీవీకేను ఒక అంతులేని సముద్రంతో, విశాలమైన ఆకాశంతో పోల్చిన ఆయన.. సామాన్యుడిని రాజకీయంగా సాధికారం చేసే యుద్ధ భేరిగా తమ పార్టీ నిలుస్తుందని ఆకాంక్షించారు.

సవాళ్లు ఎదురైనా తగ్గని పట్టు..

విజయ్ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. గతేడాది కరూర్ ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటనపై సీబీఐ విచారణ ఎదుర్కొంటున్నప్పటికీ.. ఆయన తన రాజకీయ సంకల్పాన్ని వదులుకోలేదు. అంతేకాకుండా ఆయన చివరి చిత్రం 'జననాయగన్' సెన్సార్ బోర్డు వద్ద చిక్కుకోవడంతో విడుదల ఆలస్యం అవుతోంది. ఇన్ని ఆటంకాలు ఎదురైనా.. తన పర్యటనలను తిరిగి ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహించేందుకు విజయ్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

రాజకీయ శత్రువులు వీరే..

కూటములకు సంబంధించి విజయ్ తన వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. అధికార డీఎంకేను తన రాజకీయ శత్రువుగా, బీజేపీని సైద్ధాంతిక శత్రువుగా ఆయన ప్రకటించారు. బీజేపీతో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ వంటి పార్టీలతో చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతున్నా.. ప్రస్తుతం రాష్ట్రంలో డీఎంకే, ఏఐఏడీఎంకే, టీవీకే, సీమాన్ నేతృత్వంలోని ఎన్టీకే మధ్య చతుర్ముఖ పోటీ నెలకొనే సూచనలు కనిపిస్తున్నాయి.ఎన్నికల సంఘం టీవీకే పార్టీకి 'విజిల్' గుర్తును కేటాయించడం పార్టీ శ్రేణుల్లో కొత్త జోష్ నింపింది. అభ్యర్థుల ఎంపిక తుది దశకు చేరుకోగా.. విజయ్ స్వయంగా చెన్నైలోని ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గతంలో ఎంజీఆర్, జయలలిత వంటి చరిత్రాత్మక నాయకులు సినీ రంగం నుంచి వచ్చి ముఖ్యమంత్రులుగా మారిన చరిత్రను విజయ్ పునరావృతం చేస్తారని ఆయన అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.




# పాక్ ఆర్మీకి ముచ్చెమటలు

**● ఆత్మాహుతి దాడి చేసిన ఇద్దరు బలూచ్ మహిళలు**
**● వీర యోధుల వీరమరణం.. పొందారంటున్నబలూచిస్తాన్ లిబరేషర్ ఆర్మీ**

పెషావర్ : పాకిస్తాన్లో బలూచిస్తాన్ లిబరేషర్ ఆర్మీపోరాటం ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బలూచ్ ఫైటర్ల ధాటికి పాకిస్తాన్ సైన్యం కూడా వణికిపోతోంది. ముఖ్యంగా, ఇద్దరు మహిళా ఆత్మాహుతి యోధులు చేసిన పోరాటం ఇప్పుడు వైరల్ అవుతోంది. వీరిద్దరికి సంబంధించిన వీడియో పాక్తో పాటు భారత్లో వైరల్గా మారింది. బీఎల్ఏ పాక్కు వ్యతిరేకంగా "ఆపరేషన్ హెరోఫ్"ని ప్రారంభించింది. గ్వాదర్ ఫ్రంట్లో పాక్కు వ్యతిరేకంగా పాకిస్తానీ భద్రతా బలగాలపై ఇద్దరు మహిళలు జరిపిన పోరాటం జరిపారు.చివరకు వీరోచిత పోరాటంలో వీరిద్దరు కూడా వీర మరణం పొందారు. గత రెండు రోజులుగా బలూచిస్తాన్లో బలూచ్ ఆర్మీ సమన్వయ దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో చాలా మంది పాక్ సిబ్బందితో పాటు పెద్ద ఎత్తున బీఎల్ఏ ఫైటర్స్ మరణించారు. వైరల్ అవుతున్న వీడియోలో ఉన్న మహిళ హవా బలూచ్ అని బీఎల్ఏ చెప్పింది.. తమ సైన్యంపై దాడిలో మహిళలు పాల్గొన్నట్లు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చెప్పారు. మరో యోధురాలిని అసిఫా మెంగల్ అని బీఎల్ఏ చెప్పింది.పాక్ ఆర్మీకి వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొంటున్న వీడియోలో, వీరిద్దరు బలూచ్ ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. "బలూచ్ జాతి ప్రజలారా, ఈ రోజు మీ సోదరీమణులలో ఒకరు పంజాబీ సైన్యాన్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు మీరు ధైర్యంతో ముందుకు రావాలి. మనకు వేరే మార్గం లేదు. తమను ఎదుర్కోవడానికి పాక్ ఆర్మీ భయంతో ముందుకు రావడం లేదు. పాక్ మనల్ని ఎదుర్కోలేదు" అని చెప్పడం వినవచ్చు. "ఈ రోజు ఎంతో ఆనందంగా ఉంది. మనం శత్రువులను ఎదుర్కొంటున్నాము. ఈ రోజు బలూచ్ మహిళల్ని వారు తేలికగా తీసుకోలేరని చూపిస్తాం" అని పేర్కొంది. యుద్ధం ఎలా ఉందని వీడియో రికార్డ్ చేస్తున్న వ్యక్తి అడిగితే.. సరదాగా ఉందని ఆమె సమాధానం ఇచ్చింది. గ్వాదర్ ఫ్రంట్ సమీపంలో పాకిస్తాన్ భద్రతా సిబ్బందిని తమ బృందం చంపిందని ఆమె చెప్పింది."బలూచ్ జాతీ మేల్కోవాలి. బలూచ్ యోధులు ఒకరితో ఒకరు నిలబడాలి. శత్రువులు(పాకిస్తాన్) రోజులు లెక్కించుకోవాలి. వారికి అంత బలం లేదు. బలోచ్ జాతి శత్రువులకు ఎప్పటికీ తలవంచదు. ఈరోజు యోధులు తమ ప్రాణాలు త్యాగం చేస్తున్నారు. తమను తాము ముక్కలు చేసుకుంటున్నారు. కొందరు ఇప్పటికీ డబ్బుల కోసం పాక్ తరుపున గూఢచర్యం చేస్తున్నారు" అని అన్నారు. వీడియో చివరలో హవా బలూచ్ పోరాటంలో మరణించిన విజువల్స్తో వీడియో పూర్తయింది.మీడియా కథనాల ప్రకారం, హవా బలూచ్ ఒక జెన్ జీ యువతి. ఆమె తండ్రి 2021లో పాక్ భద్రతా బలగాల చేతిలో మరణించారు. ఈయన కూడా బీఎల్ఏ యోధుడే. తాజాగా జరిగిన దాలుల్లో పాక్ సైన్యం చెబుతున్న దాని ప్రకారం, శనివారం 92 మంది వేర్పాటువాదులు, శుక్రవారం 41 మంది మరణించినట్లు చెప్పింది. అయితే, బీఏఏ మాత్రం 18 మంది తమ వారు చనిపోయినట్లు వెల్లడించింది.

# షేక్ హసీనాకు 10 ఏళ్ల జైలు శిక్ష

**● ప్లాట్ల స్కామ్లో బంగ్లా కోర్టు సంచలన తీర్పు ● పూర్వాచల్ ప్లాట్ల కుంభకోణంలో దోషులుగా నిర్ధారణ**
**● హసీనా మేనకోడలు, బ్రిటన్ మాజీ మంత్రి తులిప్కు నాలుగేళ్లు- కుమారుడు బాబీకి ఏడేళ్లు**



ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. రాజధాని ఢాకాలోని 'పూర్వాచల్ న్యూ టౌన్' ప్రభుత్వ ప్రాజెక్టులో ప్లాట్ల కేటాయింపులో భారీగా అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై విచారణ జరిపిన న్యాయస్థానం, ఆమెను దోషిగా తేల్చింది. ఏకంగా 10 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. రెండు వేర్వేరు కేసుల్లో తలా ఐదేళ్ల చొప్పున మొత్తం పదేళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తూ ఢాకా ప్రత్యేక జడ్జి కోర్టు న్యాయమూర్తి రాబియుల్ ఆలం సోమవారం ఈ తీర్పును వెలువరించారు. ఈ తీర్పుతో బంగ్లాదేశ్ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి.

బ్రిటన్ ఎంపీకి కూడా జైలు : ఈ కేసులో షేక్ హసీనా మాత్రమే కాదు, ఆమె కుటుంబ సభ్యులు కూడా దోషులుగా తేలారు. హసీనా మేనకోడలు, ప్రస్తుతం బ్రిటన్ పార్లమెంటు సభ్యురాలిగా ఉన్న తులిప్ రిజ్వానా సిద్ధిఖ్కు కూడా కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఆమెకు రెండు కేసుల్లో రెండేళ్ల చొప్పున మొత్తం నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. తులిప్ సిద్ధిఖ్, షేక్ హసీనా సోదరి షేక్ రెహానా కుమార్తె కావడం గమనార్హం. ఆమె బ్రిటన్లో గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. హసీనా కుమారుడు రాద్వాన్ ముజీబ్ సిద్ధిఖ్ (బాబీ)కి కూడా కోర్టు ఏడేళ్ల జైలు శిక్షను ఖరారు చేసింది. ఈ కేసులో మరో నిందితురాలు అజ్మీనా సిద్ధిఖ్కు కూడా న్యాయస్థానం ఏడేళ్ల శిక్షను విధించింది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని వీరంతా అక్రమాలకు పాల్పడ్డారని కోర్టు నిర్ధారించింది.

అసలు కేసు ఏంటి?

అధికారంలో ఉన్నప్పుడు షేక్ హసీనా తన పరపతిని దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి. రాజధానిలోని అత్యంత విలువైన ప్రాంతమైన 'పూర్వాచల్ న్యూ టౌన్' ప్రభుత్వ ప్రాజెక్టులో నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను కేటాయించారని ఏసీసీ కేసులు పెట్టింది. ఒక కేసులో 20 కథాల ప్లాటు, మరో కేసులో 10 కథాల ప్లాటును తమ వారికి అక్రమంగా కట్టబెట్టారని అభియోగాలు మోపారు. ఈ అక్రమాల్లో హసీనా, ఆమె కుటుంబ సభ్యులు కీలక పాత్ర పోషించారని దర్యాప్తులో తేలింది.

దర్యాప్తు సాగిందిలా : ఈ అక్రమాలపై బంగ్లాదేశ్ అవినీతి నిరోధక సంఘం వేగంగా స్పందించింది. 2025 జనవరి 13న మొత్తం 16 మందిపై ఏసీసీ కేసులు నమోదు చేసింది. దర్యాప్తు పూర్తి చేసి 2025 మార్చి 10న మొత్తం 18 మంది నిందితులపై ఛార్జ్ షీట్ దాఖలు చేసింది. 2025 జూలై 31న కోర్టు ఛార్జీలను నమోదు చేసి విచారణను అధికారికంగా ప్రారంభించింది. ఈ కేసులో మొత్తం 31 మంది సాక్షులను కోర్టు విచారించింది. దర్యాప్తు అధికారి అఫ్నాన్ జన్నత్ కేయా సాక్ష్యాన్ని చివరగా నమోదు చేశారు. జనవరి 5న సాక్షుల విచారణ పూర్తవ్వగా, సోమవారం తుది తీర్పు వెలువడింది.

దేశం విడిచి పారిపోయిన హసీనా : బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రలో గత ఏడాది (2024) పెను సంచలనం నమోదైంది. 2024 జూలైలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థులు చేపట్టిన ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. అది కాస్తా తీవ్రరూపం దాల్చి ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా మారింది. ఆందోళనకారులు ప్రధాని నివాసాన్ని ముట్టడించడంతో, ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి హుటాహుటిన ప్రాణభయంతో భారతదేశానికి పారిపోయి ఆశ్రయం పొందారు.హసీనా పారిపోయిన తర్వాత నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వం హసీనా హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఉక్కుపాదం మోపుతోంది. హసీనా, ఆమె క్యాబినెట్ మంత్రులు, అవామీ లీగ్ నేతలపై వరుసగా కేసులు పెడుతూ న్యాయపరమైన చర్యలు తీసుకుంటోంది. తాజా తీర్పు కూడా ఆ క్రమంలోనే వచ్చింది.



# దలైలామాకు 'గ్రామీ' అవార్డు

**● 90 ఏళ్ల వయసులో దలైలామా రికార్డు ● మతం ముసుగులో ఉన్న రాజకీయ ప్రవాసికి అవార్డా? నని చైనా ఆగ్రహం**

టిబెట్ : టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ప్రతిష్ఠాత్మక 'గ్రామీ' అవార్డు లభించడంపై చైనా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 90 ఏళ్ల వయసులో దలైలామా ఆ అరుదైన ఘనతను సొంతం చేసుకున్న పరిణామం, చైనాకు ఏమాత్రం రుచించినట్లు లేదు. దీంతో ఆ దేశ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ మీడియా వేదికగా పలు వ్యాఖ్యలు చేశారు. దలైలామా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని, ఆయన మతం ముసుగులో ఉన్న రాజకీయ ప్రవాసి అని ఆరోపించారు.చైనాను విడదీయడానికి ప్రయత్నిస్తున్న వేర్పాటువాది దలైలామా అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి అవార్డులను అడ్డుపెట్టుకుని చైనా వ్యతిరేక అజెండాను ప్రచారం చేస్తున్నారని, దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ వేదికలు చైనా వ్యతిరేక శక్తులకు మద్దతు ఇవ్వకూడదని హెచ్చరించారు.

దలైలామా స్పందన : అయితే చైనా విమర్శల పట్ల దలైలామా స్పందించారు. ఆ అవార్డును తాను వ్యక్తిగత గెలుపుగా చూడటం లేదని చెప్పారు. ప్రపంచంలో శాంతి, కరుణ, అహింస, పర్యావరణం పట్ల ప్రేమ అవసరమని ఆయన గుర్తుచేశారు. గ్రామీ పురస్కారం ద్వారా మానవతా విలువలు మరింత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సంగీతం, కళల ద్వారా మంచి విషయాలు నలుదిశలా వ్యాపిస్తాయని ఆయన పేర్కొన్నారు.కాగా ప్రతిష్ఠాత్మక 'గ్రామీ అవార్డుల' వేడుకలో పాప్ సింగర్లు, రాక్ స్టార్ల కోలాహలం మధ్య ఆధ్యాత్మిక స్వరం ప్రపంచాన్ని ఆకర్షించింది. అమెరికాలోని కాలిఫోర్నియా వేదికగా ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో, 90 ఏళ్ల వయసులో దలైలామా ఈ అరుదైన ఘనతను సాధించడం విశేషం. కేవలం వినోద రంగానికే పరిమితం కాకుండా, వైవిధ్యమైన గొంతుకలకు గ్రామీ అకాడమీ పట్టం కట్టింది.

దిగ్గజాలను వెనక్కి నెట్టి : ఈ విజయం దలైలామాకు అంత సులభంగా రాలేదు. ఈ విభాగంలో ఆయనకు గట్టి పోటీ ఎదురైంది. ప్రముఖ గ్రామీ హోస్ట్ ట్రెవర్ నోవా కూడా పోటీలో ఉన్నారు. అలాగే అమెరికా సుప్రీం కోర్టు జడ్జి కెటాన్జీ బ్రౌన్ జాక్సన్ వంటి ఉద్దండులు బరిలో నిలిచారు. అయితే, వీరందరినీ ఓడించి దలైలామా విజేతగా నిలిచారు. ఆయన గొంతులోని మాధుర్యం, చెప్పిన విషయాల్లోని లోతు జ్యూరీని మెప్పించింది.

ఆడియో బుక్స్కు ఆదరణ : సాధారణంగా గ్రామీ అంటే పాటలు, ఆల్బమ్లు మాత్రమే అని అనుకుంటారు. కానీ ఈసారి ది రికార్డింగ్ అకాడమీ తన పరిధిని విస్తరించింది. 'ఆడియో బుక్స్, నరేషన్, స్టోరీ టెల్లింగ్' విభాగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. ఇందులో భాగంగానే దలైలామా చేసిన 'స్పోకెన్ వర్డ్ రికార్డింగ్'కు ఈ అవార్డు వరించింది. 90 ఏళ్ల వయసులోనూ ఆయన ప్రపంచంతో మమేకమవడానికి ఎంచుకున్న ఈ కొత్త మార్గం అందరినీ ఆశ్చర్యపరిచింది.

వినోదానికి అతీతంగా గ్రామీ : గ్రామీ చరిత్రలో వినోద రంగానికి చెందని వ్యక్తులు అవార్డులు గెలుచుకోవడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ పలువురు ప్రముఖులు ఈ ఘనత సాధించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా రెండు సార్లు గ్రామీ గెలుచుకున్నారు.దలైలామా ఆధ్యాత్మికపరమైన వ్యక్తి కాదని, ఆయన మతం ముసుగులో ఉన్న రాజకీయ ప్రవాసి అని ఆరోపించారు. 2006లో 'డ్రీమ్స్ ఫ్రమ్ మై ఫాదర్', 2008లో 'ది ఆడాసిటీ ఆఫ్ హోప్' ఆడియో బుక్స్ కోసం ఆయనకు ఈ అవార్డులు వచ్చాయి. బరాక్ సతీమణి మిచెల్ ఒబామా కూడా తక్కువేం కాదు. ఆమె కూడా రెండు గ్రామీలను కైవసం చేసుకున్నారు. 2020లో 'బికమింగ్', 2024లో 'ది లైట్ వి క్యారీ' పుస్తకాలకు ఆమెకు ఈ గౌరవం దక్కింది. యాపిల్ దిగ్గజం స్టీవ్ జాబ్స్కు కూడా గ్రామీ వరించింది. ఐపాడ్ ద్వారా సంగీత ప్రపంచంలో ఆయన తెచ్చిన విప్లవానికి గుర్తింపుగా, 2012లో మరణానంతరం 'ట్రస్టీస్ గ్రామీ' అవార్డును అందించారు.




## జడ్జీల నియామకాల్లో
# ఏకరూపత ఉండాలి

**● దేశవ్యాప్తంగా న్యాయ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగాలి**
**● ఐఏఎస్, ఐపీఎస్ తరహాలోనే అఖిల భారత న్యాయ సేవ ఏర్పాటు చేయాలి ● రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా న్యాయ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఐఏఎస్ , ఐపీఎస్ తరహాలోనే అఖిల భారత న్యాయ సేవ ను వెంటనే ఏర్పాటు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇవాళ ఆయన రాజ్యసభ లో మాట్లాడుతూ.. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో ప్రస్తుతం ఉన్న విధానం వల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీని స్థానంలో ఓ జాతీయ స్థాయి వ్యవస్థను తీసుకురావాలనిసూచించారు. యూపీఎస్సీ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల మాదిరిగానే, న్యాయమూర్తుల ఎంపికకు కూడా ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఉండాలని కామెంట్ చేశారు. దీంతో ప్రతిభావంతులైన యువతకు న్యాయ వ్యవస్థలో సరైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

అఖిల భారత న్యాయ సేవ ఏర్పాటుతో ఎస్సీ , ఎస్టీ , బీసీ ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయ వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం లభిస్తుందని లక్ష్మణ్ అన్నారు. నియామకాల్లో పారదర్శకత పెరగడం వల్ల న్యాయ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. సమర్థులైన న్యాయమూర్తులు తక్కువ వయస్సులోనే విధుల్లోకి రావడం వల్ల, కోర్టుల్లో ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని అన్నారు.నాంపల్లి ఫైర్ యాక్సిడెంట్ ఎఫెక్ట్.. 70 చోట్ల తనిఖీలు

రాజ్యాంగ నిబంధనల ప్రస్తావన..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 312 ప్రకారం అఖిల భారత న్యాయ సేవను ఏర్పాటు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని లక్ష్మణ్ గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఒకే రకమైన నిబంధనలు, వేతనాలు శిక్షణా విధానం ఉండటంతో న్యాయ పంపిణీ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికే అనేక రాష్ట్రాలు, న్యాయ నిపుణులు దీనిపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారని, త్వరలోనే కేంద్రం దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని డాక్టర్ లక్ష్మణ్ కేంద్ర ప్రభుత్వం దృష్టి తీసుకొచ్చారు.

# రాహుల్ గాంధీ మైక్ కట్

**● డోక్లామ్ అంశంపై ఆర్మీ మాజీ చీఫ్ బుక్ ప్రస్తావన..**
**● భారత్, చైనా ఘర్షణ గురించి ప్రస్తావించిన రాహుల్ గాంధీ**
**● ఆర్మీ మాజీ చీఫ్ ఎం ఎం నరవాణే రాసిన పుస్తకంపై వివాదం**
**● మ్యాగజైన్లో అంశాలను ప్రస్తావించడంపై అభ్యంతరం**



న్యూఢిల్లీ : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా సోమవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డోక్లామ్ అంశాన్ని ప్రస్తావించడంతో గందరగోళం నెలకుంది. ఆర్మీ మాజీ చీఫ్ ముకుంద్ నరవాణే రాసిన పుస్తకంలోని ఓ వ్యాక్యాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించడంపై లోక్సభ స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ చెప్పిన పుస్తకం ఎక్కడుంది అని స్పీకర్ ప్రశ్నించారు. రూల్స్ అతిక్రమించవద్దని, పుస్తకం ప్రామాణికత చెప్పాలని పేర్కొన్నారు. సభలో పేపర్ కటింగ్స్, ప్లకార్డులు, ఫ్లేక్సీలు ప్రదర్శించడం నిషేధమని స్పీకర్ వ్యాఖ్యానించారు. సబ్జెక్ట్ మాట్లాడాలంటూ రాహుల్ గాంధీ మైక్ కట్ చేయడంతో కాంగ్రెస్ సహ ప్రతిపక్ష ఎంపీలు తమ సీట్ల నుంచి లేచి నిరసన తెలిపారు.కేంద్రం నుంచి ఏదో ఒక సమాధానం వస్తుందనే తాను ఈ అంశాన్ని ప్రస్తావించనని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా పుస్తకం ప్రామాణికత ఏంటో చెప్పాలని స్పీకర్ ప్రశ్నించగా.. ఆ పుస్తకాన్ని విడుదల చేయకుండా అడ్డుకున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీంతో స్పీకర్, రాహుల్ గాంధీ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.రాహుల్ గాంధీ మాత్రం 'వారిని అంతగా భయపెడుతున్నది అందులో ఏముంది? ఒకవేళ భయపడకపోతే, నన్ను చదవడానికి అనుమతించాలి' అన్నారు.రాహుల్ మాట్లాడుతుండగా రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ జోక్యం చేసుకున్నారు. ' లోక్సభ ప్రతిపక్ష నాయకులు (రాహుల్ గాంధీ) ఉటంకిస్తున్న పుస్తకాన్ని సభ ముందు ఉంచాలని నేను కోరుకుంటున్నాను, ఎందుకంటే ఆయన ప్రస్తావిస్తున్న ఆ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు' అని అన్నారు. అయితే, సభలో పేపర్లు, పుస్తకాలు చదవద్దు అంటూ అధికార పక్షం అభ్యంతరం వ్యక్తం చేసింది.రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రతిపక్ష పార్టీ ఎంపీలు గళమెత్తారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. 'చైనాకు సంబంధించిన ఈ అంశం చాలా సున్నితమైంది.. లోక్సభలో ప్రతిపక్ష నేతను మాట్లాడటానికి అనుమతించాలి' అని కోరారు. రాహుల్ గాంధీ పదేపదే 'చైనీస్ ట్యాంకులు' అనే పదాన్ని పలకడాన్ని సభలోని దాదాపు ప్రతి బీజేపీ నాయకుడు వ్యతిరేకించారు.

# బంగాళాఖాతం నో ఫ్లై జోన్

**● డీఆర్డీవో రహస్య పరీక్షలు?**
**● ఇప్పటికే రష్యా నుంచి ఎస్--500 కొనుగోలుకు ఒప్పందం**
**● 5, 6 తేదీల్లో బంగాళాఖాతంలో 3,190 కిలోమీటర్ల విస్తీర్ణంలో విమానాల రాకపోకలు నిషిద్ధం**

న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్కు శత్రువులపై స్పష్టత వచ్చింది. దీంతో భారత్ మరింత అప్రమత్తమైంది. మారిన యుద్ధ రీతులతో సరికొత్త టెక్నాలజీ ఆయుధాలను స్వయంగా తయారు చేయడంపై దృష్టిపెట్టింది. ఈ క్రమంలో భారీగా బడ్జెట్ను కూడా కేటాయించింది. మరోవైపు రష్యా నుంచి ఎస్--500 కొనుగోలుకు ఒప్పందం చేసుకుంది. డ్రోన్ ఆయుధాలు తయారు చేస్తోంది. ఆపరేషన్ సిందూర్లో కీలక పాత్ర పోషించిన బ్రహ్మోస్ను అప్గ్రేడ్ చేసింది. ఆయుధ పరీక్షల కోసం గతేడాది డిసెంబర్లో వరుసగా 15 రోజులు నో ఫ్లై జోన్గా ప్రకటించింది. తాజాగా ఫిబ్రవరి 5, 6 తేదీల్లో బంగాళాఖాతంలో 3,190 కిలోమీటర్ల విస్తీర్ణంలో విమానాల రాకపోకలు ఆగిపోతున్నాయి. భారత్ జారీ చేసిన నోటామ్ ద్వారా విధించిన ఈ ఆంక్షలు పొరుగు దేశాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.గత పరీక్షలతో పోలిస్తే ఈసారి ప్రాంతం గణనీయంగా పెరిగింది. డీఆర్డీవో సముద్ర ఆధారిత లాంగ్ రేంజ్ క్షిపణులు లేదా అధునాతన మిస్సైళ్ల పరీక్షణకు ఇది సిద్ధం చేస్తున్నట్లు నిపుణులు అంచనా. ఈ ప్రయోగాలు భారత సైనిక సామర్థ్యాన్ని చేసే లక్ష్యంతో జరుగుతున్నాయి.

రాష్ట్రీయం ఆంధ్రప్రదేశ్

# ముగిసిన అరకు ఉత్సవ్

● ఆదివాసీ ఫ్యాషన్ షోలో మెరిసిన కలెక్టర్లు..

● గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించిన షో




అరకు (విశాఖపట్నం): ప్రకృతి అందాల నడుమ నిర్వహిస్తున్న అరకు ఉత్సవ్--2026 చివరి రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షోలో ఐఏఎస్ అధికారులు స్వయంగా పాల్గొని అందరి మనసులు దోచుకున్నారు. .. భార్యాభర్తలైన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్.. అరకు ఉత్సవ్ చివరి రోజున స్థానిక గిరిజన బాలికతో కలిసి ప్రత్యేకంగా ఆదివాసీ ఫ్యాషన్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దినేష్ కుమార్, కలెక్టర్ విజయ కృష్ణన్ సంప్రదాయ గిరిజన వేషధారణలో ర్యాంప్‌పై నడిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు పాడేరు ఐటీడీఏ పీవో తిరువనిఖ్రీ పూజ.. అల్లూరి అసిస్టెంట్ కలెక్టర్, టీడీపీ నాయకులు గిడ్డి ఈశ్వరి, దొన్నుదొర.. కూడా ఫ్యాషన్ షోలో పాల్గొని కార్యక్రమానికి మరింత వన్నె తీసుకొచ్చారు.సాధారణంగా తీవ్రమైన పని ఒత్తిడిలో ఉండే ఐఏఎస్ అధికారులు ఇలా ఆదివాసీ ప్రజలతో మమేకమవడం చూసి, కార్యక్రమానికి హాజరైన ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేశారు. అధికారుల భాగస్వామ్యం వల్ల ఫ్యాషన్ షో మరింత ప్రత్యేకంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలా ఆటవిడుపుగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో అధికారులు పాల్గొంటే వారి పనితీరు మరింత ఉత్సాహంగా ఉంటుందని, ప్రజలతో అనుబంధం కూడా బలపడుతుందని స్థానికులు వ్యాఖ్యానించారు. మొత్తానికి అరకు ఉత్సవ్--2026లో ఈ ఫ్యాషన్ షో ఒక గుర్తుండిపోయే ఘట్టంగా నిలిచిపోయింది.

## మేడారం ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు

● కేటీఆర్.. నీ దురహంకారం తగ్గించుకో

● ప్రతిపక్షాలపై ఫైర్ అయిన మంత్రి సీతక్క



తెలంగాణ, బ్యూరో ప్రతినిధి : ములుగు ప్రపంచ ప్రఖ్యాత శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతర ప్రతిష్టను దెబ్బతీసేలా కావాలనే కొంతమంది రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు, కొందరు స్వాములు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతరను సక్సెస్ చేయడంలో సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర నిర్వహణ, ఏర్పాట్లపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. కోట్లాది భక్తుల పాల్గొనడంతో జాతర ఘన విజయాన్ని సాధించిందని, ఆ విజయాన్ని జీర్ణించుకోలేకనే కేటీఆర్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందించి, పారిశుధ్యం, త్రాగునీరు, రవాణా, భద్రత వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమర్థవంతంగా ఏర్పాటు చేసిందని ఆమె స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యాలే లక్ష్యంగా రాత్రింబవళ్లు శ్రమించిన అధికారులూ, ఉద్యోగుల కృషిని కేటీఆర్ తక్కువ చేయడం బాధాకరమని విమర్శించారు. అసత్య వ్యాఖ్యలతో ప్రజలను గందరగోళానికి గురిచేయాలని చూస్తే తగిన విధంగా ఎదుర్కొంటామని హెచ్చరించిన మంత్రి, "కేటీఆర్... నీ దురహంకారాన్ని తగ్గించుకో. ప్రజల విశ్వాసాన్ని పొందిన ఈ జాతరను రాజకీయంగా దుష్ప్రచారం చేయడం సరికాదు" అని హితవు పలికారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదం, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినప్పటికీ సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమన్నారు. శుక్రవారం సాయంత్రం విఐపి వాహనాలు భారీగా రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడిందని, అది బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు. కొంతమంది విఐపిలు వందలాది మందితో, అనేక వాహనాలతో రావడం వల్లే ఇబ్బందులు తలెత్తాయన్నారు. వ్యక్తిగత భూముల్లో జరిగిన చిన్న చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరితమని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా అక్రమాలు చేస్తే తామే బాధ్యత వహిస్తామని స్పష్టం చేశారు. జాతరలో ప్రమాదాలు జరుగుతాయని, ప్రాణనష్టం జరుగుతుందని యూట్యూబ్‌లు, టీవీ ఛానళ్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఈసారి మాస్‌తో పాటు క్లాస్, సూపర్ క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్ నరేటివ్‌ను సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడితే మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమన్నారు. జాతరలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు,పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని తెలిపారు. సమ్మక్క--సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టం చేశారు.

# వైసీపీ వైఖరిపై రాజకీయ ఉత్కంఠ..!

● అసెంబ్లీ సమావేశాలపై వైసీపీ నిర్ణయం కోసం ఎదురుచూపులు ● అసెంబ్లీకి వస్తారా? దూరమేనా?

● రాష్ట్రవ్యాప్తంగా జోరుగా రాజకీయ చర్చ ● ప్రజాప్రతినిధుల బాధ్యతపై ప్రశ్నలు ● అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఈ నెల 11 వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వైసీపీ వైఖరి పై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీకి హాజరవుతారా? లేక సమావేశాలను బహిష్కరిస్తారా? అనే అంశం పై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా చర్చ సాగుతోంది. ప్రతిపక్ష హోదా, ప్రజా సమస్యలపై పోరాటం పేరుతో గతంలో వైసీపీ అసెంబ్లీకి దూరంగా ఉన్న నేపథ్యంలో ఈసారి ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది రాజకీయంగా కీలకంగా మారింది. ప్రజల తరఫున గొంతెత్తాల్సిన ప్రతిపక్షం సభలో ఉండాలన్న అభిప్రాయం ఒకవైపు వినిపిస్తుండగా, ప్రభుత్వ వైఖరికి నిరసనగా బహిష్కరణ కొనసాగించాలన్న స్వరం మరోవైపు వినిపిస్తోంది. అధికార పార్టీ నేతలు మాత్రం ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీకి రాకపోవడం ప్రజల తీర్పును అవమానించడమేనని విమర్శలు గుప్పిస్తున్నారు.రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతున్న వేళ వైసీపీ వైఖరి పై రాజకీయ వర్గాల్లో తీవ్రమైన ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీకి హాజరవుతారా? లేక సమావేశాలను బహిష్కరించడానికే పరిమితమవుతారా? అనే ప్రశ్న రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చాంశంగా మారింది. ప్రతిపక్షంగా ప్రజల తరఫున గొంతెత్తాల్సిన బాధ్యత ఉన్న పార్టీ సభకు దూరంగా ఉండటం సమంజసమేనా అన్న ప్రశ్నలు విస్తృతంగా వినిపిస్తున్నాయి. గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష హోదా విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు నిరసనగా వైసీపీ సభను బహిష్కరించింది. అయితే ఈసారి పరిస్థితులు భిన్నంగా ఉన్నాయా? ప్రజా సమస్యలపై చర్చకు వేదికైన అసెంబ్లీకి హాజరవడం ద్వారానే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం ఒకవైపు బలపడుతోంది. మరోవైపు ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభకు దూరంగా ఉండడమే రాజకీయంగా సరైన నిర్ణయమని వైసీపీ శ్రేణులు వాదిస్తున్నాయి. అధికార పార్టీ నేతలు మాత్రం ప్రతిపక్షం అసెంబ్లీకి రాకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తుందని విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ సభలో చర్చల్లో పాల్గొనాల్సిందేనని, ప్రజా సమస్యలపై పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ కూడా కీలక వేదిక అని స్పష్టం చేస్తున్నారు. ప్రతిపక్షం లేకుండా సభ నిర్వహించడంపై ప్రజల్లోనూ అసంతృప్తి పెరుగుతోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.ఇదిలా ఉండగా వైసీపీ లోపల కూడా ఈ అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. కొందరు నేతలు సభకు వెళ్లి ప్రభుత్వ విధానాలను నిలదీయాలని సూచిస్తుండగా, మరికొందరు బహిష్కరణ కొనసాగిస్తేనే రాజకీయ సందేశం బలంగా వెళ్తుందని భావిస్తున్నారని తెలుస్తోంది. పార్టీ అధినేత తుది నిర్ణయం తీసుకునే వరకు స్పష్టత రావడం కష్టమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, రైతు సమస్యలు, ఉద్యోగావకాశాలు, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై అసెంబ్లీ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందన్న ప్రజాభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఇలాంటి సమయంలో ప్రతిపక్ష పాత్ర మరింత కీలకమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఆర్థిక పరిస్థితి వంటి అంశాలపై ప్రభుత్వం సమగ్రంగా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉందని మంత్రులు స్పష్టం చేస్తున్నారు. రైతులు, మహిళలు, యువత, పేద వర్గాలకు సంబంధించిన సమస్యలపై సభలో చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉండగా, ప్రతిపక్షం సభకు దూరంగా ఉండటం రాజకీయ వ్యూహమే తప్ప ప్రజాహితానికి అనుకూలం కాదని ప్రభుత్వం పేర్కొంటోంది. ప్రజా సమస్యలపై రోడ్లపై రాజకీయాలు చేయడం కన్నా, అసెంబ్లీ వేదికగా చర్చ జరిపితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అధికార వర్గాలు అంటున్నాయి. సభలో పాల్గొని ప్రశ్నలు వేయడం, చర్చల్లో పాల్గొనడం, ప్రభుత్వాన్ని నిలదీయడం ప్రతిపక్షపు మౌలిక బాధ్యత అని ప్రభుత్వం గుర్తు చేస్తోంది.ఇదిలా ఉండగా అసెంబ్లీకి రాకపోతే ప్రతిపక్ష హోదా, జీతభత్యాలు, సౌకర్యాల విషయంలోనూ ప్రజల్లో సందేహాలు తలెత్తుతున్నాయని అధికార పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజల ప్రతినిధులుగా ఎన్నికైన వారు సభకు రాకుండా రాజకీయ లాభనష్టాలకే ప్రాధాన్యం ఇవ్వడం సరైన దారి కాదని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలపై పారదర్శకంగా చర్చకు సిద్ధంగా ఉందని, ప్రతిపక్షం సభకు రావాల్సిందేనని స్పష్టమైన సందేశం ఇస్తోంది. ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అసెంబ్లీకి దూరంగా ఉండడం ద్వారా వైసీపీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**అధికార-ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం**

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అధికార పార్టీ, వైసీపీ మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. అసెంబ్లీకి హాజరు అంశాన్ని కేంద్రంగా చేసుకుని ఇరు పక్షాలు పరస్పర విమర్శలకు దిగాయి. ప్రతిపక్షంగా ఉన్న వైసీపీ సభకు రాకపోవడంపై అధికార పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు అసెంబ్లీకి రాకుండా బహిష్కరణకు పూనుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అధికార పార్టీ నేతలు విమర్శించారు.

ప్రజా సమస్యలపై చర్చించాల్సిన వేదికను వదిలిపెట్టి రాజకీయ ప్రయోజనాలకే వైసీపీ పరిమితమవుతోందని ఆరోపించారు. అసెంబ్లీ వేదికగా ప్రశ్నలు వేయాల్సిన బాధ్యతను ప్రతిపక్షం విస్మరిస్తోందని పేర్కొన్నారు.దీనికి ప్రతిస్పందనగా వైసీపీ నేతలు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అసెంబ్లీ నిర్వహణలో ప్రజాస్వామ్య




విలువలను ప్రభుత్వం పక్కన పెట్టిందని, ప్రతిపక్ష హోదా విషయంలో అన్యాయం జరిగిందని ఆరోపించారు. అలాంటి పరిస్థితుల్లో సభకు హాజరయ్యే ప్రశ్నే లేదని స్పష్టం చేశారు. ఇరు పక్షాల విమర్శలు-ప్రతివిమర్శలతో రాష్ట్ర రాజకీయ వాతావరణం వేడెక్కింది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఈ మాటల యుద్ధం మరింత తీవ్రం అయ్యే అవకాశముందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**వైసీపీ హాజరుపై ఆశాభావం వ్యక్తం చేసిన డిప్యూటీ స్పీకర్**

వైసీపీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి సహా ఆ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ప్రస్తుత బడ్జెట్ సమావేశాలకు హాజరవుతారని డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో వైసీపీ వైఖరిపై సాగుతున్న చర్చల మధ్య ఆయన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. సభకు వరుసగా 60 రోజులు హాజరుకాకపోతే ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో, వైసీపీ ఎమ్మెల్యేలు కనీసం ఒక్క రోజైనా సభకు హాజరయ్యే అవకాశముందని రాజకీయ వర్గాల్లో విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులుగా తమ హోదాను కాపాడుకోవడం కోసం అయినా అసెంబ్లీకి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చని చర్చ జరుగుతోంది. బడ్జెట్ సమావేశాలు కీలకంగా సాగుతున్న వేళ, ప్రతిపక్ష హాజరు అంశం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. వైసీపీ నేతలు సభకు వస్తారా? లేక బహిష్కరణకే పరిమితమవుతారా? అన్న దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది.

డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యలతో ఈ అంశం మరింత వేడెక్కింది.ఇదిలా ఉండగా, వైసీపీ ఎమ్మెల్యేల హాజరుపై తుది నిర్ణయం పార్టీ అధినేత తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. బడ్జెట్ సమావేశాల సమయంలో ప్రతిపక్షం సభలో పాల్గొంటే రాజకీయ వాతావరణం మరింత మారే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.మొత్తంగా వైసీపీ అసెంబ్లీకి వస్తుందా? లేక బహిష్కరణే కొనసాగిస్తుందా? అన్న ప్రశ్నకు సమాధానం కోసం రాష్ట్రం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ నిర్ణయం వైసీపీ రాజకీయ భవిష్యత్తుపై మాత్రమే కాకుండా, రాష్ట్ర రాజకీయ వాతావరణంపైనా ప్రభావం చూపనుందని విశ్లేషకులు అంటున్నారు.

# కక్షతో చంద్రబాబుపై తప్పుడు స్కిల్ కేసు

● 53 రోజుల జీవితాన్ని దొంగిలించిన జగన్ ప్రభుత్వం ● టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గతంలో వివిధ సామాజిక వర్గాలకు చెందినవారు ముఖ్యమంత్రులుగా పరిపాలించారని, ఆ కాలమంతా అధికార--ప్రతిపక్షాల రాజకీయ పోటీ మాత్రమే జరిగిందని టీడీపీ నేత వర్ల రామయ్య అన్నారు. గతంలో రెడ్డి, బ్రాహ్మణ, దళిత, వెనుకబడిన వర్గాలు, వైశ్య, వెలమ, కమ్మ వర్గాలకు చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా రాష్ట్రాన్ని పరిపాలించారని గుర్తు చేశారు. ప్రజలకు సేవ చేయడంలో, రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వాలు పోటీ పడ్డాయని చెప్పారు. అయితే 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో కక్ష, కార్పణ్యం, ద్వేషం, అరాచకం, అప్రజాస్వామిక చర్యలు, రాజ్యాంగ విరుద్ధ పాలన, అవినీతి చోటు చేసుకున్నాయి. వీటన్నిటికీ మించి ఫ్యాక్షనిజం రాజకీయాల్లోకి ప్రవేశించింది. ఈ కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే అప్పటి ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబు నాయుడుపై స్కిల్ డెవలప్‌మెంట్ కేసు పేరుతో తప్పుడు కేసు నమోదు చేసి 53 రోజులు జుడిషియల్ కస్టడీకి పంపి జగన్మోహన్ రెడ్డి కక్ష సాధించారు. సీమన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ విడుదల చేసిన నిధులు చంద్రబాబు నాయుడుకి గానీ, ఆయన కుటుంబ సభ్యులకు గానీ, ఆయనకు సంబంధించిన ఖాతాలకు గానీ వెళ్లలేదని ఆయన ఎన్నిసార్లు స్పష్టం చేసినా జగన్ రెడ్డి వినకుండా రాజకీయ ప్రత్యర్థిని శత్రువుగా భావించి ఏదైనా సరే అరెస్ట్ చేయాలన్న దురుద్దేశంతో చంద్రబాబు నాయుడుని జైలులో పెట్టారు.

**మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్**

సీఐడీ దర్యాప్తులో డిజైన్‌టెక్‌కు చెల్లించిన నిధులు ఏ ప్రజాసేవకుడికి గానీ, చంద్రబాబు నాయుడు కి గానీ, ఇతర నిందితులకు గానీ వెళ్లలేదని, ప్రతి రూపాయి అకౌంటెడ్ అని స్పష్టంగా తేల్చిందన్నారు. అందువల్ల ఈ కేసును "మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్" కింద కేసు వాపస్ తీసుకున్నారు. అదే విధంగా ఈ కేసులో దర్యాప్తు చేస్తున్న ఈడీ కూడా ఈ కేసులో చంద్రబాబుకి ఏ సంబంధం లేదని స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు జీవితంలో 53 విలువైన రోజుల కాలాన్ని జగన్ రెడ్డి తన కక్ష సాధింపుల కోసం దుర్వినియోగం చేశారు. జైల్లో కనీస సౌకర్యాల కోసం కూడా కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి కల్పించి కక్ష రాజకీయాలకు దారితీశారు. చంద్రబాబు జైలులో ఉన్న 53 రోజుల్లో ఆయన రాష్ట్రానికి చేసిన సేవను రాష్ట్ర ప్రజలందరూ గుర్తుచేసుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు చూశారు. శాసనసభలో మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలే 11 సీట్లతో తీర్పునిచ్చారు. తప్పుడు కేసు పెట్టి చంద్రబాబు నాయుడు జీవితంలో 53 రోజులు దొంగిలించడం నేరం. చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసిన సమయంలో నిజాయితీపరుడైన నాయకుడిని ఎందుకు జైలులో పెట్టారని ప్రపంచవ్యాప్తంగా అరెస్టుకు వ్యతిరేకంగా 108 దేశాల్లో నిరసనలు చేశారు. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డికి నైతిక విలువలు ఉంటే చంద్రబాబు నాయుడుకి, ఆయన కుటుంబానికి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు.

# విశాఖలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూమిలాన్-2026

● 18,19 తేదీల్లో ప్రదర్శనలకు యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు ● వివిధ దేశాలకు చెందిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో ఈనెల 18న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్), 19న మిలాన్-2026 జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో విశాఖపట్నం తూర్పు నావికాదళం చీఫ్ ఆఫ్ నావల్ కమాండ్ వైస్ అడ్మిరల్ సుశీల్ మీనన్(వివిఎస్ఎం), ఇతర నౌకాదళ అధికారులు సమావేశమై చర్చించారు. ఈ అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో దేశ విదేశాల నుంచి పెద్దఎత్తున నౌకలు, ఎయిర్ క్రాఫ్ట్ లు పలువురు ప్రతినిధులు హాజరు కానున్నారని ఆయన సిఎస్ కు వివరించారు. ముఖ్యంగా శ్రీలంక, ఇరాన్ తదితర 19 దేశాలకు చెందిన నౌకలు,సుమారు 4వేల మంది వరకూ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.అలాగే అమెరికా,జర్మనీ,ఫ్రాన్స్ దేశాలకు చెందిన మూడు నౌకలు150 మంది వరకూ ప్రతినిధులు పాల్గోనున్నారని చెప్పారు.అదే విధంగా మన దేశానికి సంబంధించి 90 నౌకలు,45 ఎయిర్ క్రాఫ్ట్ లు,సుమారు 600 మంది ప్రతినిధులు పాల్గోనున్నారని చెప్పారు.ఈనెల 18న విశాఖపట్నం సముద్రతీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ,19న సిటీ పరేడ్ ఉంటాయన్నారు. ఈఫ్లీట్ రివ్యూకు రాష్ట్రపతి ద్రౌపతిముర్ము,రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని, మిలాన్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్,ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు తదితర ప్రముఖులు హాజరవుతారని వివరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖలో జరిగే అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్-2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో అందించడం జరుగుతుందని తూర్పు నౌకాదళ అధికారులకు చెప్పారు. ఇందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి,రక్షణ మంత్రి,గవర్నర్,ముఖ్యమంత్రి వంటి వివిఐపిలు హాజరు అవుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా తగిన బందోబస్తు ఇతర ఏర్పాట్లను చేయాలని సిఎస్ విజయానంద్ అధికారులను ఆదేశించారు.ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే:భారత రాష్ట్రపతి తన హయాంలో నౌకాదళ సామర్థ్యాన్ని ఒకసారి సమీక్షిస్తారు. దానినే ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ అంటారు.ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ అంటే దేశ నౌకాదళం తోపాటు పొరుగు దేశాలకు చెందిన నౌకలు పాల్గొంటాయి.ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన నౌకల సామర్థ్యాలను రాష్ట్రపతి సమీక్షిస్తారు. ఈ కార్యక్రమంలో కీలకమైన యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు పాల్గొంటాయి. మిలాన్ అంటే:వివిధ దేశాలకు



చెందిన నౌకాదళాలు ప్రదర్శనలో పాల్గొంటాయి. సముద్ర కార్యకలాపాల్లో పరస్పర సహకారం,సామర్థ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి ఉద్దేశించి నిర్వహించే కార్యక్రమమే మిలాన్.ఈ సందర్భంగా ఆయా దేశాలకు చెందిన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ సమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా టిఆర్అండ్బి స్పెషల్ సిఎస్ కృష్ణబాబు,ఐజి ఆపరేషన్స్ సిహెచ్ శ్రీకాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రెండేళ్లలోనే ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకున్నాం

● సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన ● సంక్షోభంలో రాష్ట్రాన్ని రెండేళ్లలో సంక్షేమ రాష్ట్రంగా తీర్చిదిద్దాం ● అభివృద్ధి సంక్షేమం వేగంగా ప్రజల్లోకి చేర్చండి ● ఆధునీకరించిన ఐడిపిఆర్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఏ మార్పు కావాలని తెలంగాణ ప్రజలు ప్రజాప్రభుత్వంపై విశ్వాసం ఉంచారో రెండేళ్లలోనే ఆ మార్పు స్పష్టంగా చూపించి ప్రజల విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టేనాటికి అన్ని రంగాలలోనూ మరీ ముఖ్యంగా ఆర్థికరంగంలో పెను సంక్షోభమని ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో ఒక్కోమెట్టు పేర్చుకుంటూ సంక్షోభం నుంచి గట్టెక్కుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పునకు నాంది పలుకుతున్నాయని అన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం, సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఉపాధి కల్పన వరకు అన్ని రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నాయన్నారు. ఈ మార్పులను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ప్రజా సంబంధాల శాఖ పాత్ర అత్యంత కీలకం. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకొని ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వేగవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన ఛాంబర్‌లో ఆధునీకరించిన సమాచార పౌరసంబంధాల శాఖ వెబ్‌సైట్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాలనను రెండేళ్లు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టాం. రెండేళ్ల కాలం మరీ తక్కువే కానీ ప్రభుత్వం సాధించిన విజయాలు మాత్రం అత్యద్భుతం. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టాం. ఎన్నికల్లో హామీలు ఇవ్వకపోయినా ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేశాం. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతిని సాధిస్తున్నాం. ఆర్థికవృద్ధిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో




అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఒకవైపు ప్రపంచ నగరాలతో పోటీ పడే లక్ష్యాలను నిర్దేశించుకొని మరోవైపు పేదల ఆకాంక్షలు తీర్చే సంక్షేమ ఫలాలు అందిస్తూ, ద్విముఖ వ్యూహంతో మా ప్రభుత్వం పాలన సాగిస్తోంది. పాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ తెలంగాణను రెండేళ్లలో దేశానికి రోల్‌మోడల్‌గా నిలబెట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐడపిఆర్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, ముఖ్యమంత్రి సీపీఆర్వో జి. మల్సూర్, సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ డిఎస్ జగన్ , జాయింట్ డైరెక్టర్ రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి తీరని అన్యాయం

● ఆయిల్ పామ్, పసుపు రైతులకు నిరాశ ● ఎరువుల ధరల పెంపుతో అదనపు భారం

● ఎమ్మెస్పీపై చట్టబద్ధ హక్కు కల్పించలేదు ● మంత్రి తుమ్మల

తెలంగాణ బ్యూరోప్రతినిధిః కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్--2026 తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నిరాశ కలిగించింది. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది రైతుల ఆశలను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని వ్యవసాయ మంత్రి తుమ్మల తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఆయిల్ పామ్ దిగుమతులపై సుంకం పెంపు విషయంలో కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీని వలన రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం ఏర్పడే అవకాశం ఉంది. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాల్సిన బదులు, దిగుమతులకు అనుకూలంగా కేంద్రం వ్యవహరించడం దురదృష్టకరమని మంత్రి అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుకు నిధుల కేటాయింపు లేకపోవడం, అలాగే పసుపును గా గుర్తించకపోవడం తెలంగాణ పసుపు రైతులకు తీవ్ర నిరాశను కలిగించింది. లక్షలాది మంది పసుపు రైతులు ఎదురుచూస్తున్న డెడికేటెడ్ ఫండ్స్ గురించి బడ్జెట్‌లో స్పష్టమైన ప్రకటన లేకపోవడం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ప్రశ్నార్థకంగా మార్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా, కొబ్బరి (కోకనట్) బోర్డు ఏర్పాటు విషయమై కూడా ఎలాంటి ప్రకటన లేకపోవడం రాష్ట్ర రైతాంగానికి మరో ఎదురుదెబ్బగా మారిందన్నారు. ఎరువుల ధరలు పెరిగే అవకాశం ఉందన్న సంకేతాలు రైతులపై మరింత భారం మోపనున్నాయి. ఇప్పటికే పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులను తగ్గించే చర్యలు బడ్జెట్‌లో పూర్తిగా లేవని మంత్రి తెలిపారు. రైతులకు అత్యంత కీలకమైన ఎమ్మెస్పీ (కనీస మద్దతు ధర)కు చట్టబద్ధ హక్కు కల్పించడంలో కేంద్రం మరోసారి విఫలమైంది. దీని వలన రైతుల ఆదాయ భద్రతపై అనిశ్చితి మరింత పెరిగిందన్నారు. వ్యవసాయ మార్కెటింగ్, ధరల స్థిరీకరణ, మార్కెట్ సంస్కరణలపై స్పష్టమైన దిశానిర్దేశం లేకపోవడం కేంద్ర బడ్జెట్ లోని ప్రధాన లోపమని అన్నారు. దేశీయ నూనెగింజల రైతులను రక్షించేలా తినుబండార నూనెలపై ఇంపోర్ట్ డ్యూటీలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. కేంద్ర పథకాల ఏకీకరణ పేరుతో తెలంగాణకు వచ్చే నిధుల్లో కోత విధించడం రాష్ట్రానికి తీరని అన్యాయం అని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్యం ఇప్పటికీ మాటలకే పరిమితమైందని, దానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్ బడ్జెట్‌లో ఎక్కడా కనిపించలేదన్నారు. వ్యవసాయ రంగంలో బడ్జెట్‌లో ప్రస్తావించదగిన ఏకైక అంశం ఎఐ ఆధారిత కార్యక్రమాల




ప్రస్తావన మాత్రమేనని, అయితే ధర భద్రత, మార్కెట్ భరోసా లేకుండా కేవలం ఎఐ రైతు సమస్యలకు పరిష్కారం కాదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. మొత్తంగా, కేంద్ర బడ్జెట్--2026 తెలంగాణ రైతాంగానికి ఆశలు నింపడంలో పూర్తిగా విఫలమైందని, రాష్ట్రానికి ప్రత్యేకంగా యెటువంటి ప్రత్యేక ప్రయోజనం లేకుండా రూపొందించబడిందని మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



# కేంద్ర బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాల స్థానమెక్కడ?

**ఆంధ్ర ప్రదేశ్‌కు పలు రంగాలలో నిధుల కేటాయింపు**

**తెలంగాణను చిన్న చూపు చూసారంటున్న రేవంత్ సర్కారు**

**కేంద్ర బడ్జెట్ లో తెలుగు రాష్ట్రాలకు ఆశించినంత స్థాయిలో నిధులు కేటాయించలేదు. ఎన్నికలకు ముందు కేటాయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు నిరాశ, నిస్పృహలకు లోనయ్యారనే చెప్పాలి. గతంలో మరెన్నో లేని విధంగా బడ్జెట్ రూపకల్పనలో తెలుగు రాష్ట్రాలకు ఊహించిన స్థాయిలో రాబడి జరగలేదని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించినప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నిధులు విదిలింపులతో ప్రతిపక్షాలు పెదవి విరుస్తున్నాయి. అయితే హైస్పీడ్ ట్రైన్‌లు కారిడార్లు మినహా చెప్పుకోదగ్గ ఫలాలు అందలేదనే చెప్పాలి. ఇదే విధంగా కొనసాగితే కేంద్రంపై తెలుగు రాష్ట్రాల ప్రజలు మరింత గురువుగా ఉండే పరిస్థితి నెలకొంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

బడ్జెట్ 2026-27లో కేంద్రం తెలుగు రాష్ట్రాలకు శుభవార్తలు చెప్పింది. హైదరాబాద్ మీదుగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లను ప్రకటించారు. అలాగే కొబ్బరి, కోకో, జీడి రైతులకు ప్రోత్సాహం ఇచ్చే ప్రకటన చేశారు. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు ఇస్తున్నట్లు ప్రకటించారు. రేర్ ఎర్త్ మినరల్స్ అన్వేషణ, టైర్-2, టైర్-3 నగరాలకు నిధులు, కొత్త జలమార్గాల అభివృద్ధి వంటి కీలక ప్రకటనలు చేశారు. కేంద్రం చేసిన ఈ ప్రకటనలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి దోహదపడనున్నాయి.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ 2026-27నుప్రవేశపెట్టారు అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్మలమ్మ పలు కీలక ప్రకటనలు చేశారు. దీర్ఘకాలిక వ్యూహంతో ముందుకెళ్లేలా సీతారామన్ అడుగులు వేశారు. ఏపీ, తెలంగాణలకు కలిసొచ్చేలా కొన్ని ప్రకటనలు చేశారు.



## ఆంధ్రప్రదేశ్‌కు సింహభాగం కేటాయింపులు :


రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తూ నిర్మలమ్మ పద్దులు ఉండటం, అందులో ఆంధ్రప్రదేశ్‌కు సైతం సింహభాగం కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరికి తోడ్పాటు అందించే విధంగా కొబ్బరి ప్రోత్సాహక పథకం ఉద్దాన ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీడి పంటకు సైతం తోడ్పాటు అందించే విధంగా కేటాయింపులు ఉండటం శుభపరిణామం అన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ భారత్ను అగ్రగామి రాజ్యంగా నిలబెడుతుందని విశాఖలో సిఐఐ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారు. 2026-27 కేంద్ర బడ్జెట్ ఏపీ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. వికసిత్ భారత్ ప్రయాణం వేగవంతానికి బడ్జెట్ తోడ్పాటు అందిస్తోందన్నారు. భారత్‌లో డేటా సెంటర్లు ఏర్పాటు చేసే సంస్థలకు ట్యాక్స్ హాలిడే ఇవ్వడంపై సిఐఐ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనకు కేంద్ర బడ్జెట్ మరింత దోహదం చేస్తుందని చెబుతున్నారు.

### సముచిత స్థానం

ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో కేంద్రం సముచిత స్థానమే కల్పించింది. రాష్ట్రానికి కీలకమైన రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. రహదారులు, వంతెనల పునర్నిర్మాణం, తాగునీరు, డ్రైనేజీల నిర్వహణ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రస్తావించింది. ప్రకృతి వ్యవసాయానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించింది. రాజధాని అమరావతి అభివృద్ధి కోసం కేంద్రం 1129 కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించింది. అమరావతి సమ్మిళిత, సుస్థిర అభివృద్ధి కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి ఈ నిధులను సమకూర్చినట్లు వెల్లడించింది. అలాగే అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కింద రూ. 432 కోట్లు కేటాయించారు. అటు కీలకమైన పోలవరం ప్రాజెక్టు కోసం 3,320 కోట్ల 39 లక్షల రూపాయల్ని కేటాయించినట్లు కేంద్రం పేర్కొంది. అలాగే రాష్ట్రంలో గ్రామీణ రహదారి ప్రాజెక్టుల కోసం కేంద్రం 500 కోట్ల రూపాయలు కేటాయించింది. రహదారులు, వంతెనల పునర్నిర్మాణం కోసం రూ.350 కోట్లు కేటాయించారు. పట్టణ తాగునీరు, మురుగు నీటి పారుదల నిర్వహణకు రూ.800 కోట్లు కేటాయించినట్లు పేర్కొంది. అటు ప్రకృతి వ్యవసాయానికి రూ.155 కోట్ల రూపాయల్ని బడ్జెట్‌లో కేంద్రం కేటాయించింది. అదేవిధంగా కేంద్ర బడ్జెట్‌లో భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏపీకి సంబంధించి పలు కీలక ప్రకటనలను చేశారు. ఖనిజ వనరులున్న రాష్ట్రాలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించేందుకు చర్యలు తీసుకుంటామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం 4 రాష్ట్రాల్లో ప్రత్యేక కార్యక్రమం చేపట్టనున్నట్లు చెప్పారు. ఈ మేరకు బడ్జెట్ ప్రసంగంలో ఆమె పేర్కొన్నారు. ఏపీ, ఒడిశా, కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో ప్రత్యేక మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచస్థాయి కంటెయినర్ ఉత్పత్తి కార్పొరేషన్ నెలకొల్పుతామని నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ప్రశంసలు కురిపిస్తూ ప్రకటన విడుదల చేశారు. విదేశీ యాత్రలపై పన్ను తగ్గింపు పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. ప్రధాన మంత్రి వికసిత్ భారత్ లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు ఇది దోహదపడుతుందని అన్నారు. పౌర విమానాల విడిభాగాలపై పన్ను తగ్గించడంతో పాటు, శ్రీకాకుళం జిల్లాలో ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి కోలుకునేలా తోడ్పాటు అందివ్వడం శుభపరిణామం అన్నారు.






**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో 9391618181**


## హైదరాబాద్ కు మూడు హైస్పీడ్ రైళ్లు

15 గంటల ప్రయాణం ఇకపై కేవలం 3.5 గంటల్లోనే!7 హైస్పీడ్ రైలు కారిడార్లలో 3 హైదరాబాద్ నుంచే ప్రారంభం - హైదరాబాద్-బెంగళూరు, చెన్నై-ముంబయి ప్రాజెక్టులు - 350 కి.మీ. వేగాన్ని తట్టుకునేలా హైస్పీడ్ కారిడార్ రైలు ప్రాజెక్టుల డిజైన్. రవాణా వ్యవస్థల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం కొన్నేళ్లుగా పెద్ద పీట వేస్తోంది. ఇదే క్రమంలో తాజా బడ్జెట్‌లో ప్రకటించిన హైస్పీడ్ రైళ్ల ప్రాజెక్టులో రాష్ట్రం కీలకంగా మారనుంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన 7 హైస్పీడ్ రైలు కారిడార్లలో హైదరాబాద్ కేంద్ర బిందువుగా మారనుంది. మూడు ఇక్కడి నుంచే ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణే నగరాలకు ఈ ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఇవి కార్యరూపం దాల్చితే రవాణా ఆధారిత అభివృద్ధి పరుగులు పెట్టే అవకాశం ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని నగరాలు, పట్టణాల మధ్య రాకపోకలు వేగవంతం కానున్నాయి.

**హైస్పీడ్ రైలుతో 3 గంటల్లోనే ప్రయాణం :**

దేశంలో వేగవంతమైన రైలు ప్రయాణం కోసం రాజధాని, శతాబ్ది, తాజాగా వందేభారత్ రైళ్లు వచ్చాయి. వందేభారత్ సీటింగ్ రైళ్ల గరిష్ఠ వేగం 150 కిలోమీటర్లు కాగా, త్వరలో ప్రవేశపెట్టనున్న స్లీపర్ రైలుకు ఇటీవల ట్రయల్ రన్ నిర్వహించగా 180 కిలోమీటర్ల వేగం అందుకుంది. దేశ రైలు చరిత్రలో ఇదే అత్యధిక వేగం. హైస్పీడ్ కారిడార్ రైలు ప్రాజెక్టులను 350 కిలోమీటర్ల వేగాన్ని తట్టుకునేలా డిజైన్ చేస్తున్నప్పటికీ, ఆపరేషనల్ స్పీడ్‌ను గంటకు 320 కిలోమీటర్లుగా నిర్ణయించారు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పుణే నగరాలకు రైల్లో చేరుకునేందుకు 12 నుంచి 15 గంటల సమయం పడుతుండగా, హైస్పీడ్ కారిడార్ కార్యరూపం దాలిస్తే 3 నుంచి మూడున్నర గంటల్లోనే చేరుకోవచ్చు. అయితే హైస్పీడ్ కారిడార్‌లో గరిష్ఠ వేగం 350 కిలోమీటర్లు ఉన్నప్పటికీ మలుపులు, స్టాపేజీల వంటి అంశాలన్నీ పరిగణలోకి తీసుకుంటే సగటు వేగం 200 నుంచి 250 కిలోమీటర్ల మధ్య ఉండే అవకాశాలున్నాయి.



**ప్రత్యేక రైల్వేలైన్లు ఏర్పాటు :** బుల్లెట్ రైళ్లు అనగానే మహా నగరాల్లోనే ఆగుతాయన్న భావన ఉంది. ఈ ప్రాజెక్టుల్లో చిన్న నగరాలు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లోనూ స్టాపేజీలను గుర్తించారు. రాష్ట్రంలోని నార్కట్‌పల్లి, వనపర్తి రోడ్డు, శంషాబాద్ వంటి పట్టణాలు, సూర్యాపేట, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో హైస్పీడ్ రైళ్లు ఆగనున్నాయి. ఏపీలో చీరాల, కావలి, గూడూరు వంటి పట్టణాల్లోనూ స్టేషన్లు నిర్మించనున్నారు. హైస్పీడ్ కారిడార్ పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టు. ప్రస్తుత రైల్వే లైన్లతో సంబంధం లేకుండా కేవలం వీటి కోసమే కొత్తగా నిర్మించనున్నారు. పశువులు, జంతువులు అడ్డు రాకుండా ఫెన్సింగ్ వంటి రక్షణ ఏర్పాట్లు చేస్తారు.

**ఘాట్ ప్రాంతంప్రత్యేక ప్రాజెక్టు! :**

హైదరాబాద్-ముంబయి హైస్పీడ్ కారిడార్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను ఇప్పటికే రైల్వే బోర్డుకు సమర్పించారు. అయితే తాజా కేంద్ర బడ్జెట్‌లో హైదరాబాద్-పుణే, పుణే-ముంబయి పేరిట రెండు హైస్పీడ్ కారిడార్లుగా విభజించింది. ముంబయి-పుణే మధ్య ఘాట్ ప్రాంతం ఉండటంతో ప్రత్యేక ప్రాజెక్టుగా చేపడుతున్నట్లు సమాచారం. ఇక హైదరాబాద్ -చెన్నై ఎలైన్‌మెంట్‌ను శంషాబాద్, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం నుంచి ఏపీలో అమరావతి మీదుగా రైల్వే శాఖ ప్రతిపాదించింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఫ్యూచర్ సిటీ, మిర్యాలగూడ ప్రాంతం నుంచి అమరావతి వైపు ప్రతిపాదించింది. వీటిపై స్పష్టత రావాల్సి ఉంది. రైల్వే బోర్డుకు డీపీఆర్ సమర్పించేందుకు నెలాఖరు వరకు సమయం ఉంది. హైదరాబాద్-బెంగళూరు మార్గంలో శంషాబాద్, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్ మీదుగా రైల్వే శాఖ హైస్పీడ్ కారిడార్‌ను ప్రతిపాదించింది. మన్ననూరు, శ్రీశైలం మార్గంలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినప్పటికీ ఈ మధ్యలో పెద్ద పట్టణాలు, నగరాలు లేకపోవడంతో పాటు టైగర్ రిజర్వు ఉండటంతో మహబూబ్‌నగర్ మీదుగా ఎలైన్‌మెంట్ ఖరారు కానున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు డీపీఆర్ సమర్పించేందుకు సైతం మార్చి నెలాఖరు వరకు సమయం ఉంది. తాజా ప్రాజెక్టులతో హైదరాబాద్‌కు బెంగళూరు, చెన్నై, ముంబై వంటి మెట్రో నగరాలతో పాటు మధ్యలోని నగరాలకు వేగవంతమైన కనెక్టివిటీ అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టులతో భారీగా ఉపాధి అవకాశాలు రానుండగా, భూసేకరణ చిక్కులు, రూ.లక్షల కోట్ల వ్యయం వంటి అంశాల నేపథ్యంలో పూర్తయ్యేందుకు చాలా ఏళ్లు పట్టే అవకాశం ఉంది. హైస్పీడ్ కారిడార్లకు భారీ వ్యయం కానుండగా, పూర్తిగా ఏసీ కోచ్‌లే ఉంటాయి. ఈ రైళ్ల టికెట్ ధరలు సైతం భారీగానే ఉండే అవకాశం ఉంది.

## తెలంగాణపై చిన్న చూపు

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నగరానికి నిరాశే ఎదురైంది. మహా నగరం రూపు రేఖలు మార్చే కీలక ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష కోట్ల ప్రాజెక్టుల ప్రతిపాదనలు పంపగా, వాటిలో ఏ ఒక్క దానికి భరోసా ఇవ్వలేదు. ఒక్క హైస్పీడ్ రైల్ కారిడార్ల అంశంలో తప్ప, ఆ గంటన్నర ప్రసంగంలో మరెక్కడా హైదరాబాద్ పేరు కనిపించలేదు, వినిపించ లేదు.

**రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం :**



మూసీ పునరుజ్జీవ కార్యక్రమం, ప్రాంతీయ వలయ రహదారి (ఆర్ఆర్ఆర్), మెట్రో రెండో దశ ప్రాజెక్టు, తదితర ప్రాజెక్టులు హైదరాబాద్ అభివృద్ధికి చాలా కీలకమైనవి. కానీ వాటిని పూర్తి చేయడానికి రూ.1 లక్ష కోట్లకు పైగా నిధులు అవసరం. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరుతూ ఎన్నోసార్లు కేంద్రానికి లేఖ రాసిందని, వాటి ప్రస్తావన లేకుండానే బడ్జెట్ రూపుదిద్దుకోవడం నిరాశకు గురి చేసిందని ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పద్దులో మౌలిక సౌకర్యాలకు పెద్దపీట వేసినప్పటికీ రాష్ట్రానికి ప్రయోజనం కలిగే ప్రకటనలు లేవని నిపుణులు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, ఆర్ఆర్ఆర్, గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్లు తదితర ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని పలు సంస్థల అధికారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మహానగరంలో ఉన్న మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును పూర్తి చేయడం చాలా అత్యవసరం. కేంద్ర ప్రభుత్వ సిఫా ర్సులో మొదటి దశ పనులకు రూ.4 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ) ప్రాథమికంగా అంగీకారం తెలిపినప్పటికీ, మిగిలిన దశలు పూర్తవ్వాలంటే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిందే.

**పన్ను మినహాయింపుతో పెరుగుతున్న డిమాండ్ :**

బడ్జెట్లో డేటా సెంటర్లకు ప్రకటించిన పన్ను రాయితీలతో నగరానికి మరిన్ని కేంద్రాలు వచ్చే అవకాశముందని నిర్మాణ సంస్థల అంచనా. హైదరాబాద్లో ఇప్పటికే అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూర్ తదితర సంస్థలు డేటా సెంటర్లను కల్గి ఉన్నాయి. టాక్స్ మినహాయింపుతో ఈ రంగంలో పెట్టుబడుల రాకతో ఉపాధి అవకాశాలతో పాటు గృహాలకు డిమాండ్ పెరుగుతుందని జీహెచ్ఆర్ ఇన్ఫ్రా సీఈవో తెలిపారు.





**హైదరిాబాద్ లో గ్లోబల్ మెడికల్ హబ్:**

వైద్య పర్యాటకానికి ఊతమిచ్చేలా దేశంలో ఐదు ప్రధాన ప్రాంతీయ వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్రాలకు దోహదపడేలా కేంద్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. అంతర్జాతీయ స్థాయి వైద్య సదుపాయాలకు కీలకంగా ఉన్న హైదరాబాద్ను ఇటీవల చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే గ్లోబల్ మెడికల్ హబ్గా మారేందుకు దోహదపడనున్నాయి. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసే ఈ హబ్లలో హైదరాబాద్కు అవకాశం ఉంటుందనే అభిప్రాయాన్ని వైద్య నిపుణులు వ్యక్తం చేస్తున్నాయి.

**మెట్రో విస్తరణ, ముందుకు సాగేనా? :**

మెట్రో రెండోదశ విస్తరణకు బడ్జెట్లో నిధులు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం భావించినా బడ్జెట్లో నిధులే లేవు. తొలి దశలో సర్దుబాటు ఖర్చు నిధి రూ.1200 కోట్లు మినహా కేంద్రం నుంచి దక్కిన నిధుల్లేవు. రెండో దశలో కేంద్ర, రాష్ట్ర సంయుక్త ప్రాజెక్టా రూపకల్పన చేశారు. కేంద్రానికి పంపించిన డీపీఆర్ల ప్రకారం రెండు భాగాలు కలిపి 152.5 కి.మీ.గానూ రూ.43,848 కోట్లు వ్యయం అవుందని అంచనా వేశారు. ఇందులో కేంద్రం వాటా 10 శాతం ఉంది. బడ్జెట్లో దీని గురించే ఎత్తలేదు. దిల్లీ, బెంగళూరు అండగా ఉండాలని రాష్ట్రం కోరుతోంది.





## పాక్ వెనక్కి తగ్గొచ్చు : గవాస్కర్




క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్, 2026 టీ20 ప్రపంచ కప్లో భారత్తో మ్యాచ్ను పాకిస్థాన్ బహిష్కరించడంపై తన అభిప్రాయాన్ని నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. పాకిస్థాన్ తమ నిర్ణయం నుండి వెనక్కి తగ్గే అవకాశం ఉందని ఆయన అన్నారు. తరచుగా తమ నిర్ణయాలను మార్చుకునే వారి రిటైర్డ్ క్రికెటర్ల మాదిరిగానే, పాకిస్థాన్ కూడా ఈ బహిష్కరణ విషయంలో తమ వైఖరిని మార్చుకోవచ్చని ఆయన సూచించారు. ఆజ్ తక్తో మాట్లాడుతూ గవాస్కర్ తన మాటలను దాచుకోకుండా, పాకిస్థాన్పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. క్రికెటర్లు రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లే, ఆ దేశ క్రికెట్ బోర్డు కూడా తమ నిర్ణయాన్ని మార్చుకోవచ్చని అన్నారు."నా ఉద్దేశంలో, రాబోయే నాలుగు లేదా ఐదు రోజుల్లో, ప్రపంచవ్యాప్తంగా మరియు వారి మాజీ ఆటగాళ్ల నుండి కూడా స్పందనలు రావడం ప్రారంభమైనప్పుడు, పాకిస్థాన్ తమ వైఖరిని మార్చుకునే అవకాశం ఉంది," అని ఆ మాజీ భారత క్రికెటర్ అన్నారు."ఇందులో కొత్తేముంది? పాకిస్థాన్ క్రికెటర్లు రిటైర్ అవుతారని, ఆపై నాలుగు రోజుల తర్వాత, 'మా అభిమానులు మమ్మల్ని ఇంకా ఆడమని చెప్పారు' అని చెప్పి తమ రిటైర్మెంట్ను వెనక్కి తీసుకుంటారని మనందరికీ తెలుసు. ఇది మళ్లీ జరగవచ్చు," అని గవాస్కర్ అన్నారు.ఈ టోర్నమెంట్ లీగ్ దశలో ఫిబ్రవరి 15న కొలంబోలో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడాల్సి ఉంది. అయితే, భారత్తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. క్రికెట్ పాలక మండలి అయిన అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఆదివారం మాట్లాడుతూ, రాబోయే 2026 పురుషుల టీ20 ప్రపంచ కప్లో పాకిస్థాన్ ఎంపిక చేసిన మ్యాచ్లలో మాత్రమే పాల్గొనాలని, గ్రూప్ ఎలో భారత్తో జరిగే మ్యాచ్ను బహిష్కరించాలని తీసుకున్న నిర్ణయం ప్రపంచ క్రికెట్ సమగ్రతను దెబ్బతీస్తుందని మరియు ఆ దేశంలో క్రీడపై దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తుందని పేర్కొంది. ఈ టోర్నమెంట్లో పాల్గొనడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నుండి అధికారిక సమాచారం కోసం తాము ఇంకా ఎదురుచూస్తున్నామని కూడా ఐసీసీ తెలిపింది. "2026 ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్లో తమ జాతీయ జట్టు ఎంపిక చేసిన మ్యాచ్లలో మాత్రమే పాల్గొనాలని ఆదేశిస్తూ పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన ప్రకటనను ఐసీసీ గమనించింది. ఐసీసీ పీసీబీ నుండి అధికారిక సమాచారం కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, అన్ని అర్హత సాధించిన జట్లు ఈవెంట్ షెడ్యూల్ ప్రకారం సమాన ప్రాతిపదికన పోటీపడతాయని ఆశించే ఒక ప్రపంచ క్రీడా ఈవెంట్ యొక్క ప్రాథమిక సూత్రంతో ఈ ఎంపిక చేసిన భాగస్వామ్యం అనే వైఖరిని సమన్వయం చేయడం కష్టం," అని పాలక మండలి ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.పాకిస్థాన్పై సాధ్యమయ్యే ఆంక్షలు పాకిస్థాన్ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నుండి తీవ్రమైన ఆంక్షలను ఎదుర్కోవచ్చని పలు నివేదికలు వెలువడ్డాయి. ఐసీసీ నుండి వారికి వచ్చే ఆదాయ వాటాను నిలిపివేయవచ్చు; పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో విదేశీ ఆటగాళ్లు పాల్గొనకుండా నిషేధం విధించే అవకాశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. అంతేకాకుండా, ఆ జట్టును కొన్ని అంతర్జాతీయ పోటీల నుండి నిషేధించే అవకాశం ఉంది.

### రంజీ క్వార్టర్ ఫైనల్
## ముంబై-కర్ణాటక



ఐఏఎన్ఎస్ నివేదిక ప్రకారం, ఫిబ్రవరి 6 నుండి జరగనున్న కర్ణాటకతో జరిగే రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కోసం ముంబై జట్టును ప్రకటించగా, కెప్టెన్ శార్దూల్ ఠాకూర్ మరియు యశస్వి జైస్వాల్ జట్టులోకి తిరిగి వచ్చారు. ముంబై మూడు డ్రాలు మరియు నాలుగు విజయాలతో ఎలైట్ గ్రూప్ డిలో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూప్ ఎ మ్యాచ్లో పంజాబ్పై విజయం సాధించి కర్ణాటక క్వార్టర్ ఫైనల్కు చేరుకుంది.ముంబై మరియు కర్ణాటక జట్లు ఫిబ్రవరి 6 నుండి 10 వరకు ఎంసిఏ-బీకేసీ గ్రౌండ్లో క్వార్టర్ ఫైనల్లో తలపడనున్నాయి. ఫిబ్రవరి 7 నుండి వాంఖడే స్టేడియంలో టీ20 ప్రపంచ కప్ మ్యాచ్లు జరగనున్నందున, ఈ మ్యాచ్ వాంఖడేలో నిర్వహించడం లేదు. ఎడమచేతి వాటం బ్యాట్స్మన్ యశస్వి జైస్వాల్కు ఇది రెండో మ్యాచ్ కానుంది, అతను మొదటి రౌండ్లో రాజస్థాన్పై ఆడాడు.తన లభ్యతను ధృవీకరించడంలో విఫలమైన తర్వాత, ఈ భారత ఓపెనర్ను గ్రూప్ దశలోని రెండో రౌండ్ ఎంపికకు 'పరిగణించలేదు'. 2026 టీ20 ప్రపంచ కప్లో పాల్గొనే భారత జట్టులో జైస్వాల్ భాగం కాదు.విజయ్ హజారే ట్రోఫీలో గాయపడిన సిద్ధేష్ లాడ్ నుండి రెగ్యులర్ కెప్టెన్ ఠాకూర్ జట్టు పగ్గాలను స్వీకరించనున్నాడు. ఢిల్లీతో జరిగిన చివరి గ్రూప్ దశ మ్యాచ్ సందర్భంగా ఠాకూర్ బౌలింగ్ చేయడం ప్రారంభించాడు.రంజీ ట్రోఫీలో ముంబై రికార్డు స్థాయిలో 42 టైటిళ్లను గెలుచుకోగా, కర్ణాటక ఈ పోటీ చరిత్రలో ఎనిమిది టైటిళ్లను గెలుచుకుంది. ఈ టోర్నమెంట్లో ఢిల్లీ ఏడు టైటిళ్లను గెలుచుకుని, టోర్నమెంట్ చరిత్రలో బలమైన జట్టుగా నిలిచింది.



# అండర్-19 సెమీస్‌లో భారత్



ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్లో పాకిస్థాన్ను ఓడించి భారత్ ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్ సెమీ-ఫైనల్స్కు అర్హత సాధించింది. జట్టు ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేస్తూ, క్రికెటర్ విహాన్ మల్హోత్రా కోచ్ కమల్ప్రీత్ సంధు మాట్లాడుతూ ఈ విజయం జట్టుకు గర్వకారణమని అన్నారు.విహాన్ మనోజ్ మల్హోత్రా జనవరి 1, 2007న పాటియాలాలో జన్మించాడు. అతని ఆట గురించి మాట్లాడుతూ సంధు ఇలా అన్నారు, "బౌలింగ్ అయినా, బ్యాటింగ్ అయినా అతను జట్టుకు కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఒక మ్యాచ్లో తన అద్భుతమైన బౌలింగ్ కారణంగా విహాన్కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు కూడా లభించింది. తీవ్ర ఒత్తిడి ఉన్న మ్యాచ్ అయినప్పటికీ, అతని ప్రదర్శనలో పెద్దగా తేడా ఏమీ లేదు."పాకిస్థాన్ను ఓడించడం ద్వారా భారత్ సూపర్ సిక్స్ గ్రూప్ ××లో ఎనిమిది పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచి, తమ గ్రూప్ నుండి ఇంగ్లాండ్తో పాటు సెమీ-ఫైనల్స్కు అర్హత సాధించింది, కాగా గ్రూప్ ×× నుండి ఆస్ట్రేలియా మరియు ఆఫ్ఘనిస్తాన్ సెమీస్కు అర్హత సాధించాయి. ఫిబ్రవరి 4న జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్లో జరిగే రెండో సెమీ-ఫైనల్లో భారత్ ఆఫ్ఘనిస్తాన్తో తలపడుతుంది.విహాన్ తన కోచ్ కమల్ప్రీత్ సంధుతో కలిసి ఉన్న చిత్రం. జనవరి 27న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్లో విహాన్ అజేయంగా చేసిన 109 పరుగులు, వైభవ్ సూర్యవంశీ (52) మరియు అభిజ్ఞాన్ కుందు (61) అర్ధ సెంచరీల సహాయంతో భారత్ 352/8 పరుగుల భారీ స్కోరు సాధించి, జింబాబ్వేను 204 పరుగుల తేడాతో ఓడించింది. జింబాబ్వే 37.4 ఓవర్లలో కేవలం 148 పరుగులకే ఆలౌట్ అయింది. ఆయుష్ మహాత్రే మరియు ఉద్ధవ్ మోహన్ చెరో మూడు వికెట్లు తీసి జింబాబ్వే బ్యాటింగ్ లైనప్ను దెబ్బతీశారు. జింబాబ్వే తరఫున లెరోయ్ చివోలా 62 పరుగులతో టాప్ స్కోరర్గా నిలిచాడు.సెమీ-ఫైనల్స్కు చేరుకున్న తర్వాత జట్టుపై ఉన్న ఒత్తిడి గురించి వివరిస్తూ సంధు ఇలా అన్నారు, "బౌలర్లు తమ పనిని చాలా చక్కగా చేస్తున్నారు, మరియు బ్యాటింగ్ లైనప్ కూడా బలంగా కనిపిస్తోంది. భారత జట్టు ఛాంపియన్లుగా తిరిగి వస్తుందని ఆశిస్తున్నాము."పిచ్ పరిస్థితిపై సంధు మాట్లాడుతూ, మొదటి రోజు వర్షం కారణంగా కొద్దిగా సమస్య ఏర్పడిందని, అయితే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ సమయంలో వికెట్ పొడిగా ఉందని చెప్పారు. ఇది స్పిన్ బౌలర్లకు మరింత సహాయపడింది, అయినప్పటికీ బ్యాటర్లు కూడా చాలా సందర్భాలలో ఈ పిచ్ నుండి ప్రయోజనం పొందారు. భారత్తో ఆడటానికి పాకిస్థాన్ నిరాకరించడంపై ఆయన మాట్లాడుతూ, "రాజకీయాలను, క్రీడలను వేరుగా ఉంచాలి. గతంలో బంగ్లాదేశ్ కూడా ఇలాగే ఆడటానికి నిరాకరించింది. ఐసీసీ ఇప్పటికే పూర్తి షెడ్యూల్ను నిర్ణయించింది, ఇలా మ్యాచ్లు ఆడకపోవడం తప్పు. క్రీడలు మరియు రాజకీయాలు రెండు వేర్వేరు విషయాలు, మరియు ఇది రాబోయే సంవత్సరాల్లో పాకిస్థాన్ ఆటగాళ్లపై ఖచ్చితంగా ప్రభావం చూపుతుంది." అని అన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో రిద్ధిమా వరల్డ్ నంబర్ వన్

ఫరీదాబాద్కు చెందిన రిద్ధిమా కౌశిక్, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ కిక్బాక్సింగ్ ఆర్గనైజేషన్స్ (వాకో) విడుదల చేసిన ప్రపంచ ర్యాంకింగ్స్లో ఇటీవల అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ ఘనతతో, ప్రపంచంలో నంబర్ వన్ ర్యాంకు సాధించిన తొలి భారతీయ క్రీడాకారిణిగా ఆమె నిలిచింది. ఈ అద్భుతమైన విజయానికి రిద్ధిమాకు మరియు ఆమె కుటుంబానికి అనేక అభినందన సందేశాలు అందుతున్నాయి.ఈటీవీ భారత్ బృందం రిద్ధిమా కౌశిక్ ఇంటిని సందర్శించింది. ఈటీవీ భారత్ ప్రతినిధి రిద్ధిమాతో ఆమె విజయాల గురించి మాట్లాడారు. రిద్ధిమా మాట్లాడుతూ, "నేను గత 9 సంవత్సరాలుగా కిక్బాక్సింగ్ సాధన చేస్తున్నాను. ఈ సమయంలో నేను చాలా పతకాలు గెలుచుకున్నాను. ఈ 9 ఏళ్లలో నేను ఎన్ని పతకాలు గెలిచానో కూడా నాకు గుర్తులేదు, కానీ వాటిలో సుమారు 6 అంతర్జాతీయ స్వర్ణ పతకాలు, 4 జాతీయ స్వర్ణ పతకాలు ఉన్నాయి. ఇందులో అనేక రాష్ట్ర మరియు జిల్లా స్థాయి పతకాలు కూడా ఉన్నాయి. ఈ ఘనత అంతా నా కోచ్ మరియు నా కుటుంబానికే దక్కుతుంది, వారి వల్లే నేను ఈ స్థాయికి చేరుకోగలిగాను."రిద్ధిమా కౌశిక్ ఇంకా ఇలా అన్నారు, "ప్రపంచవ్యాప్తంగా 55 మరియు 60 కేజీల విభాగాల్లో మొదటి స్థానాన్ని సాధించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. ఈ రికార్డును సాధించడానికి నేను గత 9 సంవత్సరాలుగా కష్టపడ్డాను, మరియు ఈ రోజు నేను ప్రపంచంలో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మొదటి భారతీయ క్రీడాకారిణిగా నిలిచాను."""నా భవిష్యత్ ప్రణాళికలలో ఇటలీలో జరిగే ప్రపంచ కప్ మరియు అక్కడే జరిగే ప్రపంచ ఛాంపియన్షిప్లకు సిద్ధమవ్వడం ఉంది. అక్కడ స్వర్ణ పతకం సాధించడమే నా లక్ష్యం. నా చెల్లెలు మరియు అత్తతో సహా నా కుటుంబంలోని చాలా మంది కూడా కిక్బాక్సింగ్ క్రీడాకారులే."క్రీడలతో పాటు చదువుపైనా దృష్టి క్రీడలతో పాటు తన చదువు కూడా కొనసాగుతోందని రిద్ధిమా తెలిపారు. ఆమె తొమ్మిదో తరగతి చదువుతూ, క్రీడలు మరియు చదువు రెండింటినీ సమతుల్యం చేస్తోంది."క్రీడలతో పాటు నా చదువు కూడా కొనసాగుతోంది. నాకు కేవలం 14 సంవత్సరాలు, నేను తొమ్మిదో తరగతి చదువుతున్నాను. నేను క్రీడలు మరియు చదువు రెండింటినీ ఏకకాలంలో నిర్వహిస్తాను, అందుకే నాకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వవు. నా కోచ్ నాకు సాధన కోసం అదనపు సమయం ఇస్తారు, మరియు నా కుటుంబం కూడా పూర్తి మద్దతు ఇస్తుంది, అందుకే నేను ఈ స్థాయికి చేరుకోగలిగాను."రిద్ధిమా తన అత్తను కిక్ బాక్సింగ్ క్రీడాకారిణిగా మారడానికి ప్రేరేపించింది ఆమె అత్త మనీషా మాట్లాడుతూ, తాను కూడా కిక్ బాక్సింగ్ క్రీడలోకి రావాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మా కుటుంబానికి చెందిన ఒక కుమార్తె మా పేరుకు గౌరవం తీసుకువచ్చి, ప్రపంచ ర్యాంకింగ్స్లో మొదటి స్థానాన్ని సాధించినందుకు నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను కూడా ఒక కిక్బాక్సింగ్ క్రీడాకారిణిని. మూడేళ్ల క్రితం, రిధిమ ఒక అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, నేను ఆమెను అక్కడ పోటీపడటం చూశాను. ఆ తర్వాత, నేను కూడా కిక్బాక్సింగ్ రంగంలోకి



ప్రవేశించాలని నిర్ణయించుకున్నాను. గత మూడేళ్లుగా, నేను కూడా కిక్బాక్సింగ్ సాధన చేస్తున్నాను. ఈ సమయంలో, నేను జాతీయ మరియు అంతర్జాతీయ మ్యాచ్లలో కూడా ఆడి పతకాలు గెలుచుకున్నాను.ప్రభుత్వం నుండి మద్దతు ఇవ్వాలని తల్లి విజ్ఞప్తి ఆమె తల్లి, రితు కౌశిక్, తన కుమార్తె సాధించిన విజయాలపై ఆనందం వ్యక్తం చేశారు. రిధిమకు ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ మద్దతు లభించలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ఆమె అభ్యర్థించారు."ఈ విజయం వల్ల మా కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది. మా కుమార్తె, రిధిమ, మా కుటుంబానికి కీర్తిని తీసుకురావడమే కాకుండా, కిక్బాక్సింగ్లో ప్రపంచంలోనే నంబర్ వన్ ర్యాంకింగ్ సాధించిన మొదటి క్రీడాకారిణిగా నిలిచి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. ఇది ఒక కల నిజమైనట్లు ఉంది. రిధిమ గత తొమ్మిదేళ్లుగా దీని కోసం తీవ్రంగా శ్రమిస్తోంది. ఆమె తొమ్మిదేళ్ల క్రితం కిక్బాక్సింగ్ సాధన ప్రారంభించింది. ఆమె కోచ్లు, సంతోష్ థాపా మరియు దివ్య మేడమ్, ఇద్దరూ నా కుమార్తెకు శిక్షణ ఇస్తారు. నా కుమార్తెకు టోర్నమెంట్ ఉన్నప్పుడల్లా, వారు రిధిమకు అదనపు ప్రాక్టీస్ సెషన్లను కూడా ఇస్తారు," అని ఆమె ఈటీవీ భారత్తో అన్నారు."మద్దతు విషయానికొస్తే, మాకు ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదు, కానీ త్వరలోనే అది లభిస్తుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుతం, నా కుమార్తె ఎక్కడ ఆడటానికి వెళ్లినా, అది జాతీయ లేదా అంతర్జాతీయ టోర్నమెంట్ అయినా, అన్ని ఖర్చులను మేమే భరిస్తున్నాము. ఆడి భారతదేశానికి బంగారు పతకాలను తీసుకురాగలరు," అని ఆమె అన్నారు.

### ఇంటర్ మిలాన్ సెరీ ఏలో
# క్రెమోనీస్‌పై విజయం



ఆదివారం క్రెమోనీస్పై 2-0 తేడాతో సాధించిన విజయంతో ఇంటర్ మిలన్ సెరీ ఏ పట్టికలో తమ ఆధిక్యాన్ని ఎనిమిది పాయింట్లకు పెంచుకుంది. అయితే, ఈ మ్యాచ్లో అతిథి జట్టు అభిమానులు ఆతిథ్య జట్టు గోల్ కీపర్ ఎమిల్ ఆడెరోపైకి బాణసంచా విసరడంతో మ్యాచ్కు అంతరాయం కలిగింది. లౌటారో మార్టినెజ్ మరియు పియోటర్ జీలిన్స్కీ మొదటి అర్ధభాగంలో చేసిన గోల్స్ ఇంటర్కు వారి అజేయ లీగ్ పరుగును 11 మ్యాచ్లకు పొడిగించడానికి మరియు మంగళవారం బోలోగ్నాతో తలపడనున్న సమీప ప్రత్యర్థి ఏసీ మిలన్పై ఒత్తిడి పెంచడానికి సరిపోయాయి. ఇంటర్ మరోసారి డివిజన్లోని బలహీన జట్లలో ఒకదానిని సులభంగా ఎదుర్కొంది, ఇది తక్కువ ర్యాంకులో ఉన్న జట్లపై వారి స్థిరత్వానికి నిదర్శనం. క్రిస్టియన్ చివు జట్టు ఈ 11 మ్యాచ్ల నుండి 31 పాయింట్లను సేకరించింది. "ఇది లీగ్లోని మిగతా జట్లకు సందేశం కాదు, ఇది మనకు మనమే ఇచ్చుకునే సందేశం," అని మార్టినెజ్ అన్నాడు. "ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది మరియు ఇది చాలా సమతుల్యమైన డివిజన్."16వ నిమిషంలో ఫెడెరికో డిమార్కో కార్నర్ నుండి మార్టినెజ్ చేసిన హెడర్ గోల్తో, అతను సెరీ ఏలో ఇంటర్ తరఫున సంయుక్తంగా నాల్గవ అత్యధిక గోల్ స్కోరర్గా నిలిచాడు -- 1982లో ఇటలీతో ప్రపంచ కప్ గెలిచిన అలెస్సాండ్రో ఆల్టోబెల్లితో కలిసి 128 గోల్స్తో సమంగా ఉన్నాడు.మార్టినెజ్ తన గోల్ను మరియు తన కుమార్తె ఐదవ పుట్టినరోజును కూడా జరుపుకున్నాడు, కానీ అతనికి మరియు ఇంటర్కు సానుకూలంగా సాగుతున్న ఈ సాయంత్రం, ఆడెరో గోల్ వెనుక గుమిగూడిన ఇంటర్ అభిమానులు విసిరిన బాణసంచా కారణంగా అతను మైదానంలో పడిపోవడంతో దాదాపుగా ఒక చేదు అనుభవంగా మారేది.మ్యాచ్ను కొన్ని నిమిషాల పాటు నిలిపివేశారు మరియు 2023/24 సీజన్లో ఇంటర్ తరఫున నాలుగు సార్లు ఆడిన ఆడెరోను, పెనాల్టీ ఏరియాలో అతని సమీపంలో పేలిన ఆ పేలుడు పదార్థం నేరుగా తాకినట్లు ఒక క్షణం అనిపించింది.అదృష్టవశాత్తూ, దిగ్భ్రాంతికి గురైన ఆడెరోకు కాలికి స్వల్ప గాయాలు మాత్రమే అయ్యాయి మరియు అతను ఆటను కొనసాగించగలిగాడు, ఆ తర్వాత ఎటువంటి సంఘటనలు లేకుండా మ్యాచ్ ముగిసింది."ఇది ఖండించాల్సిన విషయం... ఇది మీరు చేయకూడని చాలా ప్రమాదకరమైన పని," అని క్రెమోనాలో జన్మించిన మరియు అతని తండ్రి క్రెమోనీస్ తరఫున ఫుల్-బ్యాక్గా ఆడిన ఇంటర్ డిఫెండర్ అలెస్సాండ్రో బాస్టోని అన్నాడు."మా సహచర ఆటగాడైన ఎమిల్కు నేను నా సంఘీభావాన్ని మాత్రమే తెలియజేయగలను." "ఇకపై అవి జరగకూడదని ఆశిద్దాం."క్రెమోనీస్ సీజన్ను బాగా ప్రారంభించాడు, కానీ విజయం లేని తొమ్మిది మ్యాచ్లు వారిని 16వ స్థానంలో నిలిపాయి, బహిష్కరణ జోన్ కంటే ఐదు పాయింట్లు పైన, అట్లాంటా, రోమా మరియు మిలన్లతో రాబోయే కొన్ని వారాల్లో మ్యాచ్లు ఉన్నాయి.జువే నాల్గవ స్థానానికి చేరుకుంది గ్లీసన్ బ్రెమెర్ జువెంటస్ను నాల్గవ స్థానానికి చేర్చడంలో సహాయపడ్డాడు, లూసియానో స్పాలెట్టి నేతృత్వంలో టురిన్ జెయింట్స్ తమ పునరుజ్జీవనాన్ని కొనసాగించడంతో పార్మాలో జరిగిన 4-1 విజయంలో బ్రెజిలియన్ అంతర్జాతీయ డిఫెండర్ రెండుసార్లు గోల్ చేశాడు.బ్రెమెర్ 15వ నిమిషంలో జువేను ఆధిక్యంలోకి నెట్టాడు మరియు విరామం తర్వాత గోల్లోకి హానిచేయని క్రాస్ను ఫ్లిక్ చేయడం ద్వారా పార్మాను తీవ్రమైన మోకాలి కంటే ఇది పూర్తిగా భిన్నమైన జట్టులా కనిపిస్తోంది.



సూర్య
www.suryaa.com
సినిమా

## పాన్-ఇండియా ఫిల్మ్
# నాగబంధం టీజర్



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వం వహించిన మోస్ట్ ఎవైటెడ్ మైథలాజికల్ యాక్షన్ డ్రామా నాగబంధం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్లు అద్భుతమైన రెస్పాన్ తో అంచనాలను పెంచాయి. ఈ చిత్రం టీజర్‌ను ఫిబ్రవరి 15, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విడుదల చేయనున్నారు. ఆకట్టుకునే టీజర్ పోస్టర్‌లో ఒక పురాతన ఆలయంలోని రహస్య నిధి చుట్టూ రక్షణగా చుట్టుకుని ఉన్న ఒక మహా నాగుపాము కనిపిస్తుంది. ఇది సినిమాలోని ఆధ్యాత్మిక దైవిక రహస్యాన్ని సూచిస్తుంది. భారతదేశంలోని చారిత్రాత్మక విష్ణు దేవాలయాల నేపథ్యంలో సాగే ఈ కథాంశం ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. నభా నటేష్, ఐశ్వర్య మీనన్ కథానాయికలుగా నటిస్తుండగా, జగపతి బాబు, జయప్రకాష్, మురళి శర్మ, బి.ఎస్. అవినాష్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న నాగబంధం చిత్రం తుది నిర్మాణ దశకు చేరుకుంది. ఈ వేసవిలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో భారీ పాన్-ఇండియా విడుదలకు సిద్ధమవుతోంది.




## నా కెరీర్‌లో గుర్తుండిపోయే మూవీ
# కపుల్ ఫ్రెండ్లీ

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న సినిమా కపుల్ ఫ్రెండ్లీ. ఈ చిత్రంలో మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ గా నిర్మిస్తోంది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. మ్యూజికల్ రొమాంటిక్ లవ్ స్టోరీ గా తెరకెక్కిన కపుల్ ఫ్రెండ్లీ సినిమా వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కపుల్ ఫ్రెండ్లీ సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ ను గ్రాండ్ ఈవెంట్ లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలోహీరో సంతోష్ శోభన్ మాట్లాడుతూ – యూవీ క్రియేషన్స్ నా ఫ్యామిలీ లాంటిది. ఈ బ్యానర్ లో వచ్చే ప్రతి సినిమా మాది అనుకుంటాం. డైరెక్టర్ అశ్విన్ చంద్రశేఖర్ చేయబోయే ఎన్నో మంచి చిత్రాల్లో మొదటిదిగా కపుల్ ఫ్రెండ్లీ రిలీజ్ కు వస్తోంది. ప్రపంచ వేదికపై మన దేశానికి ప్రాతినిధ్యం వహించి పేరు తీసుకొచ్చింది మానస వారణాసి. ఆమెతో కలిసి ఈ సినిమాలో నటించడం హ్యాపీగా ఉంది. మా సినిమాలో మిత్ర క్యారెక్టర్ ను ఆమె కంటే బెటర్ గా ఎవరూ చేయలేరేమో అనిపించింది. మా అజయ్ అన్నకు థ్యాంక్స్. ధీరజ్ గారు మా మూవీని రిలీజ్ చేస్తున్నారంటే మా టీమ్ అందరిలో పది రెట్లు ఉత్సాహం వచ్చింది. నేను చిన్న గ్యాప్ తీసుకున్న మాట నిజమే. ఈ సారి నేను చూపించబోయే కథ ఇరవై ఏళ్ల పాటు మీకు గుర్తుండిపోవాలి అనుకుని ఈ సినిమా చేశాను. శివ అనే క్యారెక్టర్ కు ఒక జర్నీ ఉంటుంది. ఆ జర్నీలో మూడు డిఫరెంట్ లుక్స్ లో కనిపిస్తా. శివ నెల్లూరు నుంచి వచ్చిన అబ్బాయి, మిత్ర చిత్తూరు నుంచి వస్తుంది.

## వన్ బై ఫోర్‌ను అన్ని వర్గాల
# ప్రేక్షకులు ఆదరిస్తున్నారు



తేజస్ గుంజల్ ఫిలిమ్స్, రోహిత్ గుంజల్ ఫిలిమ్స్ బ్యానర్లపై వెంకటేష్ పెద్దపాలెం, అపర్ణ మల్లిక్, హీనా సోని హీరో, హీరోయిన్స్‌గా నటించిన యాక్షన్ క్రైమ్ డ్రామా చిత్రం వన్ బై ఫోర్ (/4). బ్లాక్ బస్టర్ బాహుబలి చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాహుబలి పళని కె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. రంజన రాజేష్ గుంజల్, రోహిత్ రాందాస్ గుంజల్ సంయుక్తంగా ఈ మూవీ ని నిర్మించారు. ఈ నేపథ్యంలో... డైరెక్టర్ బాహుబలి పళని మాట్లాడుతూ – మా వన్ బై ఫోర్ సినిమాను ప్రేక్షకులు బ్లాక్ బస్టర్ చేశారు. ప్రతి థియేటర్ లో కలెక్షన్స్ బాగున్నాయి. కంటెంట్ బాగుంటే చిన్న చిత్రానికి కూడా మంచి విజయం అందిస్తామని ప్రేక్షకులు మరోసారి ప్రూవ్ చేశారు. మా హీరో వెంకటేష్ తన ఫైట్స్, పర్ ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నాడు. అతను కన్నడలో యాక్షన్ సినిమా చేశాడు. తెలుగులో వెంకటేష్ కు మంచి అవకాశాలు వస్తాయి. మా ప్రొడ్యూసర్స్ రంజన, రోహిత్ ముంబై నుంచి సినిమా మీద ప్యాషన్ తో టాలీవుడ్ కు వచ్చారు. వారు మరిన్ని మూవీస్ చేయాలని కోరుకుంటున్నా. సినిమా ప్రారంభంలో అవకాశాల కోసం వచ్చే నటీనటులు, సినిమా ప్రమోషన్ లో కనిపించరు. వారు తమ సినిమా అనే కృతజ్ఞతతో ప్రమోషన్ చేయాలి అన్నారు.

## 'బరాబర్ ప్రేమిస్తా'తో చంద్రహాస్‌కు
# మంచి బ్రేక్ రావాలి



ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ హీరోగా సంపత్ రుద్ర తెరకెక్కించిన చిత్రం 'బరాబర్ ప్రేమిస్తా'. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘన ముఖర్జీ హీరోయిన్‌గా నటించారు. అర్జున్ మహీ (ఇష్టంగా ఫేమ్) ప్రతినాయకుడిగా నటించారు. ఈ మూవీని ఫిబ్రవరి 6న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు జయంత్ సి పరాన్జీ, జేడీ చక్రవర్తి, ఆది సాయి కుమార్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో.. ఆది సాయి కుమార్ మాట్లాడుతూ... 'ప్రభాకర్ అన్నతో నేను 'నెక్స్‌ట్ నువ్వే' మూవీని చేశాను. అప్పుడు నాకు చంద్రహాస్ గురించి ఎక్కువగా చెబుతుండేవారు. మంచి హీరో అవుతాడని అప్పుడే అనుకున్నాను. చంద్రహాస్ పడే కష్టాన్ని చూస్తున్నాను. ఎంతో నిజాయితీగా కష్టపడుతున్నాడు. చంద్రహాస్ మంచి హిట్టు కొట్టాలని అనుకుంటున్నాను. 'బరాబర్ ప్రేమిస్తా' సినిమాతో చంద్రహాస్‌కు మంచి బ్రేక్ రావాలని కోరుకుంటున్నాను.

## ఏగన్ హీరోగా 'హైకూ'
# షూటింగ్ స్టార్ట్




ప్రపంచ స్థాయి ఓటీటీ దిగ్గజాల్లో ఒకటైన నెట్‌ఫ్లిక్స్.. డిఫరెంట్ కంటెంట్ సినిమాలు, సిరీస్‌లు రూపొందిస్తూ.. మరోవైపు భారీ కథలు, బడ్జెట్ ఉన్న స్టార్ హీరోల సినిమాల హక్కులను కూడా సొంతం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ లిస్టులో ఏగన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'హైకూ' సినిమా కూడా చేరినట్లు నిర్మాతలు సగర్వంగా వెల్లడించారు. ఈ సినిమా షూటింగ్ పూర్తికాక ముందే డిజిటల్ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకోవడం విశేషం. సాధారణంగా థియేట్రికల్ రన్ చూసిన తర్వాతే ఓటీటీ సంస్థలు డిజిటల్ హక్కుల కోసం ప్రయత్నిస్తాయి. కానీ 'హైకూ' సినిమా విడుదలకు ముందే డిజిటల్ డీల్ క్లియర్ కావడం పెద్ద విషయం. ఈరోజు ఉదయం (ఫిబ్రవరి 1) షూటింగ్ లాంఛనంగా ప్రారంభమైంది. తమిళ చిత్రం 'హైకూ' షూటింగ్ కేరళలోని ఇడుక్కి ప్రాంతంలో పూజా కార్యక్రమాలతో ఈరోజు ఉదయం ప్రారంభమైంది. పేరన్బు, తరమణి వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన సినిమాలను తెరకెక్కించిన దర్శకుడు రామ్ ముహూర్తపు సన్నివేశంపై క్లాప్ కొట్టి చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

## పూజా కార్యక్రమాలతో
# 'వింటర్' ప్రారంభం



క్రిసెంట్ సినిమా, టీఎస్ఆర్ మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'వింటర్'. రామ్, ఆదిత్య సూరజ్ సింగ్, కుసుమ చందక, శశికళ, శ్రీజిత ఘోష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీని రియాజ్ అహ్మద్, టి. శ్రీనివాసరావు నిర్మిస్తున్నారు. 'రాచరికం' సినిమాతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న సురేష్ లంకలపల్లి ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఈ సినిమాతో రిజ్వాన్ అలీ విలన్‌గా తెరకు పరిచయం కానున్నారు. ఇక ఈ మూవీని కశ్మీర్ లో జరిగిన యధార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. 'వింటర్' సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాల్ని ఇటీవలె ఘనంగా నిర్వహించారు. చిత్ర ప్రారంభోత్సవంలో టీం అంతా పాల్గొంది. సినిమా అద్భుతంగా రావాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకూడదని కోరుకుంటూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర తారాగణం, ఇతర టెక్నికల్ టీంకు సంబంధించిన వివరాల్ని ప్రకటించనున్నారు.

## 'లగ్గం టైం'ని చూసి థియేటర్ నుంచి
# మనస్ఫూర్తిగా నవ్వుతూ వెళ్తారు



రాజేష్ మేరు, నవ్య చిట్యాల జంటగా కె. యశ్వంత్ కుమార్ సమర్పణలో 20 సెంచ్యూరీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద కె. హిమ బిందు నిర్మించిన చిత్రం 'లగ్గం టైం'. ఈ మూవీకి ప్రజోత్ కె వెన్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో... హీరో రాజేష్ మేరు మాట్లాడుతూ .. "లగ్గం టైం' కథ కంటే ముందు నేను విన్న కథలన్నీ కూడా రక్తపాతంతో కూడుకున్నవే. కానీ ఈ కథ విన్నవెంటనే సినిమాని చేయాలని అనిపించింది. ఎంతో కష్టపడి ఈ మూవీని తీశాం. మీడియా ఇచ్చిన సపోర్ట్ వల్ల మా చిత్రం ఆడియన్స్ వరకు రీచ్ అయింది. అందరినీ ఆకట్టుకునేలా మా సినిమా ఉంటుంది. ఫిబ్రవరి 6న మా మూవీ ని అందరూ చూసి సపోర్ట్ చేయండి' అని అన్నారు. నిర్మాత కె. హిమబిందు మాట్లాడుతూ .. 'ఎన్నో కష్టాలు, ఎంతో ఖర్చు పెట్టి 'లగ్గం టైం'ని నిర్మించాం. మా సినిమాని ఫిబ్రవరి 6న రిలీజ్ చేయబోతోన్నాం. మా మూవీని చూసి బాగుందా? లేదా? అన్న అభిప్రాయాన్ని ఆడియన్స్ చెబుతారని ఆశిస్తున్నాను. కానీ ఈ రీ రిలీజ్‌ల వల్ల మాలాంటి చిన్న నిర్మాతలు, చిన్న చిత్రాలకు అంతగా గుర్తింపు రావడం లేదు. ఈ రీ రిలీజ్‌లను కూడా శుక్రవారం, వీకెండ్‌కే విడుదల చేస్తుంటే.. మాలాంటి చిన్న చిత్రాలకు అంతగా ఆదరణ లభించదు. మాలాంటి చిన్న సినిమాలకు వీకెండ్ ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు అని అన్నారు.

## భీమిలిలో మిస్టర్ వర్క్ ఫార్మ్ హోమ్




భీమిలి తిమ్మాపురం లో విశాఖ ఫిల్మ్ నగర్ సెంటర్ లో మిస్టర్ వర్క్ ఫ్రామ్ హోమ్ సినిమా బృందం ప్రీ రిలీజ్ వేడుక ను ఘనంగా నిర్వహించారు . ఈ సినిమా ను అరవింద్ నిర్మిస్తున్న ఈ సినిమాకి మధు దర్శకత్వం వహించగా, త్రిగున్ హీరోగా పాలయి రాధా కృష్ణ హారోహిన్ గా నటిస్తున్నారు.దర్శకుడు మధు మాట్లాడుతూ ఈ సినిమా వ్యవసాయంలో నూతన యంత్ర పరికరాలు వినియోగ ఆధారిత నేపథ్యంలో కథ నడుస్తుంది అని అన్నారు. గ్రామీణ వ్యవసాయ కుటుంబం లో జన్మించిన ఒక యావకుడు, యువతి ప్రేమ పెళ్లి వ్యవహారం, వినోదం కుటుంబ నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది అని అన్నారు.

## హనీ ప్రేక్షకులకు చాలా డిఫరెంట్
# ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది



నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ఒవా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన 'హనీ' ఫిబ్రవరి 6న థియేటర్ లో రిలీజ్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ... ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను. ఇది మౌత్ టాక్ తో నిలబడే సినిమా. మాకు ఉన్న బడ్జెట్లో థియేటర్స్ కి తీసుకొచ్చి ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలని నేను ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఫిబ్రవరి 6న దయచేసి ఒకసారి థియేటర్ కి రండి. ఇది థియేటర్ కి చాలా బాగుంటుంది. దివి చాలా అద్భుతమైన నటి. తను తప్పకుండా పెద్ద స్టార్ అవుతుంది. దివ్య కూడా చాలా చక్కగా నటించింది. ఈ సినిమా వెంటాడుతూనే ఉంటుంది. ఇది ఆలోచన రేకెత్తించే సినిమా. డివోపి మ్యూజిక్ డైరెక్టర్ అద్భుతమైన వర్క్ ఇచ్చారు. ఇందులో ఉన్న పాప కూడా చాలా చక్కగా నటించింది. మట్కా సినిమా సమయంలో కరుణ కుమార్ తో చాలా దగ్గర ఆయను. ఈ కథకు ఆయన నన్ను ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకున్నానని అనుకుంటున్నాను. ఈ క్యారెక్టర్ ప్రభావం వల్ల ఒక వ్యక్తితో నేను దురుసుగా ప్రవర్తించాను. అయితే అది నేను కాదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044